ఉపోద్ఘాతము.

ప్రాచీనాంధ్రనాటకములు.

ప్రతిజ్ఞాచాణక్యము చరిత్రాత్మకమగు నాటకము.

ఆంధ్రమునఁ బ్రప్రథమమున నాటకములు రచించిన మ. రా. రా. పరవస్తు వేంకటరంగనాథాచార్యులు, కొక్కొండ వేంకటరత్నపండితులు, వావిలాల వాసుదేవశాస్త్రిలు, ధర్మవరము కృష్ణమాచార్యులు, మున్నగు విపశ్చిద్వర్యులు, తామాంధ్రమున నూతనకావ్యనిర్మాణము నొనర్చుచుంటిమని తలంచుచుండిరి. గ్రంథపరిశోధనమున నాకాలమునందలి యాంధ్రులు, వెనుకఁబడియుండుటచే, ఆంధ్రనాటక నిర్మాణమును గూర్చిన వారి యభిప్రాయములు నింద్యములు కాకపోవచ్చును గాని, పరిశోధన విధానములు వివిధములుగ విస్తరిల్లుచుండిన నేఁడుకూడ ఆంధ్రవిద్వాంసులు నాటకరచన యాంధ్రమునఁ గడుంగడు నూతనమనియుఁ బ్రబంధనిర్మాణమునకై యెంతయో శ్రమపడిన పూర్వపుటాంధ్రులు, నాటకనిర్మాణమునకై యేల శ్రమపడరైరో యనియుఁ దమ యభిప్రాయములను విచ్చలవిడిగా వెదజల్లుచుండుట మిక్కిలి యాశ్చర్యకరమై యున్నది. పదునారవ శతాబ్దమునకు నంతయుందుండిన పింగళి సూరనార్యుఁడు, సుప్రసిద్ధమగు ప్రభావతీప్రద్యుమ్నమున నొకానొక నాటకసమాజమును (ఆకాలమున నీసమాజములకు "మేళము" లనిపేరు) గూర్చి వర్ణించుచు నిట్లు వ్రాసియున్నాఁడు:—

ఉ॥ ఆవనజాక్షినందనుఁడు ♦ నంతట నాందిఁదగం బఠించి యిం
పావహిలన్ బ్రరోచనయు ♦ నాముఖమందనరార, నొప్పుఁ బ్ర
స్తావనతో ముఖాదులగు ♦ సంధులు సాంగతఁ జెంపుమీఱ, గం
గావతరాదినాటకము ♦ లాడె ననేకము లద్భుతంబుగన్॥

సీ॥ ఆనాటకప్రయో ♦ గావసరముల భ
గీరథాద్యాకార ♦ ధారణమును
గంగాదినిమ్నగా ♦ గతియుఁ గైలాసాది
నగకల్పనమును, నా ♦ నావస్త్ర

పంచకంబును, బహు ♦ పక్షిమృగాది జం
తువిశేషరూప వృ ♦ త్తులును, మఱియు,
నెచటికెయ్యదియోగ్య ♦ మచటఁ దత్తద్వస్తు
సృష్టిపన్నిదము వే ♦ సియును గృతక
గీ॥ మగుట నిశ్చయింపగలేక, ♦ యబ్రపడుచుఁ
జూచి, సామాజికులు తమ ♦ సొమ్ములెల్ల
నొసఁగులుగనైన, నడపుచు, ♦ నొప్పమీఱ,
రుక్మిణీమతుండు, మాయాని ♦ రూఢిమెఱసి॥

ఈమేళములు సూత్రధారుఁడును, పారిపార్శ్వకుఁడును, విదూషకుఁడును "వారసీమంతినీవ్రాతము" ను, వైణిక, వైణవిక, మౌరజకజనాది నాట్యసామగ్రియును, గలిగి, యథోచితగతిఁ బయనంబులొనర్చి, నగరంబుల విడిసి విడిసి యతివిచిత్రంబులగు తమ యాటనేర్పులు నెఱపుచుండిరట! ఇట్టి మేళములకును, ఈకాలమునందలి సురభివారివంటి నాటకసమాజములకును గల భేదమేమి? కావున, 16 వ శతాబ్దమున నాంధ్రదేశమున నాటకసమాజములు గలవనుట సత్యము.

ఇఁక వీరాడుచుండిన నాటకములలోని భాష యాంధ్రమేనాయని ప్రశ్న. ఆంధ్రమేయని నాసమాధానము.

పింగళిసూరన్నకు ఇంచుమించుగా సమకాలికులును, కొంచెము తరువాతివారును అగు కవులచే రచింపఁబడిన ఆంధ్రనాటకములు పెక్కులు * తంజావూరిలోని లిఖితపుస్తకాలయమున నిప్పుడు కన్పట్టుచున్నవి. ప్రాచీనాంధ్రనాటకములనుగూర్చి విపులమైన యొక వ్యాసము మున్ముందు వ్రాయఁబోవుచున్నాను. కావున నిప్పుడు స్థాలీపులాకముగామాత్రము వ్రాయుచున్నాను.

ఈగ్రంథాలయమున 68 కన్న నెక్కువగా ఆంధ్రనాటకములు కలవు. ఇవి యన్నియును, సాంఘిక, చారిత్రిక, పౌరాణికవిషయికములై యున్నవి. మహారాజులు విద్వాంసులు, వేశ్యలు, నాటకకర్తలై యుండిరి. మధురవాణి, రంగాజి, కృష్ణాజి మొదలగు స్త్రీలు సుప్రసిద్ధనాటకములను రచించియుండిరి. అప్పటి నాటకములలో

---

* ఈ ప్రాచీననాటకములనుగూర్చి మాగురువుగారగు మ. రా. రా. రా. సా. గి. వెం. రామమూర్తిపంతులుగారు పరిశోధించి తమ పరిశోధనల వలనఁ దేలినవిషయముల నాకుపదేశించియున్నారు. నేను స్వయముగాఁ బరిశోధించి తెలిసికొన్న విషయములతో నవి సమ్మేళనమొనర్చి యీవ్యాసమున వ్రాసియున్నాను.

వల్లీకళ్యాణము, ప్రబోధచంద్రోదయము, రాధావంశీధరవిలాసము మొదలగునవి ప్రాముఖ్యము వహించియుండెను. ఆకాలమునందలి నాటకములలో సూత్రధారపారిపార్శ్వక విదూషకులుండుటచేతను, అంకవిభజనయుండుటచేతను యక్షగానములకన్న భిన్నములై నేఁటినాటకములకు దరిదాపుగానున్నవి.

ప్రభావతీ ప్రద్యుమ్నమున వర్ణించిన నాటకములకును పైఁజెప్పిన నాటకములకును భేదములేకుండుటచేతను, అవి ఇంచుమించుగ సమకాలికములగుటచేతను, పదునారవశతాబ్దమున ఆంధ్రనాటకముల రచనయు, ప్రదర్శనములునుగూడ నాంధ్రదేశమున వ్యాపించియుండెననుట నిశ్చయము. కావున నాటకరచన ఆంధ్రమున నూతనముగాదు

చరిత్రనాటకములు.

చారిత్రకవిషయములు నేఁడగ్రస్థానము వహించియున్నవి. * చరిత్రాత్మకములగు నవలలును, నాటకములును లెక్కకు మిక్కిలిగా నేఁడు వెలువడుచున్నవి. నేఁడు ఆంధ్రకవులు వ్రాయుచున్న చరిత్రాత్మకములగు నాటకములలోఁ బెక్కులు రసవంతములుగానే యున్నను వేంకటరాయశాస్త్రులుగారి ప్రతాపరుద్రీయమువంటి సర్వాంగ సుందరమైన నాటకము వేఱొకటి యుత్పత్తికాలేదు. ప్రస్తావనలోనున్న యీ ప్రతిజ్ఞాచాణక్య మాలోపమును గొంతవఱకుఁ దీర్పఁగలదు. వంగభాషలో ద్విజేంద్రలాల్ రాయి యను మహాకవి రచించిన చంద్రగుప్తనాటకము ననుసరించి యుచితములైన మార్పులతో నాంధ్రమున నీనాటకమును గవి వ్రాసియున్నాఁడు. క్రీస్తుకు పూర్వము నాలుగవశతాబ్దమునందలి హిందూదేశపు పరిస్థితులనుగూర్చియు, అందును ముఖ్యముగా భారతీయులకును గ్రీకులకును, జరిగినయుద్ధములను గూర్చియు, మౌర్యసామ్రాజ్య నిర్మాణమును గూర్చియు, చాణక్యరాజనీతిని గూర్చియు, చక్కగా కవి చర్చించియున్నాఁడు కావున ఈ నాటకమునందలి కథ సులభముగా గ్రహించుటకై చారిత్రక విషయములు కొన్ని చర్చింపవలసియున్నవి.

---

* చరిత్రరచనయందు ప్రాచీనహైందవులు వెనుబడియుండిరని నేఁటి విమర్శకులు వ్రాయుచుండుట వింతలలో వింత. ప్రతాపవిజయము రాయవాచకము, తంజావూరి రాజులచరిత్ర, కృష్ణరాయవిజయము మున్నగు చరిత్రగ్రంథములు తెనుఁగులో నెన్నియో గలవు. ప్రాచీనాంధ్రనాటకములలో చారిత్రనాటకములును పెక్కుగలవు. కొన్నిటి నీక్రింద వ్రాయుచున్నాను.

శాహరాజవిలాసము — శేషాచలకవి
కల్యాణము — గిరిరాజకవి
విజయరాఘవ చంద్రికావిహారము, కల్యాణము — కోనేటిదీక్షితులు.
మన్నారుదాసవిలాసము — రంగాజమ్మ
రఘునాథాభ్యుదయము — విజయరాఘవరాయలు

చరిత్రాంశములు.

క్రీస్తు పూర్వము నాలుగవశతాబ్దమున అలెగ్జాండరు దండయాత్రయు, మగధ రాజ్యముపై నవనందులయధికారమును ప్రధానములైయున్నవి. కావున ఆరెంటిని ప్రత్యేకముగాఁ జర్చించుచున్నాను. ఈవిషయమునుగూర్చి శ్రీ స్వామి విద్యానందపరమహంస బి. ఏ. గారు విజ్ఞానచంద్రికాగ్రంథమాలతోఁ బ్రచురించిన "చంద్రగుప్త చక్రవర్తి" అను గ్రంథమునఁ గొంతవఱకు యుక్తియుక్తముగా వ్రాయఁబడియున్నది. కాని శ్రీ పరమహంసగారు వ్రాయకవిడిచినయంశములు పెక్కుగలవు. కావున, అందు వ్రాసినయంశములు సంకుచితములుగను, వ్రాయనియంశములు విపులములుగను జర్చించుచున్నాను.

మగధసామ్రాజ్యము భారతీయసామ్రాజ్యములలో మాత్రమే గాక ప్రపంచిక సామ్రాజ్యములలోనుగూడ సుప్రసిద్ధస్థానము వహించియున్నది. మహాభారతకాలమున జరాసంధుఁడు చక్రవర్తులలో మేటియైయుండెను. అప్పటికే నగరనిర్మాణమునను, పరిపాలనవిధానమునను, మాగధు లగ్రస్థానము వహించియుండిరి. క్రీ. పూ. 7 వ శతాబ్దమునుండియును మగధరాజ్యమును శైశునాగులు పరిపాలించుచుండిరి. వీరిలో బింబిసారునికాలమున—ఆరవశతాబ్దమున—బుద్ధుఁడును, మహావీరుఁడును దమతమమతములను స్థాపించిరి. నాలుగవశతాబ్దమున నీసామ్రాజ్యమును నవనందులుపరిపాలించుచుండిరి. వీరు బ్రాహ్మణులను, శూద్రులను ద్వేషించుచుండుటచే, బ్రాహ్మణులును, శూద్రులు నేకీభవించి నందవంశమును విధ్వంసముచేసి, మౌర్యరాజ్యమునుస్థాపించిరి. నవనందులుబ్రాహ్మణద్వేషముఁ గలవారయ్యును, బలవంతులగుట శత్రుభయంకరులై, హిందూదేశమునకుఁదూర్పుభాగమును పరిపాలించుచుండిరి. ఆకాలమున భారతవర్షమునకుఁ బశ్చిమభాగమున చిన్నచిన్నస్వతంత్రరాజులు చిన్నచిన్న స్వతంత్రరాజ్యములకు నధిపతులైయుండిరి. ఇది కనిపెట్టిహిందూదేశమంతయు నిర్జీవమైయుండెననితలఁచి, దానిజయించిపాలించుటకై గ్రీకులరాజయిన అలెగ్జాండరు హిందూదేశముపై దాడివెడలెను. అలెగ్జాండరు గొప్పవీరుఁడని పాశ్చాత్యపండితులు వ్రాసియున్నారు. * అతిప్రాచీనకాలమున అసరేయ (అస్సీరియా) దేశాధీశ్వరియగు సెమిరామిస్(Semiramis—

* పాశ్చాత్యులదృష్టిని అలెగ్జాండరెట్టివీరుఁడయ్యును హిందూదేశమున నాతఁడు సంపూర్ణవిజయమునందలేదు. దీని గూర్చి ప్రాచీనగ్రీకుచరిత్రకారులు కొందఱు నిష్పక్ష

queen of the Assirians)హిందూదేశముపై దాడివెడలెను. అప్పుడు నలచక్రవర్తి తండ్రియగు వీరసేనుఁడు చక్రవర్తియై హిందూదేశమును బరిపాలించుచుండెను. వీరసేనుఁడు సెమిరామిస్‌ను పూర్ణముగా జయించి యామెను హిందూదేశమునుండితరిమివేసి. ఆశ్శేరేయుల నౌకాదళమును యుద్ధసామగ్రిని దీసికొని, భారతీయులగౌరవమును గాపాడెను.

ఆపైఁ జాలకాలమువఱకును బాశ్చాత్యులు హిందూదేశముపై దాడివెడలలేదు. తరువాత క్రీ. పూ. 6 వ శతాబ్దమున „డేరయస్,, అను పారసీకరాజు హిందూదేశముపై దండెత్తి సింధునదికిఁ బశ్చిమభాగమును జయించి పారసీకరాజ్యమునఁ గలిపెను. * ఆకాలమున హిందూదేశము మిక్కిలి ఫలవంతమై ధనవంతమై యుండుటయె గాక హైందవులు మహావీరులయియుండిరని పారశీకచరిత్రకారులు వ్రాసియుండిరి. భారతీయుల శరసంధాన నైపుణ్యమును గనిపెట్టి డేరయస్ కుమారుఁడగుజెర్‌గ్జిస్ Xerxes) అను పారశీకచక్రవర్తి భారతీయులను దనసైన్యమున విలుకాండ్రఁగాఁ జేర్చుకొని గ్రీసుదేశముపైఁ దాడివెడలి విజృంభించెను. భారతీయులు బాహుబలమున క్షీణించిరని యనుకొనుచున్న నేఁటికాలముననే పాశ్చాత్యకదనరంగమున శ్వేతముఖులపై భారతీయసైన్యములు విజృంభించి భారతీయులవీరత్వమును పాశ్చాత్యులకుఁ జవిజూపినవన రెండువేల యేనూర్లక్రిందట భారతీయవీరులు పాశ్చాత్యకదనరంగమున విజృంభించి శ్వేతముఖులను చీకాకుపఱచుట వింతగాదుగదా ! సెమిరామిస్ డేరయసులనుగూర్చివిని యలెగ్జాండరు తాను వారికన్నమిన్నగాఁగోరి హిందూదేశముపై దండయాత్రచేసెను. సెమిరామిస్ డేరయసులు పాశ్చాత్యులయ్యును ఆసియాఖండమువారే ! కావున అలెగ్జాండరే భరతవర్షము జయింపఁదలఁచిన మొదటి శ్వేతముఖుఁడు.

పాతముగా వ్రాసినను, నేఁటియాంగ్లేయచరిత్రకారులు దానినిగప్పిపుచ్చి అలెగ్జాండరు పరాజయము అయిరోపాకంతకును పరాజయమనితలఁచి కాఁబోలు తప్పువ్రాతలు వ్రాసియున్నారు. కాని సత్యమిప్పుడిప్పుడు బయలుపడుచున్నది.

* పారశీకులదండయాత్రనుగూర్చిన ప్రసంగమంతయు భారతీయగ్రంథములలో నెక్కడను గన్పట్టదు. ప్రాచీనపారసీకగ్రంథములే యిందుకాధారములైయున్నవి కావున పారశీకులదండయాత్రలోని యాథార్థ్యమును కనిపెట్టుటకు భారతీయచరిత్రకారులకు కష్టమైయున్నది.

* అలికసుందరుఁడు అతిస్వల్పకాలములో సిరియా పరిషియా యీజిప్టు బాక్ట్రియా మున్నగు దేశములనుజయించి * హిందూదేశద్వారమనదగు తక్షశిలానగరమును ముట్టడించెను. తక్షశిలానగరమా కాలమున నొకచిన్నస్వతంత్రరాజ్యమునకుఁ బ్రధానస్థానమైయుండెను. ఆదేశము మిక్కిలి ఫలవంతమైయుండెను. ప్రజలు శాంతవృత్తులవలంబించి సుఖజీవనమొనర్చుచుండిరి. తక్షశిలానగరము పెద్దవిద్యాపీఠమై పెక్కుదేశములనుండి విద్యార్థులనాకర్షించుచుండెను. ఆదేశమును అంభియను రాజుపాలించుచుండెను. (గ్రీకుచరిత్రకారులలోఁగొందఱు Taxiles అనియును కొందఱు Ambh అనియును వ్రాసిరి. Taxiles అనునది నగరనామమైనను పురుషనామముగాభ్రమింపఁబడెను. Ambhi అనునది ఆభీరశబ్దమునకు గ్రీకువికృతి కావచ్చును. ప్రాచీనకాలమున ఆభీరులు ఆప్రాంతములలో నేయుండిరి.) తనసైన్యమున మహావీరులుండియుండినను, సుఖజీవనము చేయుచుండిన ప్రజలకు యుద్ధమువలన సుఖభంగముకలుగుననియు విద్యలకు నాశనముకలుగుననియు, తలంచి అంభి అలెగ్జాండరుతో సంధిచేసికొని, ఆతనికి కావలసినపదార్థముల నతనికిచ్చి. తనకుఁగావలసినది అలెగ్జాండరువద్దతీసికొని నిశ్చితుఁడైయుండెను. అలెగ్జాండరట్టినిశ్చింతతోనుండక వీరులతో నిండియుండిన హైందవసైన్యమువలన గ్రీకులకెట్లయిన ముప్పువచ్చునని భయపడి దుర్మార్గుఁడై, రాత్రియందును నిద్రించుచున్నప్పుడు హైందవసైన్యములపై హఠాత్తుగాఁబడి వారిలోఁజాలమందిని వధించెను.

(1) ఇదిమిక్కిలిదుర్మార్గమనియు, అలెగ్జాండరు కీర్తికిదికళంకము తెచ్చెననియు గ్రీకుచరిత్రకారకుఁడొకఁడు వ్రాసియున్నాఁడు.

---

* అలెగ్జాండరు అనుపేరు హైందవశాసనములలో అలికసుందరుఁడని వ్రాసియున్నది. చూ ॥అలికసుందరో నామ... (అశోకుని శిలాశాసనము.) * అలెగ్జాండరువాటికిదేశములు బలహీనములైయుండుటచే, వానినిజయించినంతమాత్రమున అలెగ్జాండరు వీరుఁడనిచెప్పుటకు వీలులేదు.

1 ఇట్టిదుష్కార్యము చేసిన వాఁడెట్టివీరుఁడో భారతీయులూహింపఁజాలరు. కాని ఈవిషయమును నేఁటిపాశ్చాత్య చరిత్రకారకులు కప్పిపెట్టిరి.

(2) తక్షశిలానగరమునుండి అలెగ్జాండరు మల్లులదేశముపయికిఁబోయెను. ఈమల్లులు మహావీరులు. వీరితోజరిగినయుద్ధములో అలెగ్జాండరుకు గొప్ప గాయముతగిలెను. దానివలన అతఁడు మూర్ఛితుఁడై మృతప్రాయుఁడైపడిపోయెను. అతనియనుచరులతని దీసికొనిపోయి పరిణవైద్యము చేసిన నాతఁడెట్టకేలకు బ్రతికెను. అంతనతఁడు భయపడి యాదేశమునుండితప్పించుకొని చల్లచల్లగా (3) పౌరవుల రాజ్యమును ముట్టడించెను. పౌరవునితో ముఖాముఖిగాయుద్ధముచేయలేక కొంతసైన్యమును రాత్రిచీఁకటిలో నదిని దాటించి దొంగతనముగా పౌరవుని సైన్యముపై బడెను. నిద్రావస్థలోనున్న పౌరవుని సైన్యము వెంటనే తెలివి తెచ్చుకొని చేతనయినంతవఱకు యుద్ధముచేసి గ్రీకుసైన్యమును చీకాకుపఱచెను గాని దానిని గెలువలేకపోయెను. అయినను హైందవసైన్యమును గెలుచుట గ్రీకుసైన్యమునకుఁ జాలకష్టమయ్యెను. పౌరవునితో జరిగినయుద్ధమువలన గ్రీకులు ధైర్యహీనులయిరని గ్రీకుచరిత్రకారులు వ్రాసియున్నారు. ఈసమయముననే మగధరాజ్యమున కొన్నియల్లరులు సంభవించెను.

మహాపద్మనందుఁడు మహాబలవంతుఁడై మహాధనవంతుఁడై మహావైభవముతో మగధరాజ్యమును పాలించుచుండెను. అతనిసైన్యమున ఎనుబదివేల గుఱ్ఱములును రెండు లక్షల కాల్బలమును, ఎనుబదివేల రథములును, ఆరువేల ఏనుఁగులును ఉండెనని గ్రీకు చరిత్రకారులు వ్రాసియున్నారు. అతని యనంతరమున అతని కుమారులగు నవనందులు రాజ్యమునకు వచ్చిరి. వీరు దుర్మార్గులై బ్రాహ్మణద్వేషమును, శూద్రద్వేషమును గలవారైయుండిరి. మహాపద్మునకు శూద్రస్త్రీయైన మురయందు చంద్రగుప్తుఁడను కుమారుఁడు జనించెను. ఇతఁడు రాజులకుచితమైన సుగుణసంపదగలవాఁడగుటచే రాజ్యమున నున్నతస్థానము వహింపఁదలఁచెను. కాని శూద్రులయందలి యగౌరవబుద్ధిచేతను, మురయందలి ద్వేషభావముచేతను, వారు చంద్రగుప్తుని తృణీకరించిరి. అభిమానియగుటచేఁ జంద్రగుప్తుఁడు నందరాజ్యవిధ్వంసము చేయఁదలఁచి, అలికసుందరుఁడు పరాక్రమశాలి యని వినియుండుటచే అతనిఁజేరి యతని సహాయము నపేక్షించెను. అలికసుందరుఁడు నందరాజ్యమునుగూర్చి ప్రసంగించి యాతని రాజ్యమునకుఁగల వైశాల్యమునుగూర్చియు సైన్యమునుగూర్చియు వాస్తవమైన సమాచారమును దెలిసికొనెను. అంత పెద్ద సామ్రా

---

2 ఈమల్లులకు గ్రీకుచరిత్రకారులు Mallians అనివ్రాసియుండగా విన్సెంటుస్మిత్ గారు మాళవులని అర్థముచేసిరిగాని అది వాస్తవము గాదు.

3 గ్రీకుచరిత్రకారులు Porus అనివ్రాసిరి. దానికి పురుషోత్తముఁడని తప్పుగా అర్థముచేయఁబడెను. వేదకాలములోఁగూడ పౌరవులీప్రాంతములోనే యుండిరి.

జ్యము హిందూదేశమునఁ దూర్పుభాగమునఁ గలదని తానదివఱకు వినియుండలేదు. అయినను సహజముగ పరాక్రమశాలియగుటచే నందరాజ్యముపై దండెత్తుటకుఁ దలఁచెను గాని యాతని సైన్యముమాత్రము ధైర్యహీనమైయుండెను. ఇరువదివేల కాల్బలము రెండువేల గుఱ్ఱములును గల పౌరవుని జయించుటకే యెంతయో శ్రమ పడవలసివచ్చెను గదా! అంత సైన్యముగల మగధరాజ్యమును దామెట్లు జయింపఁగలుగుదుమని మాసిడోనియనులు (గ్రీకులు) భయపడి మేము ముందొక యడుగైనఁ బెట్టమని చెప్పి, తమ నాయకుని యాజ్ఞలను మెడ్డివేసిరి. అలికసుందరునకు తనసైన్యముపైఁ గోపము వచ్చి కొన్నిదినము లెవ్వరితోను మాటాడక, యలిగి, తన డేరాలో పండుకొనియుండెను. అప్పటికిని తనసైన్యము తనమాట వినలేదు. మీఁదుమిక్కిలి తన డేరాలోనికివచ్చి «బ్రదికియుండిన సుఖములు బడయవచ్చు, నాథా! మన రథమింక మరలనిమ్ము» అనువట్లు «స్వామీ, మా యాలుబిడ్డలఁ జూచుటకు మాకనుజ్ఞయిమ్ము. మాగధసైన్యాగ్నిలో మమ్మాఁ ద్రోయకుము» ని యాతనిపాదములపైఁబడి ప్రార్థించిరి. చేయునదిలేక యెట్టకేలకు ఆతఁడంగీకరించి తనసైన్యమును మరల్చెను. కాని తనదేశమును చేరకముందే బాబిలోన్ నగరమున మన్యజ్వరముచే నాతఁడు మృతినొందెను. ఆతఁడు మృతినొందిన వెంటనే యాతని రాజ్యమంతయు నాతని సేనాధిపతియగు సెల్యూకసు చేతిలోఁ బడెను. వెంటనే యాతఁడు రాజ్యమంతయు నాక్రమించి, తన యధీనమునకుఁ దెచ్చుకొని యభివృద్ధిచేసికొనుచుండెను.

అలెగ్జాండరువలన సహాయము నొందక చంద్రగుప్తుఁడు తిరిగి యింటికి వచ్చుచుండగాఁ ద్రోవలో నందులచేఁ బరిభవింపఁబడిననాఁడును, నందరాజ్య విధ్వంసమొనర్పఁ ప్రతిజ్ఞ గైకొనినవాఁడును, బ్రాహ్మణుఁడునగు చాణక్యుఁడాతనికిఁ గన్పడి, యుభయుల యుద్దేశము నొక్కటియగుటచే తన మంత్రబలమున నందరాజ్యవిధ్వంసమునకుఁ దాను తోడ్పడుదునని చంద్రగుప్తున కాతఁడు వరమిచ్చెను. సుప్రసిద్ధనీతిశాస్త్రకర్తయగు కౌటిల్యుఁడు తన నీతిశక్తిచే నలికసుందరునిచే నవమానితములైన హైందవరాజ్యములను బోగుచేసి, వారి సహాయమున నందరాజ్యవిధ్వంసన మొనర్చి, మౌర్య రాజ్యమును స్థాపించి, తన ప్రతిజ్ఞను నెఱవేర్చుకొనెను. బ్రాహ్మణుని బుద్ధిబలమును, శూద్రుని బాహుబలమును గలసి నందరాజ్యవిధ్వంసన మొనర్చిన పిమ్మట చంద్రగుప్తుఁడు సికందరుపై క్రోధముఁ దీర్చుకొనఁ దలంచెను గాని, అప్పటికాతఁడు మృతినొందెను. ఇంతలోఁ గాకతాళన్యాయమున, విదేశీయులగు గ్రీకులను జయింపవలెనను సంకల్పము చంద్రగుప్తునకును, హిందూదేశమును పూర్ణముగా జయించి యలికసుందరునికన్న మిన్నయగు కీర్తి సంపాదింపవలెనను తలంపు సెల్యూకసునకును [illegible]

రియు భయంకరము యుద్ధమయ్యెను. ఆయుద్ధమునఁగూడ, చాణక్యుని నీతిశక్తిచే చంద్రగుప్తునికే జయమయ్యెను. అంతట గ్రీకురాజు గ్రీకులు జయించిన భారతవర్షభాగమును తన కూతుతోఁబాటు చంద్రగుప్తునకిచ్చి, రాయబారిగా మెగాస్తనీసును * నియమించి, కన్యాశుల్కముగా ఏనూరేనుఁగులను చంద్రగుప్తునివలన గ్రహించెను. తనపక్షమునఁ బనిచేయుచున్న యొక పార్వతీయ భూపాలుని కుమార్తెను తాను పెండ్లియాడఁదలఁచుకొని యుండఁగా, సెల్యూకసు కుమార్తెనుగూడఁ బెండ్లియాడవలసి వచ్చుటచే, భారతీయ భూపాలుర యాచారము ననుసరించి, చంద్రగుప్తుఁడు ఆయువతీమణుల నిర్వురనుగూడఁ బెండ్లియాడి, చాణక్యుని సహాయమున నిశ్చింతుఁడై రాజ్యపాలనము చేయుచుండెను.

ఈసందర్భమున అలెగ్జాండరునుగూర్చిన వాస్తవవిషయముల కొన్ని వ్రాసి శాఖాచంక్రమణ మొనర్చినందుకు పాఠకులు మన్నింతురుగాక.

అలెగ్జాండరునుగూర్చి నిష్పక్షపాతముగ వ్రాసిన ప్రాచీనగ్రీకుచరిత్రకారులలో ప్లూటార్కు అను నాతఁడు ముఖ్యుఁడు. ఈతఁడు వ్రాసిన వ్రాతలలోఁ గొన్నిటిని తారుమారుచేసి కొన్నిటిని విడిచియు, నేఁటిపాశ్చాత్యచరిత్రకారులు చరిత్రలు వ్రాసియున్నారు. భారతీయచరిత్రకారులు దీనిని గమనింపక, దొరలు చెప్పినదే వేదమని తలఁచి కాఁబోలు—వారిననుసరించియే వ్రాసినారు. [చరిత్రపరిశోధనలలో స్వతంత్రస్థానము వహించిరని మనమనుకొన్న కె. వి. లక్ష్మణరావుగారుగూడ నిట్టి పొరపాటుచేసిరని చెప్పుటకు చింతగానున్నది. ప్లూటార్కుగ్రంథము లాంధ్రభాషలో లేకుండుట విచారముగానున్నది. కావున ఆంధ్రుల యుపయోగమునకై అందు కొన్ని వాక్యము లుదహరించుచున్నాను.

(1) ఆభీరుల సైన్యమునుగూర్చి:—

There was a certain number of soldiers of the Indians, the warlikest men of all that Country.........did great hurt unto Alexander in diverse places.

వీరు హిందువులలో గొప్పవారు. పెక్కుతావుల అలెగ్జాండరునకు బాధకలుగఁజేసిరి.

---

* మెగాస్తనీ సనుపదము మహాస్థానికుఁడను సంస్కృతపదమునకు సరిపోవుచున్నది. ప్రస్తుతచరిత్రకారులెట్లూహించినను, నేనుమాత్రము మెగాస్తనీసనునది యొక పురుషుని నామము కాదనియు, నొక యుద్యోగము పేరనియు నూహింతును.

2. Alexander having made peace with them in a city where they were kept in, when they came abroad upon surity of this place, which they had made, he met with them as they went their way, and put them all to the sword. There was but this only fault to blemish the honour of his noble deeds in all his wars.

ఆభీరుల సైన్యములుగల యొకనగరముతో సంధి చేసికొని, సంధికారణమున, వారు నిరాయుధులై నిర్భయమున వెలికిరాగా, వారినందఱను జంపివేసెను. ధీరుఁడైన యలెగ్జాండరు చేసిన కార్యములలో నిది యొక్కటియే యాతనికి కళంకముఁ దెచ్చెను.

3 మల్లులనుగూర్చి:—

In assailing the city of the Mallians (which they say are the warlikest men of all the Indians,) he was almost slain there.

* * * *

At the length he had a blow with a dart on his neck that so astonied him that he leaned against the wall looking upon his enemies. In the meantime, the Macedonians compassing him round about took him, and carried him into his tent half in a swoon, and was past knowledge. Where upon there ran a rumour straight in the camp that Alexander was dead. This notwithstanding, he over came the danger and escaped. * * *

Being very weak, he kept diet a long time to recover himself and never came out of his tent until he heard the Macedonian cry about his tent to see him.

హిందువులందఱిలో మల్లులు మిక్కిలి పరాక్రమవంతులని చెప్పుదురు. వీరిపట్టణము ముట్టడించినప్పుడు అలెగ్జాండరు మృతప్రాయుఁడయ్యెను. యుద్ధమున నాతనికి బాణమొకటి గుచ్చుకొనెను. దానివలన నాతఁడు నేలగూలి, శత్రువులవైపు చూచుచు నొకగోడకు జేరగిల్లియుండెను. ఇంతలో గ్రీకులాతనిచుట్టుముట్టి, జాలినొంది, మూర్ఛావస్థలో చైతన్యరహితుఁడైయున్న యాతని నతనిడేరాలోనికిఁ దీసికొనిపోయిరి. అప్పుడు అలెగ్జాండరు మృతినొందెనను వార్త వ్యాపించెను.

కాని, యాతఁడెట్లో ఆయపాయమునుండి తప్పించుకొని యందుండి పారిపోయెను. మిక్కిలి నీరసముగా నుండుటచే, తిరిగి యారోగ్యవంతుఁ డగువఱకును పథ్యముగా నుండి, డేగాలోనే నివసించుచు తనసైన్యము తన్నుఁ జూడవలెనని యేడ్చి మొఱ్ఱపెట్టువఱకు నాతఁడు డేరానుండి పైకిరాకుండెను.

పౌరవునిగూర్చి:—

This last battle against King Porus killed the Macedonian's hearts and made them say that they had no desire to go any further to conquer India. For, finding that they had such ado to overcome them, though they were but twenty thousand footmen and two thousand horse, they spake ill of Alexander when he went about to compell them to pass over Ganjes. * * * * * * * *

Alxander then offended with his men's refusal, kept close in his tent for certain days and lay upon the ground. * * * *

His soldiers came to the door of his tent crying and lamenting humbly beseaching him to lead back ag ιin.

పౌరవునితో జరిగిన యుద్ధమువలన గ్రీకులగుండె బ్రిద్దలయ్యెను. ఇఁక హిందూ దేశమున ముందొకయడుగైనఁ బెట్టుటకు వారికిష్టము లేకుండెను.

అంతితక్కువ సైన్యముగల పౌరవుని జయించుటకే యంతకష్టమయ్యెనుగదా పెద్దసైన్యముతోనున్న గంగాతీరమును జయించుటకు సాధ్యమెట్లగునని భయపడి, గంగాతీరముపైపు యుద్ధమునకుఁ బోండని నందుకు వారు అలెగ్జాండరును నిందించిరి.

* * * * * * * * * *

అలెగ్జాండరు తనసైన్యముపైనలిగి, కొన్నిరోజులు కదలక మెదలక డేరాలో పండుకొనెను.

* * * * * * * * * *

గ్రీకుసైన్యములు డేరావద్దకువచ్చి, తము యింటికిఁ దమ్ముతీసికొని పోవలసినదని యేడ్చుచు నతని బ్రతిమాలుకొనిరి. బ్రాహ్మణులను గూర్చి వ్రాయుచు:—

"The grave philosophers and wise men of India did greatly trouble him also. For they reproved the Kings and princes of the Indians for that they yielded unto Alexander and procured the free cities to take arms against him.

హిందూదేశమునందలి తత్వశాస్త్రజ్ఞులు అలెగ్జాండరుకు చాలబాధనొసంగిరి. అతనికి లొంగిపోయిన రాజులను జీవాట్లుపెట్టి, అలగ్జాండరుపై తిరుగుబాటు చేయునట్లు వారినగరములవారిని ప్రోత్సాహపరచిరి.

హిందూదేశములో అలెగ్జాండరు చూపిన పరాక్రమమునుగూర్చి ప్రాచీనగ్రీకుచరిత్రకారుఁడు వ్రాసిన యీవాక్యములు చాలనా? ఆకాలమునందలి బ్రాహ్మణుల దేశభక్తిని, ఈకాలమునందలి బ్రాహ్మణుల దేశభక్తితో పోల్చిచూడుఁడు.

నాటకరచన.

ఈనాటకకర్త యీచారిత్రిక విషయములను చక్కఁగా గ్రహించి, యిందు వివరించియున్నాఁడు. కావున నీనాటకము సహృదయులకు హృదయంగమమై యుండునను టకు సందేహములేదు. ఇఁక నాటకమునందలి కొన్ని మంచివిషయములను చూపెదను.

1 నందులుచూపిన బ్రాహ్మణద్వేషము వలన చాణక్యునకు జనించిన కోపమును గవి యిట్లు వర్ణించియున్నాఁడు.

చం. హరిహృదయంబు దన్నినట ♦ లాత్మమనోతిశయంబడంచి, భీ
కరమగుక్షాత్రవంశకుజ ♦ కాండకఠోరకుఠారమై, ధరా
మరునకు గౌరవంబొసఁగి, ♦ మాన్యులకున్ భువిఁగల్పభూజమై
పరమపవిత్రమైయెసఁగు ♦ బ్రాహ్మణతేజము సంస్మరించెదన్.

2 బ్రాహ్మణ విద్వేష ♦ పాపంబునంగాదె
వేయిచేతులవాని ♦ యాయువణఁగె;
బ్రాహ్మణవర్యుని ♦ వంచించుటంగాదె
వేయికన్నులవాని ♦ పెంపణంగె;
బ్రాహ్మణిఁ జెఱపట్టి ♦ రమియించుటంగాదె
రాజైన చంద్రుఁడు ♦ రహిఁదొఱంగె
బ్రహ్మర్షివరులని ♦ ర్బంధించుటంగాదె
నహుషుండు సర్పజ ♦ న్మంబుఁదాల్చె

గీ. జపతపోధ్యాన పరులౌట ♦ శాంతులౌట
బ్రాహ్మణప్రవరులు పర ♦ బ్రహ్మహితులు
రోగి కౌషధద్వేషంబు ♦ రూపుమాపు
బ్రాహ్మణద్వేషమట్టిదే ♦ పార్థివులకు.

ఈకోపమున జనించిన చాణక్యుని ప్రతిజ్ఞ యెంతయుఁ బ్రశంసనీయము.

చం. కలుషితచిత్తులన్ ఖలుల ♦ క్షత్రియపుత్రులన్ కుఠారధా
రలవధియించునా పరశు ♦ రాముని నీవు స్మరించినట్లు నీ
కులమును సంహరించి, నినుఁ ♦ గూల్చెద నీహృదయంబుఁ జీల్చెదన్
కలియుగభాస్వరుండని జ ♦ గంబునుతింపగఁగీర్తి గాంచెదన్.

గీ. నందులకు ఘోరవిలయంబ ♦ మందకోప
వహ్నిజనితధూమలతికా ♦ వలయమీశ
భావలయమున నీహృదయార ♦ క్తమునఁగాని
సంస్కరింప, నిగ్రహింప, ని ♦ స్సంశయముగ.

3 నందుని పైఁగల ద్వేషమున బ్రాహ్మణులును, శూద్రులును, నేకీభవించుట యిట్లు చక్కగా చెప్పబడినది.—

సీ. బహుభాండములయందుఁ ♦ బరిఢవిల్లినయట్టి
మృత్పిండమేకమై ♦ యొసఁగునట్లు
బహుభూషణములందు ♦ భాసిల్లుచున్నట్టి
బంగారమేకమై ♦ పరగునట్లు
బహుధేనువులయందుఁ ♦ బరిఢవించియున్నట్టి
క్షీరమేకంబయి ♦ చెలఁగునట్లు
బహుదేహములయందు ♦ బరిజ్వలించుచున్న
పరమాత్మయేకమై ♦ వఱలునట్లు

గీ. మనమహోద్యమమేకమై ♦ యనలమట్టు
శాత్రవుల బూదెసేయుని ♦ స్సంశయముగ
విప్రుడును శూద్రుఁడేకీభ ♦ వించిరేని
యీప్రభుత్వంబు నశియించు ♦ టేమివింత

4 హెలేనా అంటియోకనులు ఏకగర్భజనితులు. అయినను ఆవిషయము విస్మృతమయ్యెను. కావున అంటియోకను హెలేనాను బెండ్లియాడఁదలఁచి యామెను బ్రోత్సాహము చేసెను కాని యామె యంతరాత్మ యందుల కంగీకరింపలేదు. పిదప యీరహస్యము తెలిసిన పై అంటియోకను పరితపించెను. ఈ విషయ మీనాటకమునఁ జక్కగా వర్ణింపఁబడినది.

ఆ టిరియోకను మోహము హెలేనా నిరాకరించుట:—

మ. బలవంతుండు జయించి, దేహులనుని ♦ ర్బంధించి దేహంబులన్
బలిమిన్ దుర్చింపఁగవచ్చు, వారి హృద ♦ యస్వాతంత్ర్యమున్ బల్మిమై
గెలువన్ జాలునె? నీవు నాయెడలలోఁ గొడెంచివన్ నామనో
బలమున్ నీవుజయింపఁజాలుదువె? సం ♦ భావింపుమీధర్మమున్.

5 చంద్రగుప్తునిపై ఛాయాదేవియు, హెలేనాయును, జూపిన మోహము పునరుక్తి లేకయు వైరుధ్యములేకయుఁ జక్కఁగా వర్ణింపఁబడినది. అందును, హెలేనాను పెండ్లియాడి యామెతో సింహాసనముపైఁ గూర్చుండిన తనమనోనాయకుఁడగు చంద్రగుప్తుని జూచినప్పుడె ఉత్తమస్త్రీయగు ఛాయహృదయమున జనించిన భావపరంపర యీకవి మిక్కిలి నేర్పుతో వివరించియున్నాఁడు.

హృదయమా, దుఃఖింపకుము—అబ్బ—అబ్బా— అసూయాపరిభావము— శరీరము వశమగుచున్నది—

మ. అనసూయన్ వహియించి, యోర్పుగనుమా. ♦ యాకంపితాంగంబునన్
వనటంజెందగనేల? తాల్మివలదే? పాదాగ్రముల్ తొట్రిలెన్
కనుదోయిన్ మితిమీఱి పొంగిపొరలెన్ ♦ గన్నీరు మున్నీరుగా
మనమా, యీర్ష్యవహింపఁబోలదునుమా ♦ మన్నించి శాంతింపుమా?

దైవికగుణ సంపత్తికిని, అసురగుణ సంపత్తికిని ఛాయాహృదయమున జరగినయుద్ధమిందు మిక్కిలి ప్రశంసనీయము.

6 కాత్యాయనుని పాణినీయమునందలి వేదాంతమును గూర్చిన పిచ్చిహాస్యరసమును జక్కఁగా బోషించుచున్నది. "ఇష్టివాన్యక భిక్షుకుని నేనెన్నఁడు జూచియుండలేదు. "తత్పురుషః సమానాధికరణపదః కర్మధారయః" అన్నట్లున్నది. అర్థమేమనఁగా

నీవు పాణినీయముఁజక్కఁగ బఠించియుందువె.

భిక్షు—లేదుబాబూ.

కాత్యా—

(సాధునిశ్చలదాసుగారి విచారసాగరమున నచ్చటచ్చట పాణినీయ వ్యాకరణమునందలి వేదాంతమును గూర్చి ప్రసంగములుకలవు. అవి చదివినవారికి కాత్యాయను నిచ్చిన స్వభావ సిద్ధముగాఁ గన్పట్టును.)

ఈనాటకము నిట్టిమనోహరములైన విషయములు పెక్కుగలవు. ఈనాటకము నందలి పాత్రరచన ప్రశంసార్హముగానున్నది. అందును పురుషపాత్రలలో చాణక్యుని యందును స్త్రీపాత్రలలో ఛాయయందును, మనోహరపాత్రరచనానైపుణి కన్పట్టుచున్నది.

కాని నాటకరచనలో అవలంబింపవలసిన భాషనుగూర్చి నాయభిప్రాయములు భిన్నములుగానున్నవి. కావున ఆవిషయమై యిప్పుడు వ్రాయఁదలఁచుకొనలేదు.

ఈకవికి వృత్తరచనలో మిక్కిలి నేర్పుగలదు. ఇంతకుముందే నేను చెప్పినరీతిగా—చంపకోత్పలములన్న శార్దూలమత్తేభములు ధారాశుద్ధిగలవై యుండును.

ఉ. నాకొక, డొకఁడైయనఁబడు ♦ నాల్గుజగంబులు నాదుకోపమున్
గాకలమగ్గవే? యుడుగణంబులు రాలవె? నేఁడుచూచెదం
గాక, యెవండునన్నునరి ♦ కట్టఁగఁజాలనె? నీదుఖడ్గమున్
గైకొని నే వధించెదను; ♦ గాకులు గ్రద్దలు సంతసింపగన్.

మ. వనభాగంబునఁ బంచమస్వరమునన్ ♦ వాసంతవేళన్ బికం
బనురక్తిన్ వహియించి పాడుఁదనలో ♦ నానందముప్పొంగఁగ; నె
వ్వనిమోదంబునకై మరుచ్చలితమై ♦ వల్లీదళంబాడుఁ? దా
ననుకూలించియొనర్చు కార్యమునఁదా ♦ నానందముంబొందెడున్.

ఇట్లు
మండపాక పార్వతీశ్వరశాస్త్రి,

మనవి.

ఆంధ్రసోదరులకు. —

నేనింతకుఁ బూర్వము విజయవిజయము (లేక) కర్ణవిక్రమము. విచిత్ర వీరబొబ్బిలియను నామాంతరమునఁ బద్మనాయక విక్రమమునను రెండు నాటకముల విరచించి యాంధ్రలోకమున కొసంగితిని. నా యీ నాటకము లాంధ్రభాషాభిమానులచే మిక్కిలి కొనియాడఁబడుటంబట్టి మఱియొండు నాటకము విరచింపనుద్యుక్తుఁడనై యుండు సమయమున, బ్రహ్మశ్రీ ఆదిభట్ల తరిణయ్యా సిద్ధాంతిగారు వంగభాషయందు విఖ్యాతికెక్కిన కవిచంద్రులు, ద్విజేంద్రలాల్ రాయగారి నాటకములు రసవంతములని నాకుఁ దెలియఁజేసి, తన్నాటకములలోఁ బ్రసిద్ధికెక్కిన చంద్రగుప్త నామనాటకమును సంపూర్ణముగఁ బఠించి నాకుబోధించిరి. శ్రీయుతద్విజేంద్రలాల్ రాయగారి కథావస్తు విధానమునంతయు బ్రహ్మశ్రీ తరిణయ్యా సిద్ధాంతిగారి వాఙ్మూలమున, నాహృదయఫలకమునఁ జిత్రించికొని, వారి సంపూర్ణసాహాయ్యముననే, ప్రతిజ్ఞాచాణక్యమను పేరనీనాటకము మిక్కిలి శీఘ్రకాలములోనే విరచించితిని. నేనీ నాటకము సంపూర్తిగ విరచించి నాలుగుసంవత్సరముల పర్యంతము నిన్నకుంటిని. ఇట్లుండ, వేఁగుఁజుక్క మండలి కార్యదర్శిగారగు మ॥ రా॥ రా॥ దేవరాజు కృష్ణారావు పంతులుగారు తమ గ్రంథమండలియందుఁ బ్రకటింప నన్నొక నాటకముఁ గోరిరి. సిద్ధముగనున్న యీ నాటకమె వారికొసంగితిని. ఈ నాటకముఁ బఠించి, మిక్కిలి యానందించి, తమమండలియందుఁ బ్రకటింప నంగీకరించి నన్నెంతయు బహూకరించినందుకు శ్రీ దేవరాజు కృష్ణారావు పంతులుగారికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను. ఈ నాటకమున ముద్రింపఁబడిన యుపోద్ఘాతము బ్ర॥ శ్రీ॥ మండపాక పార్వతీశ్వరశాస్త్రి B. A. గారిచే విరచింపఁబడినది. ఈ నాటకము సాంగముగఁ బఠించి విపులముగ విమర్శించి యనేక నూతనాంశములతో విరచించినందులకు శ్రీ॥ శాస్త్రిగారికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను—గురుతుల్యులును మదీయ ప్రాణమిత్రులునగు బ్ర॥ శ్రీ॥ తరిణయ్యా సిద్ధాంతిగారికి ననేకవందనముల సమర్పించుచున్నాను — ఈ నాటకమునంగల మంచిచెడ్డల విమర్శించు స్వాతంత్ర్యముఁ బాఠకమహాశయులకొసంగి. యాంధ్రలోకము ప్రోత్సహించెనేని, శ్రీద్విజేంద్రలాల్ రాయగారి నాటకముల నాంధ్రభాషామతల్లికి సమర్పింప సంసిద్ధుఁడనని యుందు యాలముగ ధనికులగు నాంధ్రభాషాభిజ్ఞులకు విన్నవించుకొనుచున్నాను.

ఇట్లువిధేయుఁడు

భాగవతుల నృసింహశర్మ

గ్రంథకర్త.

శ్రీరామచంద్రాయనమః

ప్రతిజ్ఞాచాణక్యము.

నాంది.

ఉ. ధర్మము సర్వమానవుల దైవతమయ్యది నిర్వహించి, స
త్కర్మము లాచరింపుము; వి ఘాతమువచ్చినఁ గీడుమూడదీ
చర్మము మాంసపంకిలము శాశ్వత మాత్మకు నాశముండదీ
మర్మమెఱుంగుమంచు ఋజు మార్గముఁ గ్రీడికిఁ జూపి శత్రురా
ణ్మర్మములంగలంచిన ర మావిభుఁ డోముత భారతీయులన్.

గీ॥ "శిష్టజనపరిత్రాణాయ దుష్టశిక్ష
ణాయ ధర్మసంస్థాపనా ర్థాయ సంభ
వామి ప్రతియుగమ్మ" ని నాఁడు పలికినట్టి
పార్థసారథికిన్ శత వందనములు.

ఉ. గాంధికి లోకసన్నుతయు గంధరమంత్రి సమానదివ్య
కంఠికి, వాఙ్మిశాత శర కాండనిఖండిత శత్రురాష్ట్ర
గ్రంథికి, సంధివర్జితప రస్పరరంధ్రకి, సర్వదేశసం
బంధికి భక్తిపూర్వకన మస్కృతులిచ్చెద నిష్టసిద్ధికిన్.

(నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించి తెరవైపుఁ జూచి

నటీ......(అనిపిల్చుచు.)

నటుఁడు—(ప్రవేశించి) ఏమి యాజ్ఞ ?

సూత్ర—నీవు వచ్చితివేమి ?

నటుఁడు—ఎవరైననేమి? కాలయాపనకు.

సూత్ర—కాలయాపనకిది సమయముగాదు. చూచితివా ? పరిషజ్జనమును.

నటుఁడు—ఓహో! నేఁడెట్టిసుదినము. అందుకే నాకాపులింతలు వచ్చుచున్నవి.

సూత్ర—అనఁగా ?

నటుఁడు—వింతలులేని యాపులింతలుండవుగదా?

సూత్ర—అవును. నేఁడొక నూతననాటకముఁ బ్రయోగింపవలెను.

నటుఁడు—నూతననాటకమనఁగా నెట్టిది? పురాణగాథలంగలది యీపరిషజ్జనమున కింపుబెంపదా ?

సూత్ర—ఆకాలము గతించినది.

చం. పలుకులఁ జేనెలుట్టిపడు పద్యములున్న నుదారభావముల్
గలిగిన, సౌష్ఠవంబుగ నలంకృతులన్ గనునింపునింపినన్
విలసదనేక పాత్రల ప్రవేశమునం జవులూరఁజేసినన్
వలచిపఠింప రెందు మన వారు పురాణకథాప్రసంగమున్.

నటుఁడు—అవునవును. అట్లయిన నెట్టినాటకముఁ బ్రయోగింపవలెను?

సూత్ర—నిజదేశకథావిధానముంగల నూతననాటకమునంగాని యీసభ్యులానందింపరు.

నటుఁడు—ఆనాటకనామధేయము?

సూత్ర—చంద్రగుప్తనామాంతరముఁగల ప్రతిజ్ఞాచాణక్యము.

నటుఁడు—ఓహో! ఈచరిత్ర మెల్లరకుఁ జెఱకుపిప్పి యైనది.

సూత్ర—ఇది యట్టిది గాదు. వంగభాషయందు ప్రసిద్ధికెక్కిన ద్విజేంద్రలాలురాయకవి విరచించిన చంద్రగుప్తనాటకమున కనురూపముగ నీరూపకము ప్రతిజ్ఞాచాణక్యము విరచింపఁబడినది—

గీ. అతివిచిత్రంబు వివిధర సాస్పదంబు
భావవిలసితంబతుల క థావిధాన
సంయుతంబు, మృదులశబ్ద సౌష్ఠవంబు
నవ్యకావ్యమీ చాణక్య నాటకంబు.

నటుఁడు—అట్లనా? మన యీ యాంధ్రకవింగూర్చి యెఱుంగుదువా?

సూత్ర—ఎఱుంగకేమి ?

సీ. ఇరువదియెనిమిది యేండ్ల ప్రాయమువాఁడు
ద్రావిడకులజుండు బ్రాహ్మణుండు
భాగవతులవంశ వారాశిచంద్రుండు
నరసింహమఖినంద నర్భకుండు
సూర్యనారాయణ సూరమాంబా తనూ
జాతుండు, పండిత జనసఖుండు
సంస్కృతాంధ్ర సమాన సాహిత్యవిభవుండు
కవితారసో ల్లాసకాముకుండు

గీ. విజయ విజయబొబ్బిలివీర విక్రమాది
నాటకంబుల సుప్రబం ధములను, శత
కముల, నవలలవ్రాసిన కవివరుండు
కాళికాపురాణగ్రంథ కారకుండు.

నటుఁడు—ఈపలుకులకే పరిషజ్జనమానందించునా? నాటకప్రయోగమున మన నేరుపు, కవికూరుపు, వ్యక్తమగును.

సూత్ర—మంచిది. నీప్రుతప్రయత్నమున నుందుము.

నటుఁడు—నీముఖవిలాసముఁజూచి నాటకము జయప్రదముగ నుండునని నిశ్చయింపవచ్చును.

సూత్ర—చంద్రగుప్తునకు సెకందరుభవిష్యద్వాక్యముఁ జెప్పినట్లు పల్కితివి. నీవాక్య మమోఘమగుఁగాక. (అని పరిషజ్జనముఁ జూచి)

సీ. కతకజక్షోద సం కలితమై స్వచ్ఛమౌ
సలిలముంబోలుసు స్వాంతమునను
కర్ణకఠోరంబు గా నుంతయున్ సతిఁ
గావింపకుండఁగఁ గలవణంచి
కళలచేవికసిల్లు జ్ఞానచంద్రికల న
జ్ఞానతమోవినా శనముఁజేసి
మంచిచెడ్డలనేర్ప రించునిరూఢిచే
హంసలచాతురి ననుకరించి

గీ. అమలభావంబున శరత్తు ననుసరించి
నృహరికృతిరచనాచమ త్కృతికినైన
నాటకముఁ జూడవలయు నా నంద మొంద
వలయు నాంధ్రదేశీయ వి ద్వాంసులార.

నటుఁడు—బావా! బాగుగాఁ జెప్పితివి.

సూత్ర—మనకిఁక విళంబమునకు వేళలేదు. రమ్ము—

(ఇరువురు నిష్క్రమింతురు.)



శ్రీరామచంద్రాయనమః

ప్రతిజ్ఞాచాణక్యము.

ప్రథమాంకము:—ప్రథమదృశ్యము.

స్థానము:—సింధునదతటము. కాలము:—సంధ్య.

(యవనసేనాసన్నివేశసమీపమున, సెకందరు, సెల్యూకసు, నస్తమించుచున్నసూర్యునిఁ జూచుచుఁ బ్రవేశించుచుందురు. హెలేన సెల్యూకసు పార్శ్వమున నిల్చియుండును.)

సెకందరు—నీవనినది నిశ్చయము. ఈదేశము స్వర్గప్రాయముగనున్నది. దినకాలమునందు ప్రచండమార్తాండమండలము గాఢనీలాకాశముఁ గాల్చుచుండును. రాత్రికాలమున సుధాకరుఁడు, స్నిగ్ధజ్యోత్స్నాప్రవాహమున లోకము జలకమాడఁజేయుచుండును. మఱియుఁ దామసీనిశీథములయందు నగణ్యములగు నక్షత్రము లాకసమును కాంతివంతముగఁ జేయుచున్నవి. చూడ సొంపుగనుండునుగదా ? ప్రావృట్కాలమునఁ గృష్ణమేఘమండలము దైత్యసంఘములుంబోలె భీకరగర్జనధ్వనులతో గగనరంగమున నాట్యమాడుచుండును. ఆశ్చర్యమాశ్చర్యము. అభ్రభేదియై ధవళతుషారమౌళియై, హిమాద్రి స్థైర్యముఁ జూపుచున్నది. విశాలములగు నదీనదము లుద్వేగమున నెట్లు బరుగులిడుచున్నవో పరికింపుము—.

సెల్యూ—సత్యము. సత్యము. సార్వభౌమా!

సెకం—చూచితివా? ఒకచోఁ దాళవనములు గర్వించినట్లుఁ దలలెత్తి యెట్లునిల్చియున్నవో? ఒకచాయ, విశాలవటవృక్షములు స్నిగ్ధచ్ఛాయల నలుగడల వ్యాపింపఁజేయుచున్నవి. ఒక క్రేవ మత్తమాతంగములు జంగమపర్వతంబులవలె విడంబించుచు, మందమందగతులఁ బ్రకటించుచున్నవి. ఒకఘోర మహాభుజంగములు హింసాపరుల వక్రగతులఁ జూపుచున్నవి. ఒకతావున నుత్తుంగశృంగకురంగములు మౌగ్ధ్యమును వెల్లడిజేయుచు, నిర్జనవనాంతరమున శూన్యదృష్టులఁ జూచుచున్నవి మఱియు నీఖండమును, సౌమ్యగౌరదీర్ఘకాంతిఁ గల యొకజాతి పరిపాలించుచున్నది. ఈజాతి ముఖమున శైశవసారళ్యము, దేహమున వజ్రశక్తియుఁ, జక్షువుల సూర్యదీప్తియు, వక్షస్స్థలమున నమోఘసాహసము విరాజిల్లుచున్నది. విక్రమాక్రమముచేఁ దమ్ము జయింపఁగలవారిఁగాంచి యానందించుఁగాని, యించుకంతయు ద్వేషింపదు. పౌరవుని నేను బంధించునప్పు డాతని పలుకుల నీవు వినియుండవా?

సెల్యూ—ఆపలుకులెట్టివి సార్వభౌమా?

సెకం—నేనతనిఁజూచి, నావలన నీకుఁ గావలసిన దేమని నేను ప్రశ్నింపగా నాతఁడు:—

చం. గెలుపు తొలంగెనంచు మదిఁ గ్రుంచుఁదనంబిసుమంత లేక, యా
దలఁబయికెత్తి శీర్షికొకఁ దళ్కుగురొత్తఁగఁజూచి పిన్నన
వ్వొలయఁగ క్షత్రియోత్తమునకుఁ దొప్పగు గౌరవమిచ్చుగింతు, నీ
వలన లభించుఁగాకయుఁ బ్రశస్త విముగ్ధ గభీరధోరణిన్.

నేనీవాక్యమునకుఁ జమత్కృతుఁడనై "యీజాతియంతయు నిట్టిభావముఁ గలిగియుండు"నని మనంబునందలంచి తత్క్షణమే పౌరవున కాతనిరాజ్యమొసంగితిని.

సెల్యూ—ఉదారభావులకిది వింతగాదు.

సెకం—ఆతనిఁ జూచినంత నపూర్వమగు నుల్లాసము నాకుదయించెను. సామ్రాజ్యము స్థాపించు కోరికతో నే నీఖండమునకురా లేదు. దిగ్విజయకీర్తి స్తంభము జగతి నెలకొల్పనే తెంచితిని.

సెల్యూ—సార్వభౌమా! అట్లయిన దిగ్విజయము సంపూర్తిఁ జేయకుండఁ బోనుద్యమింపనేల?

సెకం—నాయాశయమమోఘముఁ జేయుటకు నూతనసైన్యము గావలసియున్నది. సేనాధిపతీ! ఎంతటి యాశ్చర్యము. మాసదను రాజ్యమునుండి వచ్చునపుడు మదీయసేనాపదాఘాతములకుఁ దృణములంబోలి మార్గమునంగల జనపదంబు లణఁగినవిగదా? ఝంఝామారుతముఁబోలు చమూసమూహముచే, నేను శత్రుసేనాసంఘమును ధూమరాశిం జేసితిఁగదా? ఆసియాఖండార్ధభాగము, మాసదను సామ్రాజ్యవిజయవాహినీవీరపదభరమునకుఁ గంపింపదా? నియతివలె దుర్వారమై, హత్యవలె కరాళమై, దుర్భిక్షమువలె నిష్ఠురమై, వరాక్రమించు మదీయప్రతాపము, శత్రురాజ హృదయ రక్తసిక్తమగు విజయశకటము నధిరోహించి యాసియాఖండార్ధభాగోపరివక్షస్స్థలమునుండి దాడివెడలెంగదా? అయిననేమి? అణగిడినయంతఁ బిడుగు వడినవడువున, బ్రారంభముననే, శతద్రునదీతీరమున, నీమహావీరునిచే నాప్రతాపఖడ్గము మొద్దువోయెంగదా? అదియట్లుండె; తక్షశిలానగరమునంగల యంభీభూపాలునియెడ, సంశయాత్ముండనై యర్థరాత్రిమున నేఁ గావించిన, ఘోరకార్యమునకు, నామనంబెంతయుఁ బరితపించుచున్నది. అనంతరము, తన్నగరమును విడనాడి, మల్లులతోఁ బోరాడి

జీవచ్ఛవంబనై, బ్రదికివచ్చితి. నీవెఱుంగవా? మీఁదుమిక్కిలి మనసే
నాసమూహము విరక్తిఁజెందె, హిందూదేశమనిన భయమొందుచు
న్నది—నాయాజ్ఞ ధిక్కరించినది. ఇంతియకాక, మగధరాజ్యము మి
క్కిలి బలవంతమైనదని తెలియవచ్చినది.

(అనంతరము, చంద్రగుప్తుసతో నాంటియోకస్. ప్రవేశించును.)

సెకం—ఆంటియోకస్! విశేషమేమి? (చంద్రగుప్తునిఁజూచి) ఈతఁడెవఁడు?

ఆంటి—ఇతఁడొక చారుఁడని తలంచెదను.

సెకం—చారుఁడా? సమాచారమేమి?

ఆంటి—ఇతఁడు మన శిబిరపార్శ్వమునఁ గూర్చుండి, సుమ్ము తాళపత్రమున నేమియో వ్రాయుచుండఁ జూచితిని, నేనుసమీపించి పరిశోధించితిఁగాని నాకేమియుఁ దెలియకుండెను. అందుచే సార్వభౌముని సన్నిధానమున కీతనిఁ దెచ్చితిని.

సెకం—యువకా! నీవు వ్రాయుచున్న యంశమేమి? సత్యముఁ జెప్పవలెను.

చంద్ర—సత్యమునే పలికెద. రాజాధిరాజా! భరతఖండము సత్యదేవతకుఁ బుట్టినిల్లు.

సెకం.—(సెల్యూకసుఁజూచి, యనంతరము చంద్రగుప్తునితో) మంచిది. నీవువ్రాసినయంశముఁ దెలియఁజేసి, నీదేశగౌరవము నిలుపుకొనుము.

చంద్ర.—విశేషమేమియు లేదు. నేను సార్వభౌమునిశిక్షయు వ్యూహములఁ బన్నువిధానము, యుద్ధసన్నాహ ప్రక్రియ, రణయాత్రామార్గము, మానసకాలమునుండియు గమనించుచుంటి.

సెకం—ఎవనిశిక్షచే నేర్చుకొనుచుంటివి?

చంద్ర—(సెల్యూకసుఁజూపుచు) ఈసేనాధిపతివలన,

సెకం—సెల్యూకస్! ఇదిసత్యమా?

సెల్యూ—సత్యము సార్వభౌమా!

సెకం—(చంద్రగుప్తునితో) అనంతరము?

చంద్ర—సార్వభౌముని సేనాసమూహ మీస్థలమునుండి మగిడిపోవుననివిని, నే నేర్చిన విషయమంతయు నీపత్రమున వ్రాయుచుంటిని.

సెకం—వ్రాయుటలో నీయభిప్రాయ మేమి?

చంద్ర—సెకందరు చక్రవర్తితోఁ బోరాడుతలంపునఁ గాదు.

సెకం—అట్లయిన?

చంద్ర—సార్వభౌమా! నేను మగధదేశరాజ పుత్త్రుఁడను; చంద్రగుప్త నామధేయుఁడను. మదీయజనకుఁడు మహాపద్మనందుఁడు. నాతమ్ముఁడగు నందుఁడు సింహాసనమాక్రమించి నన్ను వెడలించెను. ప్రతిక్రియకుఁ బ్రయత్నించుచుంటిని.

సెకం—మంచిది. అనంతరము?

చంద్ర—సార్వభౌముని యద్భుతవిజయవార్త నాపీనులఁబడెను. మఱియు నాసియాఖండార్ధభాగ మతనిచమూసమూహముచే విచలితమయ్యెననియు, నదనదీపర్వతంబుల నతిక్రమించి యతని పరాక్రమము వ్యాపించెననియు, నార్యకులరవియగు పౌరవుని జయించెననియు వింటిని. మహావీరశిఖామణియగు, పౌరవుని జయింపఁజాలిన, యద్భుతపరాక్రమక్రమము నెఱుంగఁగోరి, యీసేనాధిపతివలన రణశిక్షాప్రక్రియ నభ్యసించుచుంటిని. అపహృతమైన నారాజ్యము నుద్ధరింపవలయుననియే నాముఖ్యాభిప్రాయము.

సెకం—(సెల్యూకసుఁ జూచును.)

సెల్యూ—నేనిట్లెఱుంగను. యువకుని యాకృతియు వ్యాఘ్రరణశి

యు నాకు సంతసము గొలిపెను. నేనెఱింగిన యంశములఁ దెలియజేసితి. విశ్వాసఘాతుకుఁడగునని యెఱుంగను.

ఆంటి—(కఠినముగ) విశ్వాసఘాతుకుఁడెవఁడు?

సెల్యూ—ఈయువకుఁడు.

ఆంటి—అసత్యము. నిశ్చయముగ నీవే విశ్వాసఘాతుకుఁడవు

సెల్యూ—ఆంటియోకస్! నాప్రియము నీవు విచారింపకుఁడినను, నాపదవినైన నెఱుంగుదువా?

ఆంటి—ఎఱుంగ కేమి? నీవు సేనాధిపతివయ్యు సార్వభౌముని విశ్వాసమునకు భంగము గల్పించితివి.

సెల్యూ—ఆంటియోకస్! (కోపముతో ఖడ్గమొఱనుండి పైకొనును.)

ఆంటి—(చేనున్న ఖడ్గము సెల్యూకసుశిరమును లక్ష్యించివిసరును.)

చంద్ర—(తనఖడ్గముతో, నాఖడ్గమును నివారించును.)

ఆంటి—(చంద్రగుప్తునిపైఁ బడఁబోవును.)

సెకం—ఆంటియోకస్! తాళుము. తాళుము.

ఆంటి—(లజ్జచేఁదలవంచుకొనును.)

సెకం—ఈయౌద్ధత్యమునకు నీవు, సామ్రాజ్యమునుండి వెడలింపఁబడితివి. సామాన్యసైనికున కింతటి యౌద్ధత్యమా? ఆశ్చర్యమున మ్రానుపడి నీసాహసకృత్యమును జూచుచుంటిని. నీవింతటి మూర్ఖుఁడవని కలనైన భావించియుండను. శీఘ్రముగ నీదేశమునుండి వెడలుము.

ఆంటి—(లజ్జించుచు నిష్క్రమించును.)

సెకం.—సెల్యూకస్! నీయందు దోషమంత లేదు. భావికాలము నించుక విచారింపుము. సామ్రాజ్యాధిపతి నేత్రము లరుణితము లగునట్లొనర్చుట నినుఁబోలు సేనాధిపతికి క్షేమంకరమా? (చంద్రగుప్తునిఁజూచి) యువకా!

చంద్ర—సార్వభౌమా !

సెకం—నిన్నేలబంధింపరాదు?

చంద్ర—నేఁజేసిన యపరాధ మెట్టిది?

సెకం—నాసేనాసన్నివేశమున గుప్తచరుఁడవై ప్రవేశింప వచ్చునా?

చంద్ర—ఇదియా యపరాధము. సెకందరు వీరవరుఁడని భావించితిని. ఇప్పుడతఁడు భీరువని గ్రహించితిని. కృపాహీనుఁడై, నిరాశ్రయుఁడై, శిష్యుఁడై, వచ్చిన హైందవరాజపుత్త్రునిఁగాంచి యిట్లు భీతిల్లుటచే, సెకందరుచక్రవర్తి నైజము వెల్లడియైనదని తలంచెదను.

సెకం—సెల్యూకస్ ! ఇతనిబంధింపుము.

చంద్ర—సార్వభౌమా ! నన్ను వధింపకుండ బంధింపఁజాలవు.

(ఒఱనున్న ఖడ్గముఁ జేఁబూని)

ఉ. కేలఁగృపాణముండ, పరికింపఁగరాని ప్రతాపముండ, నా
నాళములన్ మహోకమల కందునిరక్తము పాఱుచుండ, భూ
పాలకులన్ జయింపఁగల బాహువులుండఁగ, నన్ జయింపఁగాఁ
జాలవు ! నన్నుఁజంపిచెఱ సాలకుఁబంపుము మ్లేచ్ఛనాయకా.

సెకం—(ఉల్లాసమున) ఏమిసాహసము !! ఎంతటిధైర్యము !! ...రశిఖామ. ! వెడలుము. బంధింపఁదగవు. నిన్నుఁ బరీక్షింపనిట్లు పల్కితిని. నిర్భయముగ నీరాజ్యమున కేగుము.

చంద్ర—సార్వభౌమా ! నేను నీసాయము నపేక్షించి వచ్చినవాఁడను.

సెకం—మంచిది-మగధరాజ్యసేనాబల మేపాటిది?

చంద్ర—సార్వభౌమా ! వినినంతమాత్రమున భీతిల్లెదవేమో? ...నుబది వేల గుఱ్ఱములు, రెండులక్షలకు మించిన కాల్బలము, నెనుబది వేలరథములు, నాలువేలకు హెచ్చిన యేనుఁగులు, గలవని వేగులు

గుదును. మఱియు మూాలబలమెంత యున్నదో నిర్ణయించి చెప్పఁ జాలను.

సెకం—(తనలో) అబ్బా! వినినంతమాత్రమున నాహృదయ మువ్రీలుచుండ నీకనాసైన్యము, భయమునఁగంపించిన నాశ్చర్యమే మున్నది—(చంద్రగుప్తునితో) యువకా! నాభవిష్యద్వాక్యము విని సంతసింపుము. నీరాజ్యముసుద్ధరింపఁగలశక్తి నీకున్నది-దుర్జయపరాక్రమంబున దిగ్విజయ మొందుదువు. నీదేశమున కలంకారభూతుఁడవు. వెడలుము—వెడలుము. సంతసించితిని. (సెల్యూకస్‌తో సెకందరు నిష్క్రమించును)

చంద్ర—(తనలో) తుదకు గొప్పసాయములభించినది—ఊఁ— ఒకసిసాయముతో నేమిపని—దైవమనుకూలముగనున్నఁజాలదా?

(చంద్రగుప్తుఁడు నిష్క్రమించును.)

ద్వితీయదృశ్యము:—శ్మశానప్రాంతము.

కాలము:—ప్రత్యూషము. ఏకాకియైచాణక్యుఁడు ప్రవేశించును.

చాణ—ఔరా! ఈశ్మశానవాటికను దహింపఁబడుచున్న శవముల దుర్గంధము, పవనుని నిశ్వాసమును సైతము నరికట్టుచున్నది. శునకముల భం భం స్వనములచే ప్రకృతి, నిశ్శబ్దమునుండి మేలుకొను చున్నది. ఈప్రాతఃకాలదేవి శరీరము వ్రణాంకిత మైనట్లున్నది. ఓసుందరీ! భీభత్సతా! నీసౌందర్యము ప్రశంసనీయము. సుందరి! నీభీభత్సతాసుందరప్రవాహమున జలకమాడఁదలంచియే ప్రతిదినము ప్రాతఃకాలమునకు, నాగ్రామమునుండి యిచ్చటికే తెంచుచుంటిని. నీయందనేకాంశముల నభ్యసించితిని. నీవు నాకుఁ బ్రియసివైతివి. నీమైత్రివలన సంసారమేవగించితిని. ప్రమను నశింపఁజేసితిని. ఈశ్వరునకనిష్టమగు నత్యాచారమునఁ బ్రవర్తింపఁదలంచితిని. ఓసుందరీ! సంసారమునకు మిక్కిలి దవ్వుగనుండు మఱియొండుతావునకు నన్నుఁగొనిపొమ్ము. నర

కమైన నంగీకరించెదను. సంసారముకంటె మృత్యువైన నాకు మేలుగ నుండు. (అనియాలోచించుచు నిటునటు తిరుగుచుండును. అంత నించుకదూరమున నిరువురు మాటలాడుకొనుచుఁ బ్రవేశింతురు.)

ప్రథ—కాత్యాయనుఁడు తిరుగ నూతనమంత్రియయ్యెఁగదా?

రెండ—కాత్యాయనుఁడెవఁడు. అతనిపేరు శాకతాళుఁడని విని యుందునే?

ప్రథ—అట్లుకాదు. వానిపేరు కాత్యాయనుఁడే. అయిననేమి శాకము, తాళము రెండుఁదినుబడివస్తువులే—అదియట్లుండ—నేను భావించినదియేమనఁగా.

రెండవ—ఏమి? ఏమీ?

ప్రథ—మహారాజతనిఁ గారాగారమునుండి తుదకు విముక్తునిఁ జేసెను. ఇది యాశ్చర్యకరమైనవిషయము. మఱియు నాతనినే మంత్రిగనియోగించెను. ఆతనికొడుకుల నేద్వురఁజంపి తుదకతఁ—

రెండ—రాజులకిట్టికార్యములు క్రీడ వినోదములు.

చాణ—(విని) "విశ్వాసోనైవకర్తవ్యః స్త్రీషు రాజకులేషు చ"

ప్రథ—ఎవఁడీతఁడు.

రెండ—చాణక్యుఁడు—బ్రాహ్మణుఁడు.

ప్రథ—మనుష్యుఁడగునా?

రెండ—అట్లే వినియుంటిఁగాని నాకట్టి విశ్వాసము లేదు.

ప్రథ—మనమీస్థలమున నుండఁజాలము రమ్ము.

రెండ—ఈ బ్రాహ్మణునిఁ జూచినంత నాశరీరము కంపించుచున్నది.

(ఇరువురు నిష్క్రమింతురు.)

చాణ—నీచులకీనాఁటికి ద్వేషముగలిగినది. బ్రాహ్మణునిఁజూచినప్పుడు శుభపరిణామమునకైన వారికి హస్తములు లేవు. నానీడ

మైన లోకమునుండుఁ గాక. నానిశ్వాసమున విషజ్వాలయున్నది. నేను దుర్భిక్షకుఁడను. మూర్తీభవించినమసూచివ్యాధిని, నేఁజచ్చియు జీవించియేయుందును.

(కాత్యాయనుఁడు ప్రవేశించును)

చాణ—హే......హే......హే...... ఈనిస్సహాయదరిద్రబ్రాహ్మణుని పాదమున, నీచకుశాంకురము సహితము గ్రుచ్చుకొనియుఁ దలచూపుచున్నది. ఈకుశాంకురము నిర్మూలమగుంగాక. (అని కుశాంకురముఁ బెల్లగించి రాతిపైఁ నఱుగఁదీయును,) ఆఁ, ఇప్పటికి నీ గర్వ మణంగినదా? ఈబ్రాహ్మణుని పాదమునఁ జొచ్చియుఁ దలచూపెదవా!

కాత్యా—(సమీపించి) నమస్కారము.

చాణ—ఎవఁడవురా నీవు ?

కాత్యా—నందమహారాజుగారి మంత్రిని కాత్యాయనుఁడను.

చాణ—నందుఁడా? అతఁడు మహారాజుగారా? నీవాతనిమంత్రివా? కాత్యాయనుఁడవా? ఊఁ...ఊఁ...దూరముగనుండుము.

కాత్యా—అట్లనఁదగదు. నేఁజేసిన యపరాధమెట్టిది?

చాణ—నీయందపరాధమేమియు లేదు. మీమహారాజుగారి యపరాధమేమియు లేదు, ఈశ్వరునియపరాధమేమియు లేదు. అపరాధమంతయు నాయందేయున్నది. నాబ్రహ్మత్వమునకుఁ లోపముండుటయే నాయపరాధమునకుఁ గారణము. ఈశ్వరుఁడుఁట. ఎవఁడో యున్నవాఁడట. వాఁడు నాగృహమును శూన్యముం జేసి నాగృహలక్ష్మిని బలాత్కారమున నపహరించుటయు నాయపరాధము. చోరులు నాప్రియకన్యకను దొంగిలించుటయు నాయపరాధము. ఈనాటికీ దరిద్రబ్రాహ్మణుని పాదమునందీ తుచ్ఛకుశగుచ్ఛము

గుర్తిచ్చుకొని తలచూపుచుండుటయు నాయపరాధము. (కుశాంకురముజూచి) ఎట్లుంటివి? ఈపై నెప్పుడైన నన్ను బాధించెదవా?

కాత్యా—చాణక్యా! కార్యార్థినై యీదినము నీకడకు వచ్చితిని.

చాణ—మంత్రిమహాశయా! ఏలరావలెను? నాకేమున్నది. ఈయగ్నికుండమున్నది. మఱియు నీకుటీరముమాత్రమున్నది. కావలసిన, నీకుటీరమును దహింపఁజేయుము. పూర్వకాలబ్రాహ్మణ ప్రతాపమిప్పుడున్న—

కాత్యా—బ్రాహ్మణప్రతాపము లేకున్నదా? పాణిని చెప్పుచుండిన దేమనగా?

చాణ—(స్వగతము) అయ్యది స్వకీయదోషము; జగతియందు గల సమస్తవిద్యను, యశమును, తపమును తనస్వాధీనముఁ జేసికొన సాధ్యమగునా? శరీరమునకాహారము లేకున్న మస్తిష్కమభివృద్ధిఁబొందునా? తుదకు పతనము సంప్రాప్తమగును. సుందరీ! నీవుచెప్పితివిగదా! సహింపవచ్చునా? మఱియు నధఃపతనమేల ప్రాప్తించరాదు?

కాత్యా:—మీరు మౌనము వంహించిరేల? నేనవనిఁగోలుబలుకుచుంటినో యోటుంగరా?

చాణ॥ ఆఁ.......... అధఃపతనము. అధఃపతనము............ ఎంతటిది? ఒక్కుమ్మడి పర్వతశిఖరమునుండి గభీరగహ్వరమునకు...... నేటికి బ్రాహ్మణుఁడు............ఆగహ్వరమునుండి, యంధకార బంధురమైన గర్తమునకు, నచటినుండి మఱియొండు నంధకారగహ్వరమునకుఁబోయి పతనశీలుఁడయి తలవంచుకొనియున్నవాఁడు. అన్యపరిత్యక్తతండులకణముల నాయత్తముఁ జేసికొని జీవించుచున్నవాఁడు. సిగ్గయిన లేకున్నది. ఒకప్పుడైనను నిజన్నిదంబులఁగాంచి, దేవేంద్రుఁడైనా వలెను

నుండిదిగి మన్నించెనో, ఎవనిపదాఘాతచిహ్న మాదినారాయణుని వ క్షోభాగము నలంకరించెనో. యట్టిబ్రాహ్మణుఁడు నేఁడు నామమాత్రము నకు జన్నిదంబులఁదాల్చి, భిక్షకొఱకుఁ బదుపుర వేఁడుకొనుచున్నవాఁ డు. ఆహా! ఔరా! కాలమహిమ!! ఇంతకంటె హెచ్చుగ నధఃపతన ముండునా?

కాత్యా—తిరుగ బ్రాహ్మణ్యము తేజోవంతమగునేమో?

చాణ—అసంభవము. వారిక్షమ నశించినది.

కాత్యా—ఏమి? ఇప్పటికైన, మంత్రిగనుండువాఁడు బ్రాహ్మ ణుఁడేగదా? పురోహితకర్మలకు బ్రాహ్మణుఁడే నియోగింపఁబడుచు న్నవాఁడు. విదూషకుఁడుసహితము బ్రాహ్మణుఁడే. విధ్యుక్తకర్మవి ధానమున బ్రాహ్మణుఁడగ్రగామియైయున్నవాఁడు. ఈగౌరవజాతి యిప్పటికైన స్వర్ణసూత్రముఁబోలి సమస్తసమాజముల నలంకరించు చున్నది.

చాణ—బ్రాహ్మణ్యమునకు నిశీథము సమీపించినది. అటు చూడుము.

కాత్యా—బ్రాహ్మణుఁడు నిజప్రభుత్వమనుభవించుచున్నవాఁ డు. తిరుగ తనజాతి నుద్ధరింపఁగలఁడు. నేనట్టియభిప్రాయముననే నిన్ను సమీపించితిని.

చాణ—ఏయభిప్రాయమున?

కాత్యా—మిమ్ము మహారాజుగారి మాతామహుని శ్రాద్ధము నకుఁ బౌరోహిత్యము నిర్వర్తింప—

చాణ—మంత్రిమహాశయా! దౌర్భాగ్యకుక్షింభరబ్రాహ్మ ణుఁడను. నాకు భక్షింప నన్నము, ధరింప వస్త్రము లేకుండుఁగాక. రాజపౌరోహిత్యమునకుమాత్రము రాఁజాలను. ఇఁకపై నీలోకమున, నీజన్మమున, నీబ్రాహ్మణుఁడట్టి కార్యముఁ జేయఁజాలఁడు, క్షాత్రదాస్య మనిన నేవగించెదను.

కాత్యా—బ్రాహ్మణా! వినుము.

చాణ—వినఁజాలను. ఇది యేమి? అత్యాచారము! నాయింట నగ్నికుండము సమీపమునఁ గూర్చుండి దుఃఖించెదఁగాని యట్టికార్యమున కొడంబడఁజాలను; రాఁజాలను.

సీ. వనభూమిరుహ దత్త । పరిపక్వఫలముల
భక్షించి స్వేచ్ఛగా । బ్రదుకవచ్చుఁ
బ్రకృతికాంతాదయా । రసముబోలిననదీ
వాఃపూరముంగ్రోలి । బ్రదుకవచ్చు
మానావనార్థంబు । చీనాంశుకము లేల?
వల్కలంబులఁగట్టి । బ్రదుకవచ్చుఁ
దతహంసతూలికా । తల్పంబులవి యేల?
మ్రాకునీడఁబరుండి । బ్రతుకవచ్చు

గీ. బ్రదుకు లేకుండినన్ జావ । వచ్చుఁగాక
దుర్మదాచ్ఛాదితాత్ములై । దుష్టులగుచు
నఖిలజనులజీవనముల । నపహరించు
ప్రభుదురాత్ముల సేవించి । బ్రతుకఁదగునె?

కాత్యా—పురుషుని యాక్రందనమునఁ శోభయావంతయు లేదు.

చాణ—లేకుండుఁగాక. (ఇంచుక యాలోచించి) మంత్రి మహాశయా! నేనేమి చేయఁగలను! భాగ్యవిపర్యయము సంభవించునపు డేమి చేయవచ్చును! ఇంతియేగాక, నాకన్యాపహారణమున నామేరుదండము భగ్నమైనది.

కాత్యా—(స్వగతము) ఈతనికీపాటియైనఁ గోమల ప్రవృత్తి యున్నదా?

చాణ—రాత్రికాలమున నేను కార్యాంతరమున, నొక స్థలమునకేగి వచ్చునప్పటికి నింట నాభృత్యుండు మైమఱచి భూమిపైఁబడి

యుండెను. నాకు మూరికళయ్యూపైఁ గానరాకుండెను. వెంటనే నాశరీర మున రక్తము ప్రజ్వలించెను. నేత్రముల నంధకారమావరించెను. తప్తబాష్పములు జలజలమని రాలెను. అనంతరము కృత్తునిఁబోలి తల్లీ! తల్లీ! యని యేడ్చుచు మార్గమునఁ బడుచు లేచుచుఁ బహువిధములఁ బలవించితిని. సమీపవనాంతరమునఁ బక్షుల కలకలధ్వనిమాత్రము వినఁబడుచుం డెను. నదీతీరమునకేగి తల్లీ! తల్లీ! యని యఱచుచు నదీజలములఁ బడితిని. ఆయంధకారమునఁ గూలంకషముగఁ బ్రవహించుచున్న న దీధ్వనిలో "గతించె, గతించె" నని మాత్రము నాచెవులఁబడెను. భూమిపైఁబడి మూర్ఛిల్లితిని.

కాత్యా—మీరు మనీషావంతులు. కేవల మధీరు లగుట భావ్యమా?

చాణ— అధీరుఁడనా? భోరుమని యేడ్చుచుంటినా? అవును. అవును. నాయశ్రుజలముచేఁ బృథ్వియంతయుఁ దరంగితమయ్యెను. ఆ యశ్రుజలము నిమిషమాత్రమున నింకెను. మఱియు నాలో నశ్రుజల మధికముగఁ బూర్ణించినట్లూహించెదను. ఇంతియేగాక నాబుద్ధి యవి చారమునకు నత్యాచారమునకు, నాస్తిక్యమునకుఁ బరిణమించు చున్నది.

కాత్యా—క్రమక్రమముగ సర్వము మార్పుఁజెందును. ఆకసంబున వ్యాపించిన మేఘ మెంతకాలముండును. ఏకాకివై వ్యర్థముగ విచారింపకుండ నూతనోద్యమమునకుఁ బ్రయత్నింపఁదగును. కర్మప్రవాహమున నీఁదులాడవలెను. కర్మమయమగు సంసారము నిర్వర్తింప వలెను.

చాణ—అట్లాచరింపవలసి యున్నదా?

కాత్యా—సుఖదుఃఖములు మానవజీవనములందు స్వాభావికములు. ఆలోకాంధకారములు కాలవికాసములు. మీరు దుఃఖమధి

కముగఁ బొందియుండవచ్చును. నేనాదుఃఖమెఱుంగఁజాలకుండ వచ్చును. నందమహారాజు నాజ్ఞాశృంఖలమునకు బద్ధుండనై, కారాగృహంబునఁ గొడుకులేడ్వురతో నివసించి, తుదకు, రాజాజ్ఞచేఁ గుమారులెల్లఱుఁ జంపఁబడుచుండఁ జూచియుఁ జావలేక, దుఃఖమంతయు దిగమ్రింగి యిట్లు, జీవచ్ఛవంబుఁ బోలి జీవించు చుంటిని.

చాణ——నీవాతని మంత్రివిగదా?

కాత్యా——అవును. మహానుభావా! ప్రతిక్రియ నిర్వర్తింపఁదలంచియే తిరుగ వానికొలువంగీకరించితిని. అంగీకరింపకున్న నిరాహారముచేఁ జావవలెఁగదా? చాణక్యమహాశయుని తోడ్పాటు నాకుఁ గావలసియున్నది.

చాణ——క్షత్రియాధముఁడు తన యత్యాచారమును బ్రాహ్మణునిపైఁ బ్రయోగించెనేమి? ఓసుందరీ! కుటిలా! నీవు మనోహరతీవ్రదృష్టి నాపై నిగిడించుచుంటివా? నియాజ్ఞకు బద్ధుండను.

కాత్యా——బ్రాహ్మణుని లుప్తతేజము తిరుగ రేకెత్తుఁగాక. నేనిప్పుడు నందుని మంత్రిని. నీవు సహితము పురోహితుఁడవు గమ్ము. ఈబ్రాహ్మణులిరువురు నేకీభవించి క్షత్రియాధముని శిక్షింపక తప్పదు. భరతఖండ మెంతకాల మీలోకంబున వెలయుచుండునో, యంతకాలము బ్రాహ్మణప్రతాపము విజయధ్వజముఁ బోలి చెలంగుఁగాక. సోదరా! రమ్ము. నన్నాదరింపుము.

చాణ——(ఇంచుక యాలోచించి) మంచిది; నేనిరాజపౌరోహిత్యమున కంగీకరించితిని. స్వీకరించితిని. నేను సర్వమెఱుంగుదు. విశ్వసింపఁదగని బౌద్ధయుగమును నశింపఁజేసెదంగాక! బ్రాహ్మణునకు సంభవించు దారుణమును, నధర్మమును, మొదలంటఁ బెల్లగించెదను. ఈయడవియందుండనేల? బ్రాహ్మణ్య మెచటనున్నదో పరిశోధించెద. బ్రాహ్మణ్యమును రక్షింపక తప్పదు. బ్రాహ్మణప్రళయమునకుఁ బూర్వ

మీ కలియుగంబును, బ్రాహ్మణ్యము, ద్వాదశ మార్తాండతేజోవంత మై దహింపఁజేయుఁగాక. నేను వచ్చెదను.

చ. హరిహృదయంబుఁ దన్ని నిట ♦ లాక్షునునోతిశయాంబణాచి భీ
కరముగ క్షాత్రవంశకుజ ♦ కాండకఠోరకుఠారమైధరా
మరులకుగౌరవంబొసఁగి ♦ మాన్యులకుర్వి భువిఁగల్పభూజమై
పరమపవిత్రమై యొసఁగు ♦ బ్రాహ్మణతేజము సంస్మరించెదన్.

కాత్యాయనా! నాకుమార్గదర్శకుఁడవు గమ్ము రమ్ము.

(ఇరువురు నిష్క్రమింతురు.)

తృతీయదృశ్యము. మహానందుని ప్రమదోద్యానము.

కాలము:—రాత్రి

(ప్రవే)—మహారాజనందుఁడు, పరిషద్గణము, సానులు.

సానులు—(నృత్యగీతముల నభినయింతురు.)

ప్రథము—ఇఁక యీ యాటపాట చాలించండే; జావళీలు పాడండి.

ద్వితీ—అవునురా! జావళీలు సరస్వతికి బావళీలురా.

తృతీ—"జాణా తనపు మాటాలింకా" జావళీపాడండి.

సానులు—జాణా తనపు మాటాలింక చాలు నిల్పారా సామి చాలు నిల్పారా" అని పాడుచు నాడుచు నభినయింతురు.)

ద్వితీ—ఛీ! ఛీ! ఇదేమి పాటే! గమ్మత్తు లేమీ లేవు.

ప్రథము—సానమ్మ! నువ్వు చక్కనిదానివేమో, చంద్రుని వెక్కిరించూ

తృతీ—నెత్తికి మత్తు బాగా ఎక్కిందిరా!

ద్వితీ—నాముఖంచూచి వెక్కిరించమను. చంద్రుని వెక్కిరించినట్లే.

నందు—(అట్టహాసముఁ జేయును.)

తృతీ—(ద్వితీయునిఁజూచి) ఒరే! నీబట్టకు పసుపెక్కడిదిరా!

ద్వితీ—ఊరుకో సంధ్యావందనములో నేమన్నాడో యెఱుగుదువా! ఏరాత్రి చేసిన పాపం, ఆరాత్రే విడిచిపెట్ట మన్నాడు. ఇప్పుడా వూసెందుకు ఊరుకోరా!

నందు—(నవ్వుచుండును.)

ప్రథము—సానిగారూ! అభినయంపట్టగలవేమో, నాముక్కుమీఁద అభినయంపట్టూ. (అని అట్టహాసముఁ జేయును.)

ద్వితీ—సానీ! నీకు మగఁడున్నాఁడూ?

సాని—లేకేమండి—(తని యొక్క బంగారు నాణెముం జూపును.)

తృతీ——పద్యాలు చదవండే.—

ద్వితీ—పద్యాలు నాకు బోధపడవు—

తృతీ—అయితే హిందూస్థానీగుమికీలు పాడండే; పాడండి.

ద్వితీ—గుమికీలేమిటిరా ? టుమిరీలు టుమిరీలు.

సానులు—ఓలమ్మో! గుమికీలూ?

ప్రథ—టుమిరీలు పూరీలు ఉంచండిరా—ఔనే! ఈమధ్య మీపంతులు దెబ్బలుతిన్నాఁడఁట,

సాని—అవునండి. సాదారణంగా నేను వారింటికే ఎల్తూంటాను. ఒకమారు వారే మాయింటికొచ్చారండి—అపుడింట్లో సరసులకీ ఊరికి పెద్దజట్టీ పుట్టిన మాట నిజమండి.

ప్రథ—(తృతీయునితో) నువ్వుకూడా అందులో నున్నట్లుంది.

ద్వితీ—సందేహమేమే? సాంతిలేని కషాయమూ ?

నందు—మీకు "సరిగమపదనిసలు" వచ్చునా ?

సానులు—చిత్తం మహాప్రభూ! అన్నీ కంఠతావచ్చును.

నందు—రాగా లెన్ని కంఠదావచ్చును.

సానులు—(ఒకరి ముఖ మొకరు చూచుచు నవ్వుచుందురు.)

ప్రథ—మాకు కొన్ని రాగాలు చెప్తారూ? రాసుకొని కంఠ దా పెడ్తాము.

తృతీ—వెర్రి వెంగళప్పా! నోరు మూయి.

ప్రథ—సాసీ! కాఫీలో హిందూస్థానిపూరీ మిళాయించి ఒక టుమిరీ వదులూ!

ద్వితీ—అహాహా! ధన్యాసి, ధన్యాసి—

తృతీ—ఖరహరప్రియ వసుతే.

ప్రథ—ఖరహరప్రియయంటే ?

ద్వితీ—ఖరమనగా గాడ్దె; హరమనగా దానిని చంపుటయందు ప్రియయనగా ఇష్టముగలది అనగా, ఆరాగము పాడినట్లయితే, గాడిద సహితం, విని, సహించలేక చచ్చిపోతుంది. మనవారు పెట్టిన పేర్లలో తక్కువ అర్థంవుంటుంది ?

ప్రథ—అవును. అవును. గాడిద కూడా "సంగీతానికి నేను. చక్కదానికి మాఅప్పవుంటే" అందట—

ద్వితీ—తప్పు. తప్పు. "సంగీతానికి నేను. చక్కదనానికి సాని."

తృతీ—అందులో "అప్ప" అని చేర్చేవు కావూ బావా!

ద్వితీ—ఛీ! నోరుమూయి—

ప్రథ—ఇది రాజసభ అనుకున్నారా! మీయిల్లనుకొన్నారా ?

(అంత చాణక్యుఁడు ప్రవేశించును.)

చాణ—మహారాజా!

ప్రథ—ఎవఁడితఁడు ?

ద్వితీ—నీనా కాసమునుండి దిగివచ్చిన చంద్రుఁడవేనా ?

తృతీ—నాట్యమాడఁగలవా ?

నందు—నీవెవఁడవు ?

చాణ—నేనా?—ఎవఁడనా ! ఊఁహూఁ—బ్రాహ్మణుఁడను.

ప్రథమ—ఇక్కడ నీకేమీ లభింపదు. వెళ్ళవయ్యా !

ద్వితీ—స్త్రీలు, గోవులు, బ్రాహ్మణులు, నుండఁదగిన స్థలము కాదిది.

తృతీ—నిష్క్రమజాంతి.

నందు—ఎందుకీ రాక.

చాణ—అజ్ఞానాంధకారమణాచి, జ్ఞానచంద్రికల వెదఁజల్లుటకు మహారాజా ! బహుభాషలేల ? నీమాతామహునిశ్రాద్ధమునకుఁ బౌరోహిత్యము నిర్వర్తింపవచ్చితిని.

నందు—నిన్నెవ్వఁడాహ్వానించెను?

చాణ—మంత్రి.

నందు—మంత్రియాహ్వానించెనా ? అతనికడకేగుము.

చాణ—సరియే. అది యట్లుండ, నీమఱందినన్నవమానించెను.

ప్రథ—అవును అతఁడవమానింపకేమి ?

ద్వితీ—మహారాజుగారి మఱంది యవమానించినఁ దప్పేమి ?

తృతీ—అతఁడేమ హత్యలఁజేయుట కధికారమున్నది. చావకుండ బ్రదికినందుకు సంతోషింపరాదా ?

చాణ—ఛీ ! తుచ్ఛులారా! నాలుకలఁ దుంచుకొనుఁడు.

నందు—నిన్నవమానించినయంతమాత్రమున నీకు వచ్చిన నష్టమేమి ? అతఁడు మహారాజుగారి మఱందియని యెఱుంగవా ?

(అంత వాచాలుఁడు ప్రవేశించును.)

వాచా—(చాణక్యునితో) నన్ను నీవు సామాన్యునిగ నెంచితివేమో ? మహారాజుగారి భార్య సహోదరుఁడను. మరియు మహా

రాజుగారి తండ్రి, శ్రీ శ్రీ శ్రీ మాతండ్రిగారికి మఱందియగుదురు. అనఁగా, వియ్యంకులు. మహారాజుగారి కుమారులనగా నాసోదరీ కుమారులు. నాభాగినేయులనగా నాకు మేనల్లుండ్రగుదురు. నేను సామాన్యుఁడనా? భగినీభాగ్య విభవుఁడనని యెఱుఁగవా? నేనవమానించినఁ జాలునని, యెందఱో చూచుచుందురు వైదిక జనుఁడా ?

నందు——(చాణక్యునిఁజూచి) నీ వీ స్థలమునుండి వెడలుము. మేమిప్పుడు విచారింపము. ఇది సమయముగాదు.

చాణ——అవును. నీవేల విచారించెదవు. ఈనాఁటి బ్రాహ్మణుఁడా నాఁటి బ్రాహ్మణుఁడుగాఁడు. అందుచే క్షత్రియుఁడనాయాసముగ, బ్రాహ్మణుల సంపదల నపహరించి, నిర్భయముగ ననుభవించుచున్నవాఁడు. ఆనాఁటి బ్రాహ్మణ్య మీనాఁటి బ్రాహ్మణుల కుండిన, సింహాసనమున నీవుండఁగలవా? అయిన నించుక బ్రాహ్మణతేజ మీయుగమున నున్నదని యెఱుఁగుము.

వాచా——బ్రాహ్మణుని ప్రతాప మే నెఱుంగుదును. మహారాజుగారి స్యాలకుని ప్రతాప మీ వెఱుఁగవలసియున్నది.

చాణ——అవును; ఎఱుంగవలసియున్నది. నేఁజేయఁబోవు ప్రతిక్రియకు మీరు సహితము సిద్ధముగ నుండుఁడు. (అని నందుని తీవ్రదృష్టిఁజూచును.)

నందు——ఎంతటి పొగరుఁబోతుఁదనము. రాజసభాంతరాళంబున నిర్భయంబుగ నాపైఁ గ్రూరదృష్టిసిగుడించుచుంటివి. దరిద్రభిక్షుకా! శీఘ్రముగ నావలకుఁ బొమ్ము.

చాణ——కలియుగబ్రాహ్మణుఁడననియా తృణీకరించుచుంటివి! వీనులార వినుము. క్షత్రియుఁడు బ్రాహ్మణునిఁ జూచి శీఘ్రముగ నావలకుఁ బొమ్మనుచున్నవాఁడు. చీ! చీ! అగ్నివర్షము లేదేమి? పృథ్వి కంపింపలేదు. చుక్కలు రాలలేదు. దిక్కులు కూలలేదు.

సప్తపాథోనిధులింక లేదు. ప్రళయకాలఝంఝూనిలంబు విజృంభింప లేదు. సర్వము స్థిరముగ నున్నది. ఏమాశ్చర్యము ఏమాశ్చర్యము.

నందు — నీవర్ధచంద్రప్రయోగమునం గాని వెడలవు.

చాణ — ఓభగవతీ! వసుంధరా! ద్విభాగములంగమ్ము, బ్రాహ్మణుఃఁ అభ్యర్థలవై నిజనామము సార్థకముఁ జేయుచుఁ జూచుచు మిన్నకుంటివా? జగతికి విదూరిపిన్నై భిక్షాటనముఁ జేయుచు జీవించుచుండినను నీవు లజ్జింపకుంటివా? శక్తిసామర్థ్యములు గల నీవు నన్నుఁ లోనికింగొనుము. కపిలుని తేజము స్ఫులింగవర్షమున, నీచదర్పమును భస్మీకరింపఁ జేయదా? అట్టి మహాత్తర తేజము నాకొసంగ వేమి? ఒసంగకున్న, క్షుద్రమై ఘృణితమై దళితమై భయంకరకంకాళమై, యీసంగునీముఖమండలము నెన్నఁడుం జూడను. రసాతలంబునకైన నేగెదంగాక. నరకకూపంబునఁ గ్రుంగెదగాక. ఛీ! ఛీ! ఎంతటిధార్త్యము!!

నందు — ఉన్మాదప్రలాపముల వినుటకు మాకిది తరుణముగాదు వాచాలా! ఈతని నావలకుఁ దొలంగింపుము.

వాచా — దరిద్రక్షుద్రబ్రాహ్మణాధమా! ఆవలకు రమ్ము.

(అని చాణక్యుని శిఖఁ బట్టుకొనును.)

చాణ — అవును వచ్చెదను. పోవుటకుఁ బూర్వమింతుక చెప్పవలసియున్నది. నందమహారాజా! నీవీకలియుగమున విశ్లిష్టధ్వంస వంశీయమగు బ్రాహ్మణ్యముఁ జూడవలసియున్నది. నీనందనవనము ధ్వంసముం జేయకున్న, చణకమహామునికిఁ గుమారుండఁ గాఁజాలను. నిరక్తరంజితహస్తమునఁ గాని యీశిఖను బంధింపఁజాలనని ప్రతిజ్ఞఁ బలుకుచున్నవాఁడను. మఱియు భవిష్యద్వ్యాఖ్యానముఁ జెప్పుచున్నాఁడ వినుము. ఇఁకపై నెప్పుడైన నొకప్పుడీదరిద్రబ్రాహ్మణుని పాదముల పైఁబడి ప్రాణదానమునకై నన్ను వేడుదువు. నేను మాత్రము నిన్నుఁ

గాపాడఁజాలను. ఈబ్రాహ్మణుని తపశ్శక్తియు, నీబ్రాహ్మణుని ప్రతిభావప్రభావము నీబ్రాహ్మణుని ప్రతిజ్ఞానిర్వాహణము, నీబ్రాహ్మణాభిశాపతేజము, నీబ్రాహ్మణ క్రుద్ధవిక్రమము, నీబ్రాహ్మణదుర్జయ ప్రతాపమును, నీవు నిశ్చయముగఁ జూడఁగలవు. అనుభవింపఁగలవు. పశ్చాత్తాప మొందఁగలవు. మేలుకొనియుండుము.

సీ. బ్రాహ్మణవిద్వేష । పాపంబునంగాదె
వేయుచేతులవాని । యాయువణఁగ
బ్రాహ్మణవర్యుని । వంచించుటంగాదె
వేయికన్నులవాని । పెంపణంగె
బ్రాహ్మణీజటపట్టి । రమియించుటంగాదె
రాజైనచంద్రుండు । రహిఁదొఱంగె
బ్రహ్మర్షివరులని । ర్బంధించుటంగాదె
నహుషుండు సర్పజ న్మంబుఁదాల్చె

గీ. జపతపోధ్యానపరులౌట । శాంతులౌటఁ
బ్రాహ్మణప్రవరులు పర । బ్రహ్మహితులు
రోగికౌషధద్వేషంబు । రూపుమాపు
బ్రాహ్మణద్వేషమట్టిదే । పార్థివులకు

చ. కలుషితచిత్తులన్ ఖలుల । క్షత్రియదుర్జనులన్ కుఠారధా
రల వధియించునాపరశు । రాముని నీవు స్మరించునట్లు నీ
కులమును సంహరించి నినుఁ । గూల్చెద నీహృదయంబుఁజీల్చెదన్
కలియుగభార్గవుండని జ । గంబునుతింపఁగఁ గీర్తిఁ గాంచెదన్

గీ. నందకులఘోరవిలయాంబ । మందకోప
వహ్నిజనిత ధూమలతికా । వలయమీశి
ఖావలయము, నీహృదయర । క్తమునఁగాని
సంస్కరింప; నిద్రింపని । స్సంశయముగ

(అని నిష్క్రమించును.)

నందు—ఉన్మాదరోగి పోనిండు. బ్రతుకనిండు.

వాచా—గగనమునుండి వచ్చినవాఁడా యేమి? నీనియబ్బమఱి యొకండు పౌరోహిత్యమునకు రాఁగలండు. నేను శాంతపురుష చక్రవర్తిని. ఇంచుక శాంతించి శాంతించి కుత్తుకఁ బట్టి యావలకుఁ దొలఁగించితి. ఇయ్యది నాయపరాధమా? నాకపరాధమున్నదా?

నందు—దోషము నీయందున్నది. బ్రాహ్మణుఁడనియైన విచారింపవలదా? కుత్తుకఁబట్టి యేల తొలఁగించితివి?

వాచా—ఏలతొలంగించితినా? ఏనెవండను? మహారాజుగారి శ్యాలకుఁడను.

ప్రథ—మీఁదుమిక్కిలి మహారాజుగా రాతని భగినీపతి.

ద్వితీ—సందేహమేమి? ఇతనితండ్రి మహారాజుగారి మామగారు.

తృతీ—అవును. అవును. మంచిపనియేయైనది.

నందు—సంతోషమునకు భంగమువచ్చినది.

ప్రథ—మహారాజా! భంగమునకేమున్నది? నూతనాంశము గన్పట్టినది.

ద్వితీ—అహాహా! చూడసొంపుగనున్నది.

ప్రథ—శ్రాద్ధములయందైన నిట్టివింతఁ జూడఁబోము. మఱియు నీస్త్రీల నృత్యగీతములయందైన నిట్టిసంతోషముండదు.

ద్వితీ—ఇదియొక విధమైన బ్రాహ్మణశ్రాద్ధము.

ప్రథ—తెలియునట్లు చెప్పుము.

ద్వితీ—శ్రాద్ధములు మూఁడువిధములు. తండ్రిశ్రాద్ధమొకటి దానికి శ్రాద్ధమనియే యందురు. స్త్రీలశ్రాద్ధము దానికేమనియెదరు? సరసము రెండవది, అనఁగా సరసశ్రాద్ధము. తరువాత మూఁడవది పూజ్యముల శ్రాద్ధము. అనఁగా వ్యాజ్యశ్రాద్ధము.

తృతీ—గతించినవారి శ్రాద్ధములకేమి? మిగిలినశ్రాద్ధములు సార్థకములు.

(అంత మురతోఁ గాత్యాయనుఁడు ప్రవేశించును.)

నంద—ఎవరావచ్చుచున్నది. (చూచి) ఓహో! వారిచటి కేలరావలెను?

కాత్యా—మహారాజుగారి యాజ్ఞననుసరించి శీఘ్రముగ—

నంద—ఈప్రమదోద్యానమునకా? సరియే—వచ్చినేమి?— భద్రముగనున్నవాఁడు.

ముర—ఈనాఁటికి నీముఖమునుండి యీవార్త విని మిక్కిలి సంతసించితి.

నంద—మంచిది. ఏకార్యమునకు నిన్ను రప్పించితిమో యెఱుంగుదువా? దానికేమి? మంత్రీ! రాజకార్యవిచారమున కిది తరుణమా? అవి వేఱే!

కాత్యా—ఆజ్ఞాపించిన నీమోఁ గొనిపోయి తిరుగ దర్శించెదను.

ద్వితీ—మంత్రిమహాశయా! నీవావిధముగఁ జేయుదేని—

ప్రథమ—ఆవిధమనఁగా నేవిధము.

ద్వితీ—ఒకప్పుడొకఁడు జన్మమునకు శివరాత్రియని గ్రహచారము బాగుగనుండుటచే నందలమునఁ గూర్చుండెను. వాహకు లిరువురు వానిని గమ్యస్థానముఁ జేర్చిరి. అందుఁగూర్చుండిన నరుఁడు వారికీయవలసిన విత్తమొసంగఁ జాలకుండెను. వారెల్లరుఁ బోరాడి కుత్తుక బిద్దలుచేసికొని సంధికివచ్చిరి. కూర్చుండినవాఁడు "వాహకులారా! నాయొద్ద ధనములేదు, మీరు కోపించిన లాభములేదు. కనుక నన్ను తిరుగ నాయింటికిఁ గొనిపొండు. ధనముండునపుడు మిమ్మురప్పించి యిచ్చుటకివచ్చెద" ననెనఁట. ఆవిధముగనున్నది.

కాత్యా—మహారాజుగారి యాజ్ఞపై నీమెం గొనిపోయి తిరుగ నే దర్శింపవచ్చునా?

తృతీ—మంత్రిమహాశయా! నీజ్ఞానము లోకాతీతము. లోలు తనే యట్లుచేసియున్న మీయజ్ఞానము వెల్లడి గాకుండెడు నే.

నందు—వలదు. వలదు. ఈమె వచ్చునపుడే విచారింపవలెను.

వాచా—అవును. పనసలభించినప్పుడే తద్దినము పెట్టవలెను.

నందు—(మురంజూచి) తల్లీ! వినుము. నీకుమారుఁడు చంద్రగుప్తుఁడు జీవించియుండును.

ముర—అట్లనా? ఎచ్చట?

నందు—అయ్యది తెలియఁగోరియే నిన్ను రప్పించితిని. ఆతని నివాసస్థల మెఱుంగుదువా?

మ:ర—వత్సా! నే నేమియు నెఱుంగను.

నందు—అసత్యము. నీవెఱుంగుదువు. తెలియఁ జేయుము. లేని యెడల—నందుని బాగుగ నెఱుంగుదువుగదా?

మురు—ఎఱుంగ కేమి? బాగుగ నెఱుంగుదును. నందుని నేను లాలించి పెంచి పెద్దఁ జేసినదానను. నా స్తన్యమునంగి యాతని సీచేతు లారఁ బెంచితిని.

నందు—ఆగౌరవము నీవనుభవింపఁజాలుదువు. చంద్రగుప్తుఁ డెచ్చట?

ముర—సుంతయు నెఱుంగను.

నందు—సత్యముఁ జెప్పుము. నీవెఱుంగుదువు. లేనియెడల—

ముర—నన్ను వధించెదవా యేమి! నన్ను వధింపవచ్చును. ఇపుడు మాత్రి మట్టి ఘోరమునకుఁ బూనుకొనవలదు. కావలసినఁ జంద్రగుప్తునిఁజూపి, యనంతరము నన్ను వధింపుము. ముఖముమాత్రము జూపినఁ జాలును. కుమారా! వినుచుంటివా?

నందు—నీవు శీఘ్రముగఁ జచ్చిన, నీకొఱకాజన్మాంతము దుఃఖించువారలెవరు. శాశ్వతముగ నిన్నుఁ గారాగృహమున బంధించెదను. క్షుధాగ్నిచే నిన్ను శుష్కింపఁ జేసెదను.

ముర—ఇంతటి నిష్ఠురము నీకు శ్రేయస్కరముగాదు. నేను నీకు తల్లినగుదుఁగదా? ఇంచుకయాలోచింపుము.

నందు—అగును. శూద్రిణి నాకుఁ దల్లియగును. నేనో రాచబిడ్డఁడను. ఏమాశ్చర్యము. తండ్రిగారి యుంపుడుకత్తెవు. నీకింతటి పొగరుఁబోతుఁదనమా? నీవు నాకుఁ దల్లి వేమి?

ముర—ఓహో!..........(శిరము వంచుకొనును.)

ద్వితీ—నాకొక తలంపూరినది.

నందు—మిన్నకుండుము. శూద్రిణి, నందమహారాజుగారి జనని యని యెఱుంగవా?

ముర—నేను నందమహారాజునకుఁ దల్లియగుటకుఁ గోరలేదు. నీవు చిరకాలము మహారాజశిఖామణివై యుండుము. నా చంద్రగుప్తుఁడు దరిద్రుఁడై జీవించుఁగాక. ఆతఁడెచ్చటనైనను జీవించియుండినం జాలును. ఆతనిఁ జూపుమని నిన్నుఁ బ్రార్థించుచున్నదానను. వానిఁ గౌఁగిలించుకొని యానందబాష్పములతో దుఃఖముపఁదలంచితిని. వాని నా కనులయెదుట నిలువఁబెట్టుటయే నాకధికగౌరవము. మహారాజుగారికిఁ దల్లిగనుండు పాపాత్మురాలఁగాను. చంద్రగుప్తునకే నేను తల్లి నగుదు.

నందు—ఈపలుకులతో నేమి? చంద్రగుప్తునియుదంతముఁ దెల్పుము. నీవెఱుంగుదువు.

ముర—ఒకప్పుడు నేనెఱింగిన నెఱుంగుదుంగాక. నీకుఁ దెలుపు తలంపు నాకుండదని యెఱుంగుము. నందమహారాజా! ఏగొడ్డురాలు తాఁ గన్నకుమారునిఁ దనప్రాణరక్షకొఱకు, బెబ్బులివాఁతఁబెట్టఁ జాలును. ఈమాత్రమూహింపవలదా?

నందు—ఏమేమీ? నీకుఁ దెలియఁజేయు తలంపు లేదా? నీకుమారుఁడు చంద్రగుప్తుఁడు—తెలిసినదా?—తండ్రిగారి యుంపుడుకత్తెకు ముద్దులకొడుకు—ఎఱుఁగుదువా? అతఁడు నాశత్రుకోటిలోఁ జేరి, మగధదేశముఁ దానాక్రమింపఁదలంచి, విద్రోహియై, పరసైన్యముల నాయత్తముఁ జేయుచున్నట్లు నాకుఁ దెలియవచ్చినది.

ముర—హా! దైవమా! ఈతనిపలుకులు సత్యములగుంగాక. చంద్రగుప్తుఁడు తన తల్లికి సంభవించిన యవమానమునకుఁ బ్రతిక్రియఁ జేయుఁగాక.

నందు—ఎవఁడురాయచ్చట? ఈశూద్రాణిని గారాగృహంబున బంధింపుము.

వాచా—సిద్ధముగనున్నాను. (మురఁజూచి) ఓసీ! లంజా! రావే! రా. (అని కేశముఁబట్టుకొని లాగును.)

(సభ్యులెల్లరు నట్టహాసముఁ జేయుదురు.)

నందు—(మందహాసముఁ జేయుచు) శూద్రాణికెంతటి గౌరవము. మహారాజుగారి తల్లికెంతటి వైభవము.

ముర—ఇంతటి కావరమా? నందమహారాజా! నిన్నుఁబెంచి పెద్దఁజేసిన తల్లికి నీవలన సంభవించిన యవమానమునకుఁ బ్రతిఫలము కాలక్రమమున ననుభవించెదవు. నీవు సహించి మానందించుటయా? ఎంతటిఘోరము. నేను నీకెట్లు తల్లినగుదును. నిన్ను నేఁ బెంచియుండను. ఏరాక్షసి స్తన్యపానముననో నీవు పెద్దవైతివి. లేకున్న నీ వింతటి ఘోరమునకుఁ బాల్పడవు. క్షాత్రధర్మ మిట్టిదేయైన నేనెల్ల జన్మముల శూద్రాణినై జన్మించెదంగాక.

ప్రథ—భళి భళి! దివ్యనాటకము. ఎంతటియానందము.

ద్వితీ—ఆనందమా! దివ్యసౌందర్యము మూర్తీభవించినది. చెప్పఁదరమా?

త్మతీ—మహారాజా! ఈమె తల యెత్తి పలుకుచుండ నోర్వ వచ్చునా?

ముర—మహారాజా! నేను నీతల్లిఁగాకున్న నేమి? అబలనగుదుఁ గదా? దిక్కులేనిదాననని యెఱుఁగవా? నిస్సహాయనని తలంపవా? అనాథనని కరుణింపవా? స్త్రీపై నత్యాచారమా? ఇంతటిఘోరమా? ఇయ్యది క్షాత్రధర్మమా? నియత్యాచారము నబలనగుటచే నేసహింపఁగలఁగాని, కేవలము దైవస్వరూపమగు ధర్మము సహించునా? ఇది నీకు శ్రేయస్కరమా?

వాచా—శూద్రాణి ధర్మోపన్యాసమును వినువారు లేరు. నడువుము. ఉంపుడుకత్తె కెంతటిపౌరుషము. నిజముగ నీవాడుదానవేయైన, పురుషునకుండఁదగిన యీపౌరుషమెందులకే లంజా! రా! రా! (అని కేశముఁబట్టి లాగును.)

నందు—ఇప్పుడైనఁ జంద్రగుప్తుని సమాచారముఁ జెప్పుము. లేనియెడల—(అంతహఠాత్తుగ ఖడ్గహస్తుఁడై చంద్రగుప్తుఁడు ప్రవేశించును.)

చంద్ర—చంద్రగుప్తుఁడు నీకు ప్రత్యక్షమయ్యెను. అధమాధమా! (అని పదాఘాతమున వాచాలుని నేలకుఁ బడఁద్రోసి) తల్లీ! నా కంఠమునఁ బ్రాణములుండగనే, నీకింతటి యవమానమా! నన్నుఁ గడుపారఁ గన్నతల్లికా యింతటిదౌర్భాగ్యము.

ముర—వత్సా—(చంద్రగుప్తునిఁ గౌఁగిలించుకొనును.)

చంద్ర—(వాచాలునిఁజూచి ఓరీ! పాషండా! ప్రతిఫలమనుభవించెదవు. ఏమఱియుండకుము. (అని చంద్రగుప్తుఁడు తన తల్లితో నిష్క్రమించును. సభ్యులెల్లఱుఁ జెదఱిచెదఱి పరువిడుదురు. వాచాలుఁడు నేలఁబడి లేవలేకుండును. నందుఁడు మ్రాన్పడినిల్చి చూచుచుండును............యవనిక జారును.)

చతుర్థప్రవేశము స్థానము:— మలయరాజ్యమునఁ జంద్రకేతుని సౌధము
కాలము:—సాయంకాలము; (ప్రవే॥ చంద్రగుప్తుఁడు చంద్రకేతువు)

చంద్రకే—ఈగృహము మీయది; నేను మీబాంధవుఁడను. మీరు నన్ను విశ్వసింపవలెను. మీకొఱకై పార్వతీయసైన్యము ప్రాణముల నర్పింప సిద్ధముగనున్నది.

చంద్రగు—నేనీయశిక్షితసైన్యమును యవనపద్ధతిని శిక్షించి, యుద్ధోపయోగమునకనుగమింపఁజేయుదును. అసమానసాహసముంగల యీపార్వతీయసేనాసమూహమునకుఁ దగిన రణవిజ్ఞానమొసంగిన యనంతరము మగధసామ్రాజ్యమును జయించి క్రమక్రమముగ నఖిలభరతఖండమును శాసింపఁదగియుండును.

చంద్రకే—నందుని యమాత్యశేఖరుఁడు ప్రతిభావంతుఁడనియు, నమానుషశక్తిసామర్థ్యములఁగలవాఁడనియు వినియుందుముగదా?

చంద్రగు—అవును. అదియు నే నెఱుంగుదు. మనపక్ష మవలంబించిన మంత్రియగు కాత్యాయనుఁడు సహిత మసమానుఁడు మఱియు నేనతని, రాజనీతివిశారదుఁడుఁ బండితుఁడునగు చాణక్యుని రప్పింపఁబంపియుంటిని.

చంద్రకే—చాణక్యుఁ డెవఁడు.

చంద్రగు—చాణక్యుఁ డేతన్మాత్రుఁడని తలంపకుము. అమోఘప్రతిభావంతుఁడు నద్వితీయుఁడుఁ బరిశుద్ధబ్రాహ్మణుఁడుఁ బ్రతిజ్ఞానిర్వాహకుఁడు, నని నే వినియుంటిని. నందునిపై నాతని కధికద్వేషము చాలకాలమునుండియుఁ బూర్ణించియున్నది. మనతోడ్పాటున నాతని ద్వేషము మితిమీఱఁగలదు. ఆతఁడెట్టి ప్రభావముఁగలవాఁడో యెఱుంగుదువా?

చంద్రకే—ఇంచుకంతయు నెఱుంగను.

చంద్రగు—ఆతనికోపదృష్టికిఁ బ్రళయము సంభవించు ననుటకు సందేహము లేదు. ఆతఁడెల్లప్పుడు నేకాకియైయుండును. మిత్రుఁడను వాఁడు లేడు.

చంద్రకే—అట్టివాఁడు భయంకరుఁడగుఁగదా?

చద్రగు—అట్టివాఁడే మన కార్యమునకుఁ దగినవాఁడు. నీతో డ్పాటను గాఢ్పున కతని ప్రతిభామహాగ్ని హోత్రము ప్రజ్వరిల్లుచు. రణభారము నీపైనున్నది.

చద్రకే—మహారాజా! నీవు మగధరాజ్యాధిపతివని యొకప్పుడు నిన్ను మన్నించుచుండును. ఒకప్పుడు సోదరుఁడవని యుపొంగుచుండును. ఒకప్పుడాప్తుఁడవని గర్వించుచుండును. నీ వెఱుంగవా ?

చంద్రగు—(కౌఁగిలించుకొని) ఇఁక నాకుఁ గావలసిన దేమి? నావిచారమంతయు నంతరించినది.

(తెరలో) చంద్రగుప్తా!

చంద్రగు—తల్లీ! వచ్చుచున్నాను చంద్రకేతూ! రమ్ము. తల్లి యాశీర్వాదము గ్రహింపవలసియున్నది.

(ఇరువురు నిష్క్రమింతురు.)

(వెంటనే ఛాయప్రవేశించి) చిత్రగుప్తుడవతరించిన దేవేంద్రునివలె నానయనంబులకుఁ దోఁచుచున్నవాఁడు. ఈతనిదర్శనము పూర్ణచంద్రోదయము. ఈతనిగంభీరస్వరము రణవాద్యమనుటకు సందేహము లేదు. ఇతఁడు నాయగ్రజుఁ గౌఁగిలించినప్పుడు భానుబింబమును శరత్కాల చంద్రమండలము కౌఁగిలించి నట్లుగ భావించితిని. ఇతని శరీరచలనమున సంభవించిన వాయువు మలయమారుతముఁ బలె హాయిగ నుండెను. ఓవసంత! నేఁడు నిన్నుఁ గీర్తించెదను. కారణమేమొ గాని యనిర్వాచ్యమగు సంతోషముపొంగుచున్నది.

పాట—(ఇదిరగడ. పాటగమార్చి పాడినను పాడవచ్చును.)

ఓవసంతుఁడ నీదు రాకకు । నెప్పెఁబక్షుల కలకలంబులు ।
కొ్రొవులూఁదినమాడ్కి నెల్లెడఁ । గూయుచున్నవి కోకిలంబులు
నీతనుద్యుతి సోకినంతనె । నెగడుచున్నవి పల్లవంబులు ।
నూతనంబుగ విచ్చుమొగ్గల । నొంచుచున్నవిబంభరంబులు ।
భూజనంబులు సంతసింపఁగ । బూచియున్నవి మల్లెపువ్వులు ।
త్మోజసౌధనివాసమాధవ । మల్లెపువ్వులు నీకునవ్వులు ।
ప్రేమగంధముఁ జల్లియెల్లెడ । వీచుచున్నవి మారుతంబులు ।
నామనోహరు నన్నుఁ గూరిచి । నాకొసంగుము కామితంబులు ।
ప్రేమసుంతయునే నెఱుంగను । ప్రేమమాధుని నేనుగోరిలను ।
ఈమహానది పొంత సంతత । మేమెలంగుచునుందు మేలను ।
కొందఱంతయు సంతసింపఁగ । గొందఱంతయుఁగుందుచుందురు
అందఱందనియుండ శక్యమె । యంచు నెన్నదనిందుచుందురు ।
నిప్రియానము లెల్లఁగైకొని । నేనొసంగెదఁ జంద్రికాంతికి ।
విప్రియోగినినైయు మెలంగల । భింపవచ్చును సౌఖ్యమింతికి॥
ఓవసంతుఁడ నీదురాకకు॥

(అనిపాడుచుఁ బాడుచు నిష్క్రమించును.)

(అనంతరము చంద్రగుప్తుఁడును మురయుఁ బ్రసంగించుకొనుచుఁ బ్రవేశించుచుదురు.)

చంద్రి—తల్లీ! నీకు సంభవించిన యత్యాచారమునకుఁ బ్రతిక్రియఁజేయ నిశ్చయించితిని. నాహృదయాగ్నిహోత్రము జ్వలించుచున్నది. నీకు సంభవించిన యవమానవహ్నికి వారాహుతి కాఁగలరు. ఒకప్పుడు స్నేహదార్బల్యమున నందునిక్షమింప నూహించితింగాని యిప్పుడాయూహ యంతరించినది. నాస్నేహాశ్రుబిందువు లగ్నిస్ఫులింగములవలెఁ బరిణమించినవి.

ముర—నందుఁడు శూద్రాణియని నన్నవమానించినప్పుడు నాహృదయము దుఃఖాగ్నిహోత్రమున కాహుతియైనది. ఆతనియాజ్ఞననుసరించి, దుశ్శీలుఁడౌ వాచాలుఁడు నా కేశములఁబట్టి లాఁగినప్పుడు,

(దుఃఖించును.)

చంద్రగు—జయమునకు సందియమున్నను, వారియాకారములు భూమిపైఁ గన్పట్టను. ఇదినిశ్చయము. ప్రపీడితయగు సీతామహాదేవి బాష్పములకు లంకాద్వీపము భస్మమైనది. ద్రౌపదిద్వేషాగ్నిహోత్రమునకు కౌరవవంశము విధ్వంసమైనది. స్త్రీయెడ సంభవించిన యత్యాచారము వ్యర్థముగఁబోదు. నందవంశము సహితము మట్టిదే యగును.

ముర—ఆయాశతోడనే జీవించియున్నాను. (అని ముర నిష్క్రమించును)

చంద్ర—నాజనని శూద్రాణియా? శూద్రసంపర్క మతనికి మాత్రము లేకున్నదా? క్షత్రియులకున్నట్లు శూద్రులకుఁ గరచరణాద్యవయవములు లేకున్నవా? హృదయము లేకున్నదా? మస్తిష్కము లేకున్నదా? ఆశ లేకున్నదా? ఇంతటి ధార్త్యమా? మంచిది. శూద్రశక్తిఁ బ్రకటించెదంగాక. సెకందరుచక్రవర్తి వచించినట్లు నాజీవితము సార్థకమగుంగాక.

(కాత్యాయనుఁడు ప్రవేశించును.)

చంద్రగు—ఎవఁడావచ్చుచున్నది?

కాత్యా—నేను. కాత్యాయనుఁడను.

చంద్ర—ఓహో! చాణక్యుని సమాచారమేమి?

కాత్యా—ఇప్పుడే రాఁగలఁడు.

చంద్రగు—ఎట్లుపరిణమించినది.

కాత్యా—సముద్రమథనమున గరళముద్భవిల్లునో, యమృత

ము సంభవించునో నిరీక్షింపవలెఁగదా? ఆతని ప్రకృతి మంచిదిగఁ గ
న్పట్టదు.

చంద్రగు—ఎందుచేత?

కాత్యా—నేనీయుదంతముఁ దెలియఁజేయునప్పటికాతని గం
భీరముఖవైఖరి ప్రత్యూషముఁ బోలి దీప్తమై తత్క్షణమున గోధూళిఁ
బోలి మ్లానమయ్యెను. ఆతని శీర్ణదేహము ప్రదీపశిఖఁ బోలి కంపించి
తిరుగ స్థయిర్యమువహించెను. ఓష్ఠప్రాంతమున వ్యంగ్యమందహాసము
ద్భవించి, వికటముగఁ బరిణమించి మెఱపుఁబోలి యంతరించెను. ఆతని
లలాటగంభీరరేఖయుఁ, గృష్ణాపాంగనేత్రద్వయియు నాకనులకుభీతిఁ
గొలిపెను.

చంద్రగు—అద్భుతము. (పాదచారణముఁ జేయుచు) ఎపుడు
వచ్చును?

కాత్యా—వచ్చుసమయమైనది.

చంద్రగు—(తెరవైపుఁజూచి) వచ్చుచున్న యాతఁడెవఁడు?

కాత్యా—(తెరవైపుఁజూచి) ఆ, ఆతఁడే చాణక్య పండితుఁడు.

చంద్రగు—ఈతఁడా?

(చాణక్యుఁడు ప్రవేశించును. చాణక్యుఁడు, చంద్రగుప్తుఁడు
బరస్పరముఁ జూచుకొందురు. చంద్రగుప్తుఁడు
చాణక్యునకు నమస్కరించును.)

చాణ—నీవాంద్రగుప్తుఁడవు?

చంద్రగు—అవును. మీపాదసేవకుఁడను. బ్రాహ్మణేతరుఁడ
నాదుంగాని, బ్రాహ్మణద్వేషినని భావింపరాదు.

చాణ—అవును. మంచిది. నీవు కార్యమునకుఁ దగుదువా?

చంద్రి—మీాకృపాకటాక్షముండినఁజాలు.

చాణ— నేనెవండను. దరిద్రబ్రాహ్మణుండను. నీవొక్కండవే చాలుదువు.

చంద్రిగు—దరిద్రబ్రాహ్మణులా? (అని మందహాసముఁ జేయును.)

చాణ—అవును. నేను బ్రాహ్మణుఁడను. బ్రాహ్మణశాపమున నబ్రాహ్మణ్య క్షాత్రవంశమునశింపఁగలదు. అవును—అవును—జన్నిదంబులు బ్రాహ్మణులకేల? భిక్షాటనమునకు. బ్రాహ్మణ్యము బ్రాహ్మణ్యపదాఘాతమునఁ గృంగుచున్నది. ఎంతకాలము, కాలము సమీాపించుచున్నది. ఓరిమి యుండవలెఁగాక.

చంద్రిగు—(స్తంభీభూతుఁడై యుండును.)

చాణ—సముద్రతరంగములు తీరము పర్యంతమువచ్చి బాధించి, హతాశ్వాసములై తిరుగ గంభీరసముద్రమున కేగుచున్నవి. ఎట్టి శక్తియు లేదు. లేదు. లేదు.

చంద్రిగు—అదియేమి? చాణక్యుఁడు పండితశిఖామణియని వింటినే.

చాణ—అవును. విచక్షణుఁడు. విద్వాంసుఁడు, కౌటిల్యుఁడు; మఱియు మూర్ఖుఁడు. మూఢుఁడు. నీవు బాగుగవిని యుండవు. చాణక్యునకు హృదయమనునది లేదు. నామేరుదండము భగ్నమైనది. ఈవక్షమున (చంద్రగుప్తునిచేతులఁ దనవక్షముపైనిడి) పరిశీలించితివా?

చంద్రిగు—రక్తప్రవాహమాంద్యము తోఁచుచున్నది.

చాణ—ఎట్టిప్రవాహము.

చంద్రగు—రక్తప్రవాహము.

చాణ—మూర్ఖా! ఏమియు నెఱుంగవు. నాదేహమున రక్తము లేదు. హిమానీప్రవాహమని యెఱుంగుము.

చంద్రగు—గురుదేవా! నేను సర్వమెఱుంగుదు. నన్నాజ్ఞాపింపుఁడు. ఆశీర్వదింపుఁడు. మఱియేమియు మీరు చేయనక్కఱలేదు. చంద్రగుప్తా! అగ్రగామివై యుండుమని మాత్ర మాజ్ఞాపింపుఁడు. సర్వము నేనే నిర్వర్తించెదను.

చాణ—నిర్వర్తింపఁజాలుదువా?

చంద్రగు—నిస్సందేహముగ సెకందరుచక్రవర్తి నాభావికాలము నాకెఱింగించెను. "దిగ్విజయలక్ష్మి నామండలాగ్రము నాశ్రయించుకొనియున్న" దని ఈవాక్యము నాహృదయమునందు ప్రతిక్షణము జాగరితమై నావీనులఁ బ్రతిధ్వనించుచున్నది. నారాజకార్యయజ్ఞమునకు పౌరోహిత్యభారము మీరు భరించెదరుగాక. జయమగుగాక;

చాణ—(ఆకసముపై దృష్టినిగుడ్చి) ప్రాణేశ్వరీ! కుటిలా! ఏమనియెదవు. నీయాజ్ఞయేమి?

చంద్రగు—(ఆశ్చర్యమునఁ దనలో) వెఱ్ఱివాఁడాయేమి?

చాణ—(ఆకసముఁజూచుచు) ప్రేయసీ! నీయాజ్ఞయే కావలెను. (చంద్రగుప్తునిఁ జూచి) ఓయీ! ఈదరిద్రబ్రాహ్మణుని యాజ్ఞ నెల్లకాలముఁ బాలించెదనని నాపాదములఁబట్టి ప్రమాణముఁ జేయుము.

చంద్రగు—(చాణక్యునిపాదములఁబట్టి) తప్పకుండ మీయాజ్ఞఁ బాలించెదను. నాకు దీక్ష నొసంగుఁడు. అభయ మొసగుఁడు.

చాణ—అవును నీవు నిర్వర్తింపఁ జాలుదువు. నీముఖము నీదృష్టి నీవైఖరిఁ జూడఁ దగినవాఁడవని తోఁచుచున్నది. నీకు దీక్ష నొసంగె

ద. నిన్ను మగధసింహాసనమునఁ గూర్చుండఁబెట్టఁగలను. భారతవర్షమున, నీపరాక్రమము విజృంభింపఁ జేసెదను చంద్రగుప్తా! ఇంధనంబులఁ గూర్పుము. నాబ్రహ్మతేజము ప్రజ్వలింపఁ జేసెదను. ఆయగ్ని దావాగ్నియై వ్యాపించి, సమగ్రభారత వర్షమున వెలుంగుఁగాక. చంద్రగుప్తా!

చంద్రగు—గురుదేవా!

చాణ—ఆకాశముఁ జూడుము ఏమికనఁబడుచున్నది ?

చంద్రగు—(మెల్లగ) ఆకాశము.

చాణ—వర్ణమెట్టిది?

చంద్రగు—పాంశురక్తవర్ణము

చాణ—ఏమిగ్రహించితివి?

చంద్రగు—జగడము సంభవించునని,

చాణ—నిశ్చయము. యుద్ధముసిద్ధము. దానిసమ్ముఖమునఁ గన్పట్టుచున్నది యేమియోగ్రహించితివా?

చంద్రగు—గురుదేవా! గ్రహింపశక్తి చాలదు

చాణ—అంధుఁడా! కపిలుని యభిశాపము, పరశురాముని శౌర్యము, వామనుని విక్రమము, నిదివఱకీ లోకమెఱుంగును ఈబ్రాహ్మణుని బుద్ధియు, శూద్రునినిష్ఠయు. బ్రాహ్మణునిసాధనము, శూద్రునిప్రతిహింస బ్రాహ్మణతేజము, శూద్రశక్తియు నేకీభవించి స్వర్గమర్త్య పాతాళలోకముల వ్యాపించుఁగాక.

సీ. బహుపాండములయందు । పరిఢవిల్లినయట్టి
మృత్పిండమేకమై । యొసఁగునట్లు
బహుభూషణములందు । భాసిల్లుచున్నట్టి
బంగారమేకమై । పరగునట్లు
బహుధేనువులయందు । ప్రభవించియున్నట్టి
క్షీరమేకంబయి । చెలఁగునట్లు

బహుదేహములయందు బ్రజ్వలించుచునున్న,
పరమాత్మయేకమై వరలునట్లు.

గీ. మనము హృద్యముం బేకమై యనలమట్లు
శాత్రవుల బూదెసేయు నిస్సంశయముగ;
విప్రుఁడును శూద్రుఁడేకీభవించిరేని
యీ ప్రభుత్వంబు నశియించు టేమివింత?

చంద్రగుప్తా! భీతిల్లవలదు. లెమ్ము. నాచక్షువులఁ బ్రత్యక్షమగుచున్న తేజస్సుఁ దిలకింపుము.

చంద్ర—గురుదేవా! తిలకింప శక్తిచాలదు.

చాణ—ప్రధూమిత, ప్రజ్వలిత, ప్రవాహిత, రక్తస్రోతస్వినీతరంగిత సమగ్రభాగత భూపరివర్తనంబను పాథోనిధినుండి, రత్నాలంకారయుఁ, బహ్వోజ్జ్వలయు, సంగీత మధురయు మందస్మితమధురాస్యయునగు సామ్రాజ్యలక్ష్మి యవతరింపఁగలదు. ఆమహాసామ్రాజ్య లక్ష్మి, భవదీయ భుజాసంరంభపరిరంభము నభిలషించును. మీయిరువురి వివాహమునకు, నీదరిద్రుఁడు దౌర్భాగ్య బ్రాహ్మణుఁడు పురోహితుండగును. చంద్రగుప్తా! నీవు నాశిష్యుండవు రమ్ము.

(ఎల్లరు నిష్క్రమింతురు.)



ప్రతిజ్ఞాచాణక్యము.

ద్వితీయాంకము.

ప్రథమదృశ్యము:— స్థానము:— హీరట్టులో నొక సౌధము
కాలము:— రాత్రి.

(సెల్యూకసు, హెలేనయుఁ బ్రవేశింతురు.)

సెల్యూ— శ్రీ సెకందరుచక్రవర్తి కీర్తిశేషుఁడయ్యెను.

హెలే— అట్లనా? నీవెట్లెఱింగితివి?

సెల్యూ— సూర్యాస్తమానము లోకమునకుఁ దెలియకుండునా?

హెలే— పిమ్మట.

సెల్యూ— మఱేమున్నది. ఆసియాఖండోత్తరభాగమునకు నన్నధిపతిఁ జేసెను.

హెలే— అతఁడాసియాఖండోత్తర భాగము జయించియు, దిగ్విజయము సంపూర్తిగాకుండఁగ నేతన దేశమునకు మగిడిపోఁగారణ మేమి? పాపము. నిజదేశమునందైన గతించియుండలేదు.

సెల్యూ్యా—ఆతని యవశిష్ట కార్యభారము నే భరించి సంపూర్తిఁ జేసెదను.

హెంలే—అది యేమి ?

సెల్యూ్యా—భారతవర్ష జయము.

హెంలే—దానివలన లాభ మేముండును ?

సెల్యూ్యా—యశస్సు.

హెంలే—అయ్యది దుర్యశము. ఆశ్చర్యము. పురుషుని మరాశ యించుకంతయు ఫలింపదు. పురుషున కెంతటి జిఘాంస! మనుజుఁడు తాను వేటాడుఁగాని మనుజులఁజంపి భక్షించునా? తండ్రి! ఇంతటి దుష్కార్యమేల? చేయఁదలంచిన కార్యము కేవలము భ్రాంత్యము. పురుషజాతి కెంతటి రక్తదాహముున్నది? హృదయమధ్యమున నితరప్రవృత్తి లేకున్నదా? ఎంతటి ఘోరము? ఎంతటిదారుణము ?

సెల్యూ్యా—ఎట్టి ప్రవృత్తి యుండవలెను ?

హెంలే—దుఃఖితుని దుఃఖము దూరముఁ జేయుట. రోగిరోగంబు నివారించుట. క్షుధార్తున కన్న మిడుట. అజ్ఞాని విజ్ఞానిఁ జేయుట. ఇంతకంటె ప్రవృత్తి యేమున్నది. ఇట్టి ప్రవృత్తి పురుషులకుండవలదా? కేవలము స్వార్థపరత్వము, వేదనావృద్ధి, యత్యాచారము, మొదలగు దుర్విచారములు హృదయమున నంకురింపఁదగునా?

సెల్యూ్యా—విజిగీష మనుజునకు మహత్తర ప్రవృత్తి యని డిమస్తనీసు చెప్పియున్నాఁడు.

హెంలే—(నవ్వుచు) ఆతఁడట్లుచెట నైనఁ జెప్పియుండును. ఆగ్రంథము దెచ్చెదంగాక. (అని పోనుద్యమించును.)

సెల్యూ్యా—వలదు. వలదు. ఆతని గ్రంథములఁ జదివితివా యేమి ?

హెంలే—చదివితిని.

సెల్యూ—అధికముగఁ బఠించి బుద్ధికిఁ గష్టమొసంగరాదు.

హెలే.—కేవలము పఠించినంతమాత్రమున వచ్చు హానియే మి? బుద్ధి వికసించుఁ గదా? చదువకున్న బుద్ధి వికసించునా? చదివిన బుద్ధి క్షీణించునేని, చదువని గార్దభమున కధికబుద్ధియుండవలెఁగదా?

సెల్యూ—నీవు నన్నవమానితునిఁ జేయుచుంటివి.

హెలే—తండ్రీ! అట్టిస్వప్నముఁ దలంపవలదు.

సెల్యూ—నీవు నన్ను గార్దభతుల్యునిఁ జేసితివి.

హెలే—అట్లు తలంపవచ్చునా? నాయభిప్రాయమదిగాదు,

సెల్యూ—లేదు. లేదు.

హెలే—(చేతులుజోడించి) తండ్రీ! నాయందు దోషమున్న క్షమింపుము.

సెల్యూ—నేను క్షమింపఁజాలను. నాకుఁ గోపమువచ్చినది. నన్ను తఱచుగ నవమానించుచుందువు.

హెలే—(చేతులఁ బట్టుకొని) తండ్రీ! క్షమింపుము. నాయభిప్రాయ మదికాదు.

సెల్యూ—(చేతులు విడిపించుకొని) ఆవలకుఁ బొమ్ము.

హెలే—(గద్గదస్వరమున) తండ్రి క్షమింపకున్న నాకేమిదిక్కు? (పాదములపైఁ బడును.)

సెల్యూ—ఇదియేమి? లెమ్ము. లెమ్ము. నీయందు దోషమేమియులేదు. దోషమంతయు నాయందేయున్నది. కోపవశమునఁ బొమ్మని యంటిని. నీపై నాకింతటి కోపముండరాదు. (అని హెలేనను లేవదీసి) క్షమింపుము.

హెలే—తండ్రీ! నేనా క్షమింపవలెను. (అని తండ్రిచేతులఁ బట్టుకొనును.)

సెల్యూ—(కౌఁగిలించుకొని) అమ్మా! తల్లిలేని బిడ్డవు. నా తల్లీ! విచారింపకుము. దోషము నాయందున్నది.

హెలే—తల్లిలేని బిడ్డనని యెవ్వరైనఁ దలంపఁగలరా? సర్వము నీవై యుండగా నాకా విచారముండునా?

సెల్యూ—నీకేమి కావలయును. వేగముగఁ జెప్పుము.

హెలే—నేనేమియుఁ గోరకుండగనే నీవు నాకొసంగుచుంటివి. నాకెట్టి కోరికయు లేదు.

సెల్యూ—అమూల్యవస్త్రముల, ననర్ఘ్యరత్నాలంకారముల—

హెలే—వస్త్రాలంకారములయందు నాకు లోపమున్నదా?

సెల్యూ—అట్లయినఁ గావలసినదేమియు లేదా?

హెలే—అవసరమున్నఁ గోరకుందునా?

సెల్యూ—సరియే. నేనిప్పుడు సేనాని వేశమునకుఁ బోవలసియున్నది. నీవు పండుకొని యుండుము.

హెలే—నేఁడు సాయంకాలమున కొంచెము నిద్రించితిని. నిద్రరాకతొందరలేదు.

సెల్యూ—నీవు రాత్రి చాలకాలమువఱకుఁ జదువుచున్నావు. అధికముగఁ జదువునందే కాలము వెచ్చింపరాదు. నీ సుఖము పూర్వమువలెఁగాక యించుక వాఁడియున్నది.

హెలే—(మందహాసముఁజేయుచు) అట్లే చేసెదఁదండ్రీ!

సెల్యూ—మంచిది—(సెల్యూకసు నిష్క్రమించును.)

హెలే—(పాదచారణముచేయుచు) ఒక గ్రంథము పఠించెదంగాక.

(అని యొక గ్రంథముఁబూని చదువుచుండును.)

.... (గ్రంథము విడిచి) నేటికి యవనసూర్యుఁడస్తమించెను. చంద్రోదయమునకుఁ గాలము సమీపించినది. అమిగ

ధ దేశ రాజపుత్త్రుఁడు—ఆఁ మఱచితిని. నేను వేగముగ సంస్కృతము పఠింపవలెను. సంస్కృతము విజ్ఞాన మహాసముద్రమని వింటిని. (అవి తెరవైపుఁజూచి) పదముల సడి వినవచ్చుచున్నది. వచ్చుచున్నవారెవరు? (నిదానించి) ఓహో! ఆంటిగోనస్ !

(ఆంటియోకస్ ప్రవేశించి) అవును హేలేనా.

హేలేన—తండ్రిగారిచట లేరు.

ఆంటి—అది యెఱింగియే వచ్చితిని.

హేలే—అట్లయిన నీవు రావలసిన కార్య—

ఆంటి—నా రాక నీకప్రియమా యేమి?

హేలే—నేనట్లు పలికియుండను.

ఆంటి—(తనలో) ఎంతటికపటము. (ప్రకాశముగ) నీమనంబునఁగల తలంపు నాకు నేఁటికైనఁ దెలియకున్నది. నీయప్రియ ప్రత్యుత్తరమునకే నెంతయుఁ జింతించుచున్నాను. నా రాక నీకు ప్రియమో యప్రియమో వ్యక్తముగఁ జెప్పరాదా?

హేలే—చెప్పినలాభమేమున్నది.

ఆంటి—చెప్పిన లాభము లేకుండుఁగాక. అగౌరవింపవచ్చునా? ఇంతకు నీయభిప్రాయ మెఱింగిన మేలుగదా?

హేలే—అదియెట్లు ?

ఆంటి—నాభావికాలము నీప్రత్యుత్తరము పైనున్నది. హేలేనా! వినుము! నేనిప్పుడు వ్యక్తముగ నీయభిప్రాయ మెఱుఁగవచ్చితిని.

హేలేన—సంతోషింపవలసినదే.

ఆంటి—వినుము. నేనశ్రుజలముల విడుచుచు నిన్ను భిక్షవేఁడువాఁడఁగాను. అట్లని క్రోధకంపిత స్వరమునఁ బలుకుటయు లేదు. సరళభావమున బరిశుద్ధభావముతో నిశ్చయ మెఱుంగవచ్చితిని. కపటక్రోధము లెఱుఁగను. వ్యంగ్యము సహితము లేదు. పలుపలుకు లేల?

సమ్ముఖమున రాయబారమేల? ముంజేతికంకణమునకద్దమేల? నన్ను నీవు పెండ్లాడెదవా లేదా? చెప్పుము. నే నోర్వఁజాలను. నీ మనోనిశ్చయము సరళభావమున వ్యక్తముగ నిష్కపటముగఁ జెప్పుము.

హేలే—నాతండ్రిఁ జంపయత్నించిన వాని నేనెట్లు వివాహ మాడఁగలను.

ఆంటి—ఇదియా నీ ప్రత్యుత్తరము. ఆ కారణముతో నీకుఁ బని లేదు. అంతకుఁ బూర్వము వివాహముఁ గూర్చి నేఁ బ్రసంగించినపుడే వే మంటివి. "జనకుని యిష్టమే, నాయిష్ట" మనఁగదా? అనంతరము నీతండ్రితో నిందుఁగూర్చి నేఁ బ్రసంగించితిని. ఆతఁడు వ్యంగ్యభావమున, "తనజన్మ మెట్టిదో, తానెవఁడో లోక మెఱుంగని వానికి సెల్యూకసు, కుమారిక నిచ్చునా?" యని వచించెను. నీ వెఱుంగవా?

హేలే—ఆతఁడు సర్వసేనాధిపతి. నీవో, సామాన్య.

ఆంటి—అదియట్లుండనిమ్ము, నాజన్మముఁ గూర్చి సంశయించి వ్యంగ్యభావమున నన్నగౌరవించెను. అందుచే నేఁగుపితుఁడనై ఖడ్గము బ్రయోగించితి క్షమింపుము.

హేలే—ఒకప్పుడు క్షమించినను పెండ్లాడఁజాలను.

ఆంటి—ఎందుచేత ?

హేలే—రాజకన్యక సామాన్యుని సంబంధము నభిలషింపఁ దగునా?

ఆంటి—ఇంతటి మనోగర్వమా?

హేలే—గర్వముగాదు. నిన్ను నిరాకరించుచున్నాను.

ఆంటి—పెండ్లాడెదవా లేదా?

హేలే—బలాత్కరించెదవా యేమి?

ఆంటి—బలాత్కారముననైన నాయభీష్టముఁ దీర్చుకొందు.

హేలే—నీతరమా?

ఆంటి.—ప్రత్యుత్తరమునకై నిరీక్షించుచున్నాను. పెండ్లాడెదవా లేదా?

(అని హస్తముఁ బట్టుకొనును.)

హేలే.— (కోపముతో) ఛీ! కాపురుషాధమా! హస్తము విడువుము.

ఆంటి.—(ఇంచుక తొలంగి) నేను కాముకుఁడను. సరళభావమునఁ బ్రత్యుత్తరమిమ్ము. నన్నుఁ బెండ్లాడెదవా లేదా? (అని బ్రతిమాలును.)

హేలే.—(తనలో) ఏమాశ్చర్యము.

గీ. కాలమృత్యువు వీక్షింపఁ జాలుఁగాని
తాను మనసారవలసిన తరుణిముఖము
కోపముననుండ వీక్షింప నోపఁడెందు
కామమా! ప్రేమమా! నను స్కారశతము.

ఇపుడు నేను లేనికోపము నటింపకతప్పదు. (ప్రకాశముగ) అధమాధమా! నిన్ను వివాహమాడుటకంటె నపుంసకుని వివాహమాడుట మేలు. శీఘ్రముగఁబొమ్ము.

ఆంటి.—మంచిది నేఁబోవుచున్నాను. (పోవుచుఁదిరుగ సమీపించి) యించుక చెప్పవలసి యున్నది హేలేనా!

హేలేన.—నానామముఁ బేర్కొనుటకు నీకధికారము చాలదు. "రాజకన్యా"! అని సంబోధింపుము సామాన్యసైనికుఁడు—సామ్రాజ్యాధిపతికుమారి దేహము స్పృశించునా? ఇంతటిచోగడమా? నాచరణఘట్టనమాత్రమున నిన్ను సంహరించి యుందును. బ్రతికితివి. పొమ్ము పొమ్ము

ఆంటి—ప్రత్యుత్తరము మఱి యొకనాఁడిచ్చెద. (అనిపోవుచుండ సెల్యూకసు ప్రవేశించును.)

సెల్యూ—నేఁజూచుచున్న దంతయు నిజమే గదా?

హెలే—(కంపితస్వరమున) ఈబర్బరకాపురుషాధముఁడు నీకు మారిన బలాత్కరించుచున్నాఁడు.

సెల్యూ—అంటిగోనస్! నిశ్చయమా?

ఆంటి—నిశ్చయము.

సెల్యూ—సెకందరునాజ్ఞచే దేశమునుండి వెడలింపఁ బడితివి. ఆతని యనంతరము నిన్ను నా సేనలోఁ జేర్చుకొంటిని. ఇదియా నీవు నాకొసఁగిన ప్రతిఫలము! మంచిది. (తెరవైపుఁజూచి) భటులారా!

(భటులిరువురు ప్రవేశించి) ఏమియాజ్ఞ.

సెల్యూ—(ఆంటిగోనసుఁజూపి) వీనిబంధింపుఁడు.

భటులు—శ్రీవారియాజ్ఞ. (ఆంటిగోనసును బంధింతురు)

సెల్యూ—వీనిని వధ్యభూమికిం గొనిపోయి వధించిరండు. ఈక్షణమే.

భటులు—(పోవుచుండ)

హెలేన—భటులారా! తాళుఁడు. తండ్రీ! ఇప్పటికీతని క్షమించి విడువుము.

సెల్యూ—క్షమింపఁదగదు. వీనికింతటి యౌద్ధత్యమా?

హెలే—పదవినుండి తొలఁగింపుము.

సెల్యూ—ఆశిక్ష చాలదు.

హెలే—పోనిమ్ము. రాజ్యమునుండి వెడలింపుము. చంపింప వలదు.

సెల్యూ—వీనివధించినఁగాని నాకోపాగ్ని చల్లాఱదు.

హెలే—ఆంటిగోనసు వీరుఁడు. ఆతఁడు తనయపరాధము నంగీకరించెను. తప్పక క్షమింపవలెను. దేశమునుండితొలఁగించినంజాలు.

ఆంటి—నాయందపరాధమున్నదని యంగీకరించెదఁగాని క్షమింపుమని ప్రార్థింపఁజాలను. నాకుఁ దగినంత శిక్ష విధింపవచ్చును.

హెలే—తండ్రీ! వానికొఱకు నేను ప్రార్థించుచున్నాను.

సెల్యూ—హేలేనా! అట్లుకోరవలదు.

హెలే—(పాదములపైఁబడి) తండ్రీ! క్షమింపకతప్పదు.

సెల్యూ—మంచిది. క్షమించితిని. ఆంటిగోనస్! వెడలిపొమ్ము. నాసామ్రాజ్యమున నీవు వసించిన మృత్యువు సంప్రాప్తించును. (భటులఁగని) వానివిడువుఁడు. పోనిండు బ్రతుకనిండు.

ఆంటి—(లజ్జించుచు నిష్క్రమించును.)

హెలే—తండ్రీ! నీవు క్షమించెదవని విశ్వసించితిని.

సెల్యూ—తల్లీ! ఈవృద్ధుఁడు నిన్నునాదరించునా?

హెలే—(మందహాసమున) ఈవిషయమున ధెమిస్టొక్లెస్సే మనినాఁడు.

సెల్యూ—ఏమియు లేదు. నీకేమియుఁ దెలియదు. సుఖముగ నిద్రింపుము.

(సెల్యూకసు నిష్క్రమించును.)

హెలే—నీయిష్టమే నాయిష్టము. నీయుపారప్రేమకు నే నేమి యొసంగఁగలను. నిన్నుఁ జంపనుద్యమించినవాని నే నెట్లువరింపఁగలను.

(నిష్క్రమించును.)

ద్వితీయదృశ్యము. స్థానము:—రణక్షేత్రసమీపమునశిబిరము.

కాలము:—రాత్రి.

(ప్రవేశము:—మురయుఁ జాణక్యుఁడు.)

ముర—రేపుయుద్ధమా ?

చాణ—అవును.

ముర—చంద్రగుప్తుఁడాక్రమింపఁజాలునా?

చాణ—నిశ్చయముగ నాక్రమింపఁగలఁడు, ఈయంశమింతకుఁ బూర్వము చెప్పియుంటినే? ఇపుడాసంశయ మెందుకు?

ముర—గురుదేవా! మనస్సమాధానముకొఱకు యుద్ధము వలనఁ గార్యము ఫలింపదని తోఁచుచున్నది.

చాణ—(ఆశ్చర్యమున) మురా! ఏమనుచుంటివి?

ముర—చంద్రగుప్తుఁడు, నందుఁడు నాకుమారులు. వారిరువురు నేకవృంతమునఁగల పుష్పములు. నాహృదయాకాశమునకు వారిరువురు సూర్యచంద్రులు. ప్రళయమున కోర్వఁజాలను. గురుదేవా! వలదు, కార్యములేదు. చంద్రగుప్తుఁడు భిక్షార్థియై యుండుఁగాక.

చాణ—అబలా! నీయభిప్రాయ మెఱింగితిని. వివాదము వలదనియు సామమునఁ గార్యమొనర్చిన మేలని నీతలంపు. అట్లున్నఁ దుఁ గానేరదు.

గీ. రాజు క్రౌర్యంబుఁ గౌటిల్య । మే జయించుఁ
బ్రజ్వలించిన సన్నిపా । తజ్వరంబు
ధ్వంసముంజేయఁ గాపాలి । వలయుఁగాక
యగునె వాసంతకుసుమాక । రౌషధమున?

ఇంతకు ఫలోన్ముఖసమయమున కీవిచారమేల? అంతయు సిద్ధమైనది. ఇపుడు నీనిరుత్సాహవాక్యముల నాలింప వేళలేదు. విళంబ మువలదు. శీఘ్రముగ నీశిబిరమునకుఁ బొమ్ము.

మురా—నిరుత్సాహవాక్యములా? నన్నింత తిరస్కరింపఁదగునా? గురుదేవా? ఈహృదయమున నేనేమిభరించుచున్నదానవో యెఱుంగరా! నేనెంత సహించితినో యెఱుంగరా?

చాణ—అంతయు నేనెఱుంగుదును. అబలవు. నీవేమెఱుంగుదువు. వైరిని కారాగృహంబున బంధించినంత కార్యమొనర్చి యనంతరము వానిరక్తము సహితముఁ గనులఁజూడ నిశ్చయించుకొనిన మనకిపుడీ నిరుత్సాహమేల? నీవేమెఱుంగుదువు. ఈహృదయమునఁ బ్రతిహింసాజ్వాల యెట్లు మండుచున్నదో నీవేమెఱుంగుదువు. యుద్ధ మనివార్యము. శిబిరమునకుఁ బొమ్ము.

మురా—అయిన గురుదేవా!

చాణ—(కఠోరస్వరమున) పలుకవలదు శీఘ్రముగ వెడలుము.

మురా—(భయమునటించుచు నిష్క్రమించును)

చాణ—(ఏకాకియై పాదచారణముఁ జేయుచు) ఊర్ణనాభచర్మము, సూకరముఖము, శవదహనగంధము, గార్దభధ్వనియు, నేరండతైలము, నామస్త్రిమకముతో నేకీభవించి సలసలమరగుచున్నట్లున్నది. పరివర్తనంబున, నూతనసృష్టి దృగ్గోచరమగుననుట నిశ్చయము. ఓయదృశ్య మహాశక్తీ! కుటిలా! మధురపూతిగంధమయమగు నీనాకి కాంశము నామూలమున నిర్వర్తింప నిశ్చయించితివా? (తెరవైపుఁజూచి) ఆపడుచున్న శిశిరబిందువులు, నానేత్రములకుస్ఫులింగములుగఁ గన్పట్టుచున్నవి. ఆకాశము, నాహృదయమువలె జ్వలించుచున్నది. నేనీజ్వాలాకలాపమునఁ బాదచారణముఁ జేయుచున్నాను. ఆజ్వలించుచున్న యగ్నిహోత్రమే, పరిశుద్ధవైదిక బ్రాహ్మణతేజము. (మందహాసముఁ జేయుచు) ఈకలియుగమున సహిత మొకమారు బ్రాహ్మణప్రతాపముగన్పట్టునా? (ఆకాశముఁజూచుచు) ప్రేయసీ! ముఖమున కుటిలమందహాసము నలంకరించి, భయంకరశిరముఁద్రిప్పుచు నానస చెప్పు

చుంటివా? ఔను. నిన్ను నేనెఱుంగుదు. సుందరీ! నీ ప్రేమకుబద్ధుండనై తుదకు వెంగలినైన నగుచుంగాక. నిన్ను విడువఁజాలను (తెరవైపుఁజూచి) ఎవఁడావచ్చుచున్నవాఁడు? ఓహో! కాత్యాయనుఁడా?

కాత్యా—(ప్రవేశించి) ఔను. నేనే.

చాణ—ఇంతరాత్రివేళ రాఁ గారణము?

కాత్యా—విశేషమున్నది. నందునివృద్ధమంత్రివచ్చెను.

చాణ—(తొందరపాటుతో) వచ్చెనా? అట్లయిన?

కాత్యా—సంధిఁగూర్చి ప్రసంగించెదను.

చాణ—ఏవిధముగ?

కాత్యా—అనేకాంశములఁగూర్చి ప్రసగించుచు "నన్నదమ్ములకిరువురకీరణమేమి? రాజ్యమిరువురకు విభాగించినమేలు. నందుఁడేమియుఁ దెలియనివాఁడు. తమ్ముని నేరము నన్న క్షమింపవలదా" యనెను.

చాణ—(నవ్వుచు) బాగుగనున్నది. మంచిది. చంద్రగుప్తుఁడా స్థలమున నుండెనా?

కాత్యా—ఉండెను.

చాణ—నందునివృద్ధమంత్రి మిక్కిలి విచక్షణుఁడు. చంద్రగుప్తుఁడేమైనఁబలికెనా!

కాత్యా—లేదు.

చాణ—నీవేమైనఁబలికితివా?

కాత్యా—నీతోఁ బ్రసంగించిన యనంతరము ప్రత్యుత్తర మిచ్చెదనని పల్కితిని.

చాణ—ఆతఁడు నాకడ కేలరారాదు?

కాత్యా—ఆతఁడు మీకడకురా నంగీకరింపలేదు.

చాణ—(తనలో) అశుభము గన్పట్టుచున్నది. పరాజయ మ

నివార్యమని తోఁచుచున్నది—మంచిది—

కాత్యా—నీయభిప్రాయమేమి?

చాణ—ఏమియు లేదు—"మనసాచింతితం కర్మవచసాన ప్రకాశయేత్"

కాత్యా—నేను నీమిత్రుఁడఁగదా?

చాణ—"సమిత్రే ప్యతివిశ్వసేత్" అందుచే నిపుడు నీతో నేమియుఁ జెప్పరాదు. సంధిమాత్రము పొసంగదు.

చాణ—నీవిపుడు నీశిబిరమునకుఁ బోవచ్చును. నేను నా ప్రేయసితో విమర్శింపవలసియున్నది.

కాత్యా—(ఆశ్చర్యముతో) ప్రేయసియా? నీకు భార్యయున్నదా?

చాణ—నీవెఱుంగవుగాక. (మందహాసమున) నాకొకసాని యున్నది.

కాత్యా—ఆఁ—నిశ్చయముగ—

చాణ—(అట్టహాసముఁ జేయును)

కాత్యా—(ఇంచుక కోపముం జూపును).

చాణ—నీవావృద్ధమంత్రి నెఱుఁగుదువా?

కాత్యా—ఎఱుంగ కేమి? బాగుగ నెఱుంగుదును. బాల్యమున మేమిరువుర మొక గురువువలన శాస్త్రముల నభ్యసించితిమి. మన్నో వి జ్ఞానమున నాతఁడపార శేముషీవంతుఁడు. అతఁడు కేవల మహర్నిశము సాంఖ్యముఁ బఠించును.

చాణ—నీవు పాణిని పఠించియుందువు.

కాత్యా—పరిహసించెదవా? పాణినీయ వ్యాకరణమున నా కొట్టకట్టసూత్రమున కనేక గూఢవ్యాఖ్యానములున్నవి.

చాణ—నీవావ్యాఖ్యానముల సారమంతయు నెఱుఁగ మ్రాడిఁ గోలియుందువు. నీపాణినితో నాకుఁబని లేదు.

కాత్యా—పాణిని నీవు నిరసించుచుంటివి.

చాణ—నందుఁడు నన్నుఁ గారాగృహంబున నేలబంధించెనో నే నెఱుంగుదు.

కాత్యా—ఎట్లు?

చాణ—నీపాణినీయజ్వాలయే యందుకుఁగారణము. నీవు పాణినీయమును భక్షించుచుందువని మాతఁడెఱింగెను. రాజ్యవివాద మునఁ బాణినియే నీకుఁగావలెను. యుద్ధమునందు సహితము పాణిని యే. అతివృష్టికైన, ననావృష్టికైనఁ బాణినియే. మహారాజునకు మ హారాజ్ఞికిఁ గలిగిన కలహమునకు సైతము పాణినియే. నీపాణినీయము నకు నందుఁడస్థిరుఁడయ్యెను.

కాత్యా—అస్థిరుఁడయ్యెనా? ఎట్లు?

చాణ—నీపాణినిచే రాజునకు శూలవేదన సంభవించెను శిరము భ్రమించెను. ఉపాయాంతరము లేకుండుటఁబట్టి నన్నతఁడు బంధింపవలసివచ్చెను. తుదకు నిన్నంతకుఁ దెచ్చినదదియే.

కాత్యా—ఎంతకుఁదెచ్చినది?

చాణ—విచక్షణబుద్ధిఁగలవాఁడు వ్యాకరణముఁబఠించి లోక మున మెలంగఁజాలఁడు.

కాత్యా—నీ వేమియు నెఱుంగవు. పాణినీయసూత్రములు—

చాణ—అవును. నీశిబిరమున కేగుము. చంద్రకేతుఁ డచట నుండునో చూడుము.

కాత్యా—చంద్రగుప్తుని శిబిరమున నున్నవాఁడు.

చాణ—నీపాణినీయసూత్రమున చంద్రకేతుని రక్షింపుము.

కాత్యా—పాణినీయమును నీవు నిరసింప—

చాణ—పొమ్ము. వానిఁబంపుము.

కాత్యా—అట్లొనర్చెదఁగాని పాణిని—

చాణ—నీపాణినికొకనమస్కారము. యుద్ధక్షేత్రమున రెండు జాముల రాత్రివేళ నీపాణినీయముతో నేమిపనియుండును. వానిని వేగముగ బంపుము; అత్యవసరము.

కాత్యా—సరియే. పాణినీయసూత్రము—

చాణ—పాణినియు, నీవు, నరకమున కేగుదురుగాక. పొమ్ము.

కాత్యా—పాణినీయము శుద్ధవ్యాకరణమని లోకవిశ్వాసము. పాణినీయసూత్రములయందు సహితము వేదాంతసారమున్నది.

చాణ—మాకు వానితోఁబనిలేదు. వెడలుము. వానిఁబంపుము.

కాత్యా—మంచిది. పోవుచున్నాను. (పోవుచు) నీవుపాణిని నవమానించితివి. ధర్మముగాదు. (దుఃఖించుచు నిష్క్రమించును.)

చాణ—కేవలము ప్రవృత్తిఁబట్టియే కార్యము జరుగుచున్నది. ప్రేయసీ! ఏమందువు? నందునివృద్ధమంత్రి ప్రయోగించిన చమత్కార మమోఘము. పరాజయమా? పర్యవసానమెట్లుండును? నేనుసహితము గ్రహించితిని. నీవు సహితమెఱుంగుదువు. వృద్ధమంత్రిమహాశయా! చాణక్యునకు నీవు చాలవు. ఇంతమాత్రమునకా నన్నుఁ దర్కింపఁజేసితివి?

(చంద్రకేతువుప్రవేశించి) మహాశయా! నమస్కారము.

చాణ—జయమగుఁగాక. అవును. నిన్ను రప్పించితిని.

చంద్రకే—ఆజ్ఞకు సిద్ధముగనున్నాను.

చాణ—రేపు యుద్ధము. జయము నిశ్చయము. నీవు ప్రాణములుగణింపకుండఁబోరాడిన—

చంద్రకే—గురుదేవా! అట్లు పలుకనేల ? నన్ను మీరు విశ్వసింపుఁడు.

చాణ—నీయందు విశ్వాసము లేకగాదు. చంద్రగుప్తుని విశ్వసింపఁజాలను.

చంద్రకే—ఎందుచేత?

చాణ—చంద్రగుప్తునకుఁగలయాంశ నొక యనిర్వాచ్యప్రవృత్తి సమీపించి యణంచుచున్నది. లక్షింపఁగా నొక మేఘము పాతాత్తుగ నావరించినట్లున్నది. వర్షింపదు, రెండుమూడు బిందువులుమాత్రము పడును. ఇట్లు గాకున్న చంద్రగుప్తునిశౌర్య మనివార్యము.

చంద్రకే—మీయాజ్ఞకు సిద్ధముగనున్న వాఁడను.

చాణ—మంచిది. రేపు యుద్ధము. అంతపర్యంత మతనిపార్శ్వమున నెల్లప్పుడు వేచియుండుము. యుద్ధమునందుసైత మతని విడువరాదు.

చంద్రకే—గురుదేవా! మీయాజ్ఞకుబద్ధుండను.

చాణ—నేను, మురయు, నాపర్వతసమీపమునఁ గలసేతుపార్శ్వమున మీవిజయైకవార్తకై ప్రతీక్షించుచుందుము.

చంద్రకే—చిత్తము.

చాణ—ఇఁకనీవుపొమ్ము.

చంద్రకే—(పోనుద్యమించుచుండ)

చాణ—మఱియు—

చంద్రకే—ఏమియాజ్ఞ ?

చాణ—చంద్రగుప్తుఁడు నిద్రించుచుండునా ?

చంద్రకే—అవును. గురుదేవా.

చాణ—ఊఁ......వానితోఁబనిలేదు. నిద్రింపనిమ్ము. మర

ను—ఆమెతో సహితము పనిలేదు. రేపు, ప్రత్యూషమునకుఁబూర్వమే మేలొల్కని, చంద్రగుప్తుని మేలొల్కలుపుము. మురమేలొల్కనిపూర్వమే మీరు రణయాత్రకుఁ బోవలయు. వెడలుము

చంద్రకే—మహాప్రసాదము—(నిష్క్రమించును)

చాణ—ఉదారయువకుఁడు. కేవలమజ్ఞాని ఇతరులకు సర్వస్వమొసంగుచున్నాఁడు. మూర్ఖా! చంద్రగుప్తుఁడు నీకేమగును ?......

(నిష్క్రమించును)

తృతీయదృశ్యము, స్థానము: హీరట్టుదేశమున నొక సౌధము; కాలము:-ప్రభాతము బంధితుండగు సెల్యూకసుతో నాటింగోనసు ప్రవేశించును.

ఆంటి—సెల్యూకస్! నేడు నీవు బంధితుఁడవైతివి.

సెల్యూ—అవును. ఎఱుంగుదును.

ఆంటి—నాఁటి దంభసంరంభములు నేఁడేమైనవి సార్వభౌమా?

సెల్యూ—నేనెప్పుడు దంభముఁజూపియుండను. యుద్ధమున జయాపజయంబులు స్వభావసిద్ధములు. అనేకయుద్ధములలో జయమొందితిని. నేఁడు నిచేజయింపఁబడితిని. తిరుగ యుద్ధమొనర్చిన—

ఆంటి— ఇఁక యుద్ధముతోఁబనిలేదు. ఇదియే తుదిపోరు.

సెల్యూ—ఇదియే తుదిపోరాటమా ? నీవు నన్ను వధింపవని భావించెదను.

ఆంటి—ఎంతమాట. నన్ను వధించెదనా ?

సెల్యూ—అట్లయిన నీవు నిశ్చయించినదేమి? నినేత్రములయందు హింసాహేతుకములగు చూపులు వెడలుచున్నవి. ముఖము పాండువర్ణమున విరాజిల్లుచున్నది. దంతఘర్షణమున వికృతరూపము ధరిం

చితివి. నీహృదయమున రాక్షససంకల్పముదయించినట్లున్నది. నీభీష ణాకారమున సర్వము విశదమగుచున్నది.

ఆంటి—నిన్ను వధింపను. మనము సుసభ్యులమగుయవనుల ము. యుద్ధమున నన్యోన్యము ఖడ్గములఁబ్రయోగించుచుము. ఘాతు కవ్యాఘ్రములఁబోలి పోరాడుదుము. యుద్ధాంతమున శత్రువును గాఢాంధకారగృహంబున జీవితపర్యంతము బంధింతుము. వధింపను గదా?

సెల్యూ—నన్నట్లుబంధించుటకుమూరు వధించుటయే మేలు.

ఆంటి—అట్లుగాదు, నిన్ను బంధించుటయే యోగ్యము. సూర్యకాంతియుఁ జొచ్చుటకు వలనుపడనిగృహమున నిన్ను సురక్షితము గఁ గాపాడఁగలను. అయ్యది హాత్యలోఁజేసను. సెల్యూకస్! నేను శైశవమునుండియుఁ బితృహీనుండను. భిక్షాటనంబున జీవింపుమని యీశ్వరుఁడీసృష్టిలో నన్ను విడచెను. కఠోరదారిద్ర్యభారమున, నిజశౌర్యమున దక్షుత్వముఁగలిగి, సేనాధ్యక్షుఁడనైతని. అయ్యది లజ్జాకరమా?

సెల్యూ—ఎప్పుడైన నేనట్లు పలికియుందునా?

ఆంటి—లేదు. లేదు. అయినను, సంసారమున నిట్టి యవిచారముగలదు. "నీతండ్రియెవ్వఁ"డని యెవఁడో ప్రశ్నించినపుడు నేను తగిన బ్రత్యుత్తరంబీయ లేకుండుటచే, నాతఁడునన్ను జారుఁడని పలికి యేవగించి, నన్ను సమాజేతరుఁజేసెను. నాతండ్రినేను నెఱుంగకుండ వచ్చునుగాని నీవలెనే యాతఁడుసహితము మానవుఁడై మానవాకారముఁదాల్చినవాఁడని యూహింపవలదా? జారజుండట. నాజన్మముఁ గూర్చి నాకు బాధ్యతలేదు నావాక్యములకు మాత్రము నేను బాధ్యుఁడను. నేనెన్నఁడైన నీచకార్యములఁజేసియుందునా?

సెల్యూ—లేదు.

ఆంటి—అట్లయిన నిప్పుడు పరిశంసింపవచ్చును. ఇప్పుడు నీకుమారిక, యీరాజపుత్రిక, యీయభిజాత్య, యీదురభిమానిని, నన్నేమనునో చూచెదఁగాక.

(అనంతరము బంధితయగు హెలేన రక్షకభటులతోఁ

బ్రవేశించును.)

హెలే—హా! తండ్రీ! (అని సెల్యూకసుపైఁబడును.)

సెల్యూ—హా. హెలేనా! (దుఃఖించును.)

ఆంటి—సార్వభౌమా! సాదరసంభావణము సంపూర్తియైనదా? మీయిరువుర కిదియే తుదిచూపు.

హెలే—తుదిచూపులనుచుంటివా?

ఆంటి—అవును. రాజాధిరాజకుమారీరత్నమా! ఆజన్మాంతము నీతండ్రి కారాగృహనివాసియై యుండును.

హెలే—విచారణకర్త యాజ్ఞాపించునట్లగుఁగదా?

ఆంటి—నీవు చెప్పవలసిన దేమైననున్నదా?

హెలే—చెప్పుట కేమున్నది! నీ వెఱింగినయాంశము నీకు జ్ఞప్తికిఁ దెచ్చెదను.

ఉ. ఓడుటయుం జయించుటయు నొప్పగు; నోడలుబండ్లవచ్చు; బం
డ్లోడలవచ్చు, నీ వెఱుఁగవో? విజిగీషనహించియాజిఁబో
రాడినవారెఱుంగరొ జయాపజయంబుల; నింతకింతనో
నాడుదురే విపత్తుల; మనోతిశయంబునకంతముండునే

వీరుఁడగువాఁడు వీరునియెడలఁ జూపఁదగు వీరాచరణము నీ వెఱుఁగవా? బంధితునకుఁ జేయఁదగిన మర్యాద జయశీలుఁడెఱుంగకుండునా? ఇప్పుడు నీయధికారముఁ గూర్చి చర్చించునవస్థలో లేని నేనేమి చెప్పఁగలను.

ఆంటి—ఇంతమాత్రమేనా? సెల్యూకస్! నీకుమారిక విశేష పితృభక్తిం జూపుచున్నది.

సెల్యూ—ఆంటిగోనస్! రాజకీయాంశములం గూర్చి నీవు ప్రసంగింపవచ్చుంగాక. తండ్రిబిడ్డలస్నేహముతో నీకేమిసంబంధమున్నది?

ఆంటి—నీగర్వమిప్పటికైన నణంగకున్నదా?

హెలే—ఆంటిగోనస్! నీవు నన్నిప్పుడేలరప్పించితివో నేనెఱుంగుదు. వామనుండు చంద్రునినందుకొనంబోవునట్లున్నది నీప్రయత్నము! నీవు మమ్ముజయించితివి. రాజ్యాధిపతివైతివి. నాహృదయసామ్రాజ్యమునకీవధిపతివి కాంజాలవు.

మ. బలవంతుండు జయించి దేహులను నిర్బంధించి దేహంబులన్
బలిమిన్ద్రుంపగవచ్చు; వారిహృదయస్వాతంత్ర్యమున్ బల్మినే
గెలువంజాలునె? నీవు నాయెడల లోంగిడించినన్ నామనో
బలమున్ నీవు జయింపంజాలుదువె? సంభావింపుమీధర్మమున్

తండ్రీ! నిశ్చింతతోనుండుము. నీవు వీరుండవు. నీవు గాఢాంధకారమయమగు గృహమునసైన నివసింపంగలవు. నాకీజన్మంబున నేంటికినీతో నెడబాటు సంభవించినది. తండ్రీ! అనుజ్ఞనిమ్ము. ఇదియేమి? దుఃఖించెదవా?

సెల్యూ—తల్లీ! దుఃఖింపను.

హెలే—తండ్రీ! ఈకారణమున మనయిరువురిదుఃఖము సమానమే. పురుషునివలె నీవు సహింపుము. స్త్రీవలె నేను సహించెదను. ఈయాంటిగోనస్ నాయందు—

ఆంటి—హెలెనా! నాయెడల నీకింతటిపట్టింపేల? నన్నుంబెండ్లాడుము, నీజనకుని దాసుండనై మెలంగెద. హెలెనా! అనుగ్రహింపుము.

హెలే—(వ్యంగ్యహాసమున) మూఢా! ప్రలోభముఁజూపి వనితాహృదయముఁ గైకొనఁ జూచితివా? మానినీమణిధర్మము ప్రభాతసూర్యునివలె భాస్వరమై, మృత్యువువలె కరాళమై, తల్లివలెఁబవిత్రమై వెలయునని యెఱుంగుము. ధూళి ముష్టినిడి నాహృదయముఁ గైకొనఁ దలంచుచుంటివి. ఇంకొకంతయు లభింపదు. నేను నిన్నే వగించెదను.

ఆంటి—ఇఁక నాదోష మేమియు లేదు. భటులారా! వీరిరువురఁ బ్రత్యేక గృహముల బంధింపుఁడు.

హెలే—తండ్రీ! అనుజ్ఞనిమ్ము.

సెల్యూ—హెలేనా! (దుఃఖించును.)

హెలే—ఇదియేమి? నీనేత్రములనా బాష్పములు రాలుట? వీరుఁడవయ్యు దుఃఖింపఁదగునా? నేను సహింపఁగలనా? తండ్రీ! ఆహారములేని శిశువును, నవమానింపఁబడినవృద్ధుని, పరిత్యక్తరోగిని, పదాహతమృతకళేబరము జూడవచ్చుఁగాని నీనేత్రములఁగల జలబిందువులఁ జూడరాదు. నేనేమి చేయఁగలను? నాస్వతంత్రాభిప్రాయముఁ జెప్పితిఁగాని, నేనుచేసినదేమి? కానిమ్ము. నేను నిన్ను వివాహమాడుదును. నీకు నేవిక్రయింపఁబడినదాసిని. నాతండ్రిని విడువుము.

సెల్యూ—వలదు. వలదు. హెలేనా! నరకమునకైన నేఁగెదంగాక; కన్యావిక్రయమున స్వాతంత్ర్యము గోరను. నేను యవనుఁడను. ఈక్షణకాలమునకు దౌర్బల్యము సహించెదనా? భటులారా! కారాగృహంబునకు రండు. మీయిష్టమువచ్చిన స్థలమునకు నన్ను గొనిపొండు. హేలేనా! హేలేనా! దయయుంచుము.

భటులు—(వారిరువురఁ బ్రత్యేకముగఁ గొంపోవుచుండ)

ఆంటి—(సింహాసనమునుండిదిగి) నిలువుఁడు నిలువుఁడు. సెల్యూకస్! నీవు విముక్తుఁడవైతివి. నే జారజుఁడనైనను, యవనుఁడనగుదు

గదా? నేను మిక్కిలి కఠినుఁడనైనను, మీదృశ్యముఁ జూచినంత దుఃఖముగలిగెఁడి. మహిమాయీ! హేలేనా! నీకు నేయోగ్యుఁడను గాను. సెల్యూకస్. ఈసింహాసనము నాక్రమింపుము.

(అనినిష్క్రమించును.)

(ఎల్లరునాశ్చర్యమున నిశ్చేష్టులై చూచుచుందురు. క్రమక్రమముగ యవనికజారును.)

చతుర్థదృశ్యము. స్థానము.—యుద్ధాంగణము. కాలము.—సంధ్య.

(స్త్రీసన్నివేశసమీపమునఁ జెలికత్తెలతో ఛాయప్రవేశించును.)

ఛాయ—ఈయుద్ధజయాపజయంబులకై నాహృదయము తల్లడిల్లుచున్నది. దూరమునుండి కేవలము రణకోలాహలము మాత్రము వినులఁ బడుచున్నది. వీరిరణోత్సాహముఁ జూడ నాహృదయము బ్రద్దలగుచున్నది.

ప్రథ—రాజకుమారీ! వీరికీయుత్సాహమేల?

ఛాయ—నేను నిదానించునది నీవు ప్రశ్నించినదే. (నిట్టూర్పు పుచ్చును.) ఆమహారాజునకుఁ దగినదానఁగాను మఱివిచారింపనేల?

ప్రథ—ఏమహారాజునకు?

ఛాయ—చంద్రగుప్తమహారాజునకు.

ద్వితీ—చంద్రగుప్తునిఁ బ్రేమించుచుంటివా?

ఛాయ—ప్రేమించుచుంటినో లేదో యెఱుంగను. నాహృదయముమాత్రమతనిపై నుండును. నేను నిన్నరాత్రి యెట్టి స్వప్నమున నుంటినో మీరెవ్వరైన నెఱుంగుదురా?

ద్వితీ—మేమెట్లెఱుంగఁగలము?

ఛాయ—అవును. వినుండు. నేనంట యాకసమున నెగసితినఁట. భూతలమున నొక్కచంద్రగుప్తుఁడు మాత్రమే కన్పట్టుచుండెనఁట. మఱియుఁ బయికేగుచుంటినఁట. క్రమక్రమముగఁ బ్రజ్వరిల్లుచున్నదియై

కన్పట్టుచుండెనఁట. చంద్రగుప్తుఁడు కేవలము మార్తాండునిఁబోలి వెలుంగుచుండెనఁట.

ద్వితీ—పవివిధమునఁ గ్రమక్రమముగ క్షీణించి మరణించెదవు.

ఛాయ—ఎందుచేత?

ద్వితీ—ఈరోగము చేత.

ఛాయ—ఈరోగమనఁగా నేరోగము ?

ద్వితీ—మదనరోగము.

ఛాయ—ఇదియు రోగమగునా ?

ద్వితీ—రోగమా! రోగమునుమించిన మహారోగమా!

ఛాయ—అతనిఁ దలఁచుకొనుచుఁ బ్రాణములఁ ద్యజించుటయే నాకుఁ గావలసినది.

(అంతచంద్రకేతువు ప్రవేశించును.)

ఛాయ—అన్నయ్యా! యుద్ధసమాచార మేమి?

చంద్రకే—నావాహనము వధిపఁబడినది. మఱియొండు గుఱ్ఱమునకై వచ్చితిని. (అనిపోవుచుండ)

ఛాయ—విశేష మేమి?

చంద్రకే—మాకుపరాజయము.

ఛాయ—ఆఁ—పరాజయమా—చంద్రగుప్తుఁడెచట?

చంద్రకే—ఆపదలో నున్న వాఁడు. నేనాతనిఁ గాపాడవలెను.

ఛాయ—నేను సహితము వచ్చెదను. నాగుఱ్ఱము సిద్ధమగునట్లాజ్ఞాపింపుము.

చంద్రకే—మంచిది. (నిష్క్రమించును.)

ఛాయ—మీరు శిబిరములఁ గాపాడుచుండుఁడు.

సఖులు—(ఇరువురు నిష్క్రమింతురు.)

ఛాయ—దైవమా! ఈసుయోగము ప్రాప్తించినందుకుఁ గార్యమీడేఱు నట్లనుగ్రహింపుము. అతని నేను రక్షించునట్లొనర్పుము. ఆతనిఁ గాపాడునిమిత్తము ప్రాణములనైన విసర్జించెదఁగాక. ఆతని నొక క్షణమైనఁ బ్రేమించిన నాజన్మము సార్థకంబగును.

చంద్రికే—ఛాయా! గుఱ్ఱములు సిద్ధముగ నున్నవి. (నిష్క్రమించును)

ఛాయ—నేను సిద్ధముగనే యున్నాను. ఓమహేశ్వరీ! నీవేశక్తిని దానవుల జయించితివో, యాశక్తిలో నొకకణ మనుగ్రహింపుము.

(నిష్క్రమించును.)

పంచమదృశ్యము.

(స్థానము:—సేతుసమీపమున నరణ్యము:—కాలము:—సంధ్య)

(చాణక్యుఁడు ప్రవేశించి) క్షుత్పీడిత శునకముల రణరంగమునకు విడిచితిని. వైరులగ క్తధారల యథేచ్ఛముగాఁ గ్రోలుచున్నవి. అప్పుడప్పుడు వ్యాఘ్రభల్లూకములు మానుషరక్తముఁ ద్రావుటగలదు. ఇపుడు మనుష్యులామృగములఁబోలి హింసాంధత్వమున నన్యోన్యరక్తధారలఁ గ్రోలుచున్నారు. దాహముతీరునట్లులేదు. జగత్సృష్టి జీవహింసాహేతుకమైనది—ఈసూర్యుఁడస్తమించెను. తిరుగ రేపుదయించును (తన్నుద్దేశించుకొని) ఈసూర్యుఁడట్లుదయింపక క్రమక్రమముగ శీర్ణమై ధూళిధూసరమగును.

(తెరవైపుజూచి) వచ్చుచున్నవారెవరు?

(కాత్యాయనుఁడు ప్రవేశించి) నేను—

చాణ—మంచిది, కాత్యాయనా! విశేషమేమి?

కాత్యా—మనకు పరాజయము సంభవించినది.

చాణ—పరాజయమా?

కాత్యా—చంద్రగుప్తుఁడోడి పలాయితుఁడయ్యెను. సైన్యము చెదరి పోవుచున్నది.

చాణ—చంద్రగుప్తుఁడు పలాయితుఁడయ్యెనా? ఎచటికి?

కాత్యా—నేనెఱుంగను.

చాణ—చంద్రకేతుఁ డెచట?

కాత్యా—ఎఱుంగను. వానియశ్వము మాత్రము చచ్చి పడియున్నది.

చాణ—ఇంతపర్యంతము నీవుచేయుచున్న పని యేమి?

కాత్యా—పర్వతముపైనుండి రణముఁ జూచుచుంటిని.

చాణ—రణముఁజూచుచుంటివా?—హస్తగతము, నిశ్చితము, సగు జయము—అహాహా!

కాత్యా—చంద్రగుప్తుఁడు తిరుగ వచ్చును.

చాణ—(ఆగ్రహమున) ఎందుకు? నీవిఁక వెడలుము. సైన్యమునకుత్సాహముఁగొల్పుము. చంద్రగుప్తుఁడు నూతనబలముతో వచ్చుచున్నాఁడని చెప్పుము. నామాటగా, జయము నిశ్చయమని, మనసైనికులకుఁ దెలియఁజేయుము. ఊఁ—శీఘ్రముగఁబొమ్ము.

కాత్యా—మంచిది. (నిష్క్రమించును.)

చాణ—"కంటకే నైవకంటక" మ్మను న్యాయము ప్రయోగింపఁదగును. ఇఁక చింతింపఁబని లేదు. మురా! మురా!

ముర—(ప్రవేశించి) గురుదేవ నియాజ్ఞ.

చాణ—బాగుగ నేడువఁగలవా?

ముర—అది యేమి?

చాణ—చంద్రగుప్తుఁడు వచ్చును. నీ వేడువవలయు.

ముర—(దుఃఖించుచు) హా కుమారా! (అని తెరవైపునకుఁబోవును.)

చాణ—ఇప్పుడు ప్రేమకుఁ గాలముగాదు. ఇప్పుడు నిష్ఠురమున కుఁదగిన సమయము. దుఃఖబాష్పములవసరము. అభినయమునకు సిద్ధముగనుండుము.

(అంత ముక్తాయుధుఁడై చంద్రగుప్తుఁడు ప్రవేశించును.)

చాణ—ఓహో! చంద్రగుప్తమహారాజుగారా? మురా! నీ కుమారునిఁ గౌఁగిలింపుము. వైరులజయించివచ్చినవాఁడు.

చంద్ర—గురుదేవా! అంతటిభాగ్యము నాకు లేదు

చాణ—అట్లనా! ఏమి?

చంద్ర—నేను రణక్షేత్రమునుండి పలాయనుఁడనై వచ్చిన వాఁడను.

చాణ—అసంభవము. మురాపుత్రుఁడు రణక్షేత్రమునఁ బలాయనుఁడగునా?

ముర—పలాయనుండవైవచ్చితివా? చావకుంటివా? భీరువా!

చాణ—క్షమింపుము. ఇదిక్షణకాలదౌర్బల్యము. చంద్రగుప్తా మనము పురుషులము. మనకిదితగదు. వేగముగ రణమునకుఁబొమ్ము.

చంద్ర—యుద్ధమునకుఁబోఁజాలను.

చాణ—పోఁజాలవా! ఎందుచేత?

చంద్ర—ప్రక్కఁబుట్టినవాని వధింపఁజాలను.

ముర—కాపురుషాధముఁడు నీసోదరుఁడా!

చంద్ర—నాసోదరుఁడు కాపురుషుఁడెట్లగును?

చాణ—నిన్ను దేశమునుండి వెడలించినవాఁడా నీసోదరుఁడు!

చంద్ర—ఆతఁడెవఁడైననేమి? నాసోదరుఁడు.

ముర—ఎవఁడు నీతల్లినవమానించెనోయాతఁడేనా నీతమ్ముఁడు? మాటలాడవేమి? నందవంశీయుఁడా! శూద్రాణిపుత్రుఁడా! నీవురా జ్యమునకనర్హుఁడవు.

చాణ—ఎవని రాజత్వము ధౌర్త్యమునఁ బరిపూర్ణమైయుండెనో!

చంద్ర—గురుదేవా! భ్రాతృవిరోధమునకు నన్నుఁ బురికొల్పఁ దగునా?

ఉ. నెత్తురుకూటికైయకట నెచ్చెలులన్ నిజసోదరాది స
గోత్రములన్వధించుటకు నొప్పకయున్నది వజ్రమయ్యు నా
చిత్తము; చేతులారఁ జలిచీమను నైతముచంపరాదు; నే
నిత్తఱి నా సహోదరుని నెట్లువధించెద బ్రాహ్మణోత్తమా!

చాణ—అవును. బాగుగ నేయున్నది. అర్జునునకు శ్రీకృష్ణుఁ డుపదేశించినది నీవెప్పుడైన వినియుందువా?

చంద్ర—క్షమింపుము గురుదేవా! శ్రీకృష్ణునియుక్తి నాహృదయమునకు సరిపడదు.

చాణ—(కోపముతో ఈపాశవమార్యావర్తమునకుఁ జెందును.) గీతారహస్యము నీవే మెఱుఁగుదువు? శాస్త్రచర్చ బ్రాహ్మణులకుఁ జెల్లుఁగాక.

చంద్ర—బ్రాహ్మణాధికారమును బ్రాహ్మణుఁడే యనుభవించుఁగాక. నేను సెలవుఁ గైకొనెదను.

చాణ—చంద్రగుప్తా! నీదౌర్బల్యము నెప్పుడెప్పుడు నిదానించుచుంటిని. రణమునందే యిట్టిదౌర్బల్యము పూర్తిగఁ గనంబడును. నీకొక్కరహస్యముఁ జెప్పెద వినుము కేవలము నిరాశాపరుండనై దినమంతయు వెచ్చింపుము. ఉష్ణాశ్రుజలముల రాత్రుల నుపధానముల నభిషిక్తములఁ జేయుము. ఒకప్పుడు ఘోరునేత్రపుటయు నొకవిలాసమే యగును గాని కర్మక్షేత్రమునందు నిల్చియున్నప్పుడుమాత్రము దౌర్బల్యముఁ జూపరాదు. అట్టిదౌర్బల్యముఁ జూపితివేని భూమి కంపించునట్లు శరీరము వడంకును. శతసంవత్సరములనుండి చేయుచున్న కార్య

ము వ్యర్థమగును. ముహూర్తకాలములో జీవితసాఫల్యము నిష్ఫలమగును. జీర్ణవస్త్రసమమగు దుర్మోహము హృదయమునుండి తొలంగిపును. యుద్ధమునకగ్రేసరుఁడవై నిలువుము.

చంద్ర—గురుదేవా! క్షమింపవలయును.

ముర—చంద్రగుప్తా! నీవు నాపుత్రుఁడవే? ఏనందుఁడు—

చంద్ర—అతని నీవేల క్షమింపరాదు.?

ముర—అవును. నేనెట్లు క్షమింపఁగలను. సర్వాంగములయందహర్నిశము శతవృశ్చికవిషజ్వాలఁబోలి, పరిభవాగ్ని జ్వలించుచున్నప్పుడు, శీతలముఁ జేయఁగలిగినది నందునిరక్తముగాక మఱియొండేమన్నది ?

చంద్ర— తల్లీ! శైశవమున నతనితో నేనెంతకాల మాటలాడితిని! అతనికి నేను నేర్పినయాటలెన్ని? ఇంతయేల? నీవు నందునిఁ బెంచి పెద్దఁజేసియుండవా? అతని నీవు ముద్దాడియుండవా? కుమారుఁడని యక్కునఁ జేర్చియుండవా? అతఁడు దుఃఖించునప్పుడు నిన్నోదార్చియుండవా? ఒకప్పుడాతఁడు గుఱ్ఱముపైనుండి బడినప్పుడేఁ గాపాడినందుకు నీవు నన్ను మెచ్చుకొనియుండవా? నేఁడాతని కోమలతరుణముఖముఁ గన్నార రణరంగమునఁ జూచితిని. హృదయము ద్రవీభూతమైనది. అతని లక్షించి ఖడ్గమెత్తి నేఁజంపఁబోవునప్పుడు నారక్తనాళములయందు పితృరక్తము ప్రవహించి హృదయమునుండి "వలదు వలదు. చంద్రగుప్తా!" యనుపలుకులు నాచెవులఁబడెను. నేనెట్లుచంపఁగలనమ్మా! అతఁడు నాతమ్ముఁడు. నే వధింపఁజాల.

ముర— నందుఁడు నీకుఁ దమ్ముఁడగుఁగాక. నాకేమగును ?

చంద్ర—నాకుఁదమ్ముఁడైనప్పుడు నీకుఁ గుమారుఁడగును. గర్భధారణము లేనంతమాత్రమునఁ గుమారుఁడు కాఁగూడదా? నందునిగన్నతల్లి గతించిన యనంతరము నీవు మాతృస్వరూపిణివై పెంచి పెద్ద

జేయలేదా? స్తన్యపాన మొసంగలేదా? వక్షమున ధరించి ముద్దాడ లేదా?

ముర—అందుచేతనే క్షమింపఁజాలను. లేకున్న క్షమించి యుందును. ఈయంశము లోకుఁడు మఱచినను నేను మఱువఁజాలను. చండాలుఁడగు వాచాలుఁడు నా కేశపాశముఁబట్టి లాఁగినప్పుడు— "శూద్రాణి రాజమాతా" యని సంతోషముల్లఘోషించునప్పుడు— ఆహా! నీతల్లికి సంభవించిన యవమానము నీయది కాదా? నీ వాలోచింపవలదా? „తల్లి„ యనుభావము నీకు సహింపకము లేకుండవలెనా?

చాణ—ఏకమాతృగర్భంబున జన్మించినను సంబంధమనునది లేదు. తల్లికంటె నతఁడు నీకధికుఁడా? జగతిలో నెయ్యది ప్రథమగణ్యమో నిదానింపవలదా? పుత్రుఁడు తల్లియవమానమునకు బాధ్యుఁడు కాఁజాలఁడా? (మురఁజూచి) దౌర్భాగ్యురాలా! ఏడువుము. భోరుమని యేడువుము. దిక్కు లేదని యేడువుము. పుత్రుఁడనువాఁడు లేఁడని యేడువుము. ఈనీకుమారుఁడు—శూద్రాణిపుత్రుఁడు—తల్లియన నేమియో యెఱుంగఁడు. జగతిలోఁగల పవిత్రవస్తువులలోఁ దల్లిని మించునది లేదని యెఱుంగఁడు.

చంద్ర—గురుదేవా! ఎఱుంగుదును.

చాణ—ఛీ! ఛీ! ఏమియు నెఱుంగవు. లేకున్న తల్లినిట్లు బాధించెదవా! ఏ నీశరీరము తల్లిశరీరములోనొకటియై మెలంగెనో!—ఏ నీ వొక ప్రాణమై, యొక హృదయమై, యొక నిశ్వాసమై, యొక యాత్మమై యుంటివో—పిమ్మట వేరైతివో—అగ్నిస్ఫులింగములవలె—సంగీతమూర్ఛనఁబోలి—చిరంతన ప్రహేళికా ప్రశ్నమువలె నున్న యే యమృత స్వరూపిణి, తనరక్తమును వక్షఃకటాహమునుండి దుగ్ధరూపమున నీకొసంగెనో—ఏ చంద్రవదన నీయధరమున మందహాసామృతమును నింపెనో—నీనాలుకకు భాష

యలవడఁ జేసెనో? ఏలలన, పరదేవతయై, ఏకాంతామణి వాణియై, నీ లలాటము నాశీర్వాదచుంబనముచేఁ బవిత్రముచేసి, నిరోగమును—శోకమును, దైన్యమును, నీవక్షమునుండి తొలంగింపఁ జేసెనో? ఏకృపా స్వరూపిణి నీమ్లానముఖము నుజ్జ్వలింపఁ జేయఁ దనప్రాణములనైన నర్పింప సిద్ధముగ నుండునో? ఏవెలఁది, స్నేహమందాకినియై శుష్క—తప్తసంసారమరుభూమిని శతధారలై ప్రవహించుచున్నదో, ఏబాలఁతి—మానవజీవితమునఁ బ్రభాతసూర్యునిఁ బోలి, యపార శుభ్రకరుణా కిరణములఁ బ్రసరింపఁ జేయునో, ఏపడఁతి—ప్రత్యుపకారనిస్పృహాత్మ నిన్నుఁ బెంచి పెద్దఁ జేసెనో—ఆమెయే యీమె. నీతల్లి—శూద్రాణి—

చంద్రి—గురుదేవా! రక్షింపుము. తమ్ముని వధింపఁజాలను.

ముర—చంద్రగుప్తా! నీకు నాకు సంబంధము లేదని నేఁటి కెఱిఁగితిని. నందుఁడు క్షత్రియుఁడు; నీవు క్షత్రియకుమారుఁడవు. నేను శూద్రాణిని. పాపవశమున నిన్ను గర్భమున ధరించితిని. నేనెవర్తను. నీవెవ్వఁడవు. నీకుఁ దల్లి లేదు. నాకుఁ గుమారుఁడు లేఁడు.

చంద్రి—పుత్త్రునిపై నింతటి నిష్ఠురము తగునా! తల్లివగుట యట్లుండ, నీవు రాజధర్మస్వరూపవు. నాయీశ్వరివి. నీయాజ్ఞ యనుల్లంఘనీయము నెఱుంగుదు.

ముర—అదియే నిశ్చయమైన యుద్ధమున కగ్రేసరుఁడవుగమ్ము. ఏమి? అట్లుంటివి? చంద్రగుప్తా! మాటలాడవేమి? (గద్గదస్వరమున దుఃఖించుచు) అవమానితయు—బ్రపీడితయు—బదాహతయునగు నీతల్లిని—శూద్రాణిని—నిన్నాజ్ఞాపించుచున్నదానను. నీయిష్టము.

చంద్రి—హా! ఎట్టివిషమావస్థ ఘటిల్లినది?

ఉ॥ దేవసమానుఁడైన గురు । దేవుని యాజ్ఞఁ దృణీకరించి నా
జీవనధాత్రి తల్లియు వచించిన పల్కుల ధిక్కరింపనా?
భావమునందు బాంధవముఁ బాసి సహోదరు సంహరింపనా?
దైవమ! యేమిచేయుటకుఁ ధైర్యము చాలదు మూఢచిత్తుఁడన్ 18

(విచారించుచు)

ఉ॥ ఈవిధి నేను చింతిలగ నేటికిఁ బూర్వము తండ్రియానతిన్
దైవసముండు భార్గవుఁడు తల్లినిఁ దమ్ములఁ జంపె వెండియున్
జీవులఁ జేసె; నాకటులు చెల్లునె? యాతని కేను సాటియే?
దైవమ! యేమిచేయుటకుఁ ధైర్యముచాలదు మూఢచిత్తుఁడన్ 19

వేయేల? (ఇంచుక యాలోచించు నట్లభినయించి) అవును నాకీతలంపులతో నేమిపని?

చం॥ గురువులుఁ దల్లిదండ్రులును గోరియొసంగిన యట్టియానతిన్
శిరమునఁదాల్చి కార్యములఁ జేయుట ధర్మము; తత్ఫలంబులో
నరయగరాదు. నాజనని యానతి నీగురుదేవు నానతిన్
దుర మొనరించెదన్ రిపులఁ ద్రుంచెద నావిధి నేనొనర్చెదన్ 20

దైవమా! సాక్షీభూతుఁడవై యుండుము. తల్లీ! చెప్పఁదగినదంతయుఁ జెప్పితి. నీయాజ్ఞ నాకనుల్లంఘనీయము. ఈకుటిలజగత్తున నాకు మార్గముఁజూపు విద్యుద్దీపశిఖవు నాజీవితాంధకారమునకు నీవు నక్షత్రమవు. సంసారసముద్రమున నీయాజ్ఞయను నౌకపై జీవింపవలసియున్నది. తల్లీ! నీకు లేని బాంధవ్యము నాకెందుకు? ఆశీర్వదింపుము. ఇప్పుడే యుద్ధమున కేగెద.

గీ॥ మద్భుజభ్రమితోద్దండ మండలాగ్ర
దళితరిపుశిరఃకోటీర గళితమణుల
ఘృణులు, భవదీయ పాదపంకేజములకు
నేఁడు నీరాజనంబు కా నిశ్చయముగఁ

ముర—ఇప్పుడు నీవు నాకుమారుఁడవు.

చాణ—నిశ్చయముగ నీవు నాశిష్యుఁడవు. దౌర్బల్యము హృదయమునుండి తొలఁగింపుము.

(తెరలో) ఇచ్చటే—ఇచ్చటే.

చాణ—వింటివా! వచ్చుచున్నారు. లెమ్ము. సిద్ధముగనుండుము. మేఘనిర్ముక్తసూర్యునిఁబోలి ద్విగుణీకృతతేజశ్శాలివై విరాజిల్లుము. అదిగో! తూర్యధ్వని. నీసేనాసమూహము వచ్చుచున్నట్లున్నది. భయములేదు. చంద్రగుప్తుఁడొకఁడే శతనందులకుఁదుల్యుఁడు. నా శిష్యుఁడొకనికిఁ జిక్కువాఁడుగాడు. చంద్రకేతువు నీకొఱకై నిరీక్షించుచుండును. వెడలుము. వెడలుము. జయమగుఁగాక.

(తెరలో తిరుగ) ఈయడవిలోనే.

చాణ—చంద్రగుప్తా! వింటివా? సిద్ధముగనుండుము. జయము నిశ్చయము. మురా! రమ్ము! (నిష్క్రమించును).

ముర—చంద్రగుప్తా! నాపాదధూళిఁగొనుము. (పాదధూళి నొసంగి నిష్క్రమించును.)

(మఱియొక ప్రక్కనుండి ఖడ్గహస్తుఁడై భటులతో నందుఁడు ప్రవేశించును.)

నందు—ఈ కాపురుషుఁడీ స్థలమున డాఁగియున్నవాఁడు, రండు ఆక్రమింపుఁడు. (ఆక్రమించును.)

చంద్ర—నీప్రాణములరక్షించుకొనుము. (అని ఖడ్గముఁబైకెత్తి (తనలో) దైవమా! శరీరము వణఁకుచున్నది. (ఉద్రేకించి భటులపైఁబడును. సైనికులుకొందఱు నేలపైఁగూలుదురు. కొందఱు చెదరి పరువిడుదురు. చంద్రగుప్తుఁడు నందునిపైఁబడును. చంద్రగుప్తుని ఖడ్గాఘాతమునకు నందునిఖడ్గము చేనుండిత్రుళ్లిపడును. చంద్రగుప్తుఁడు—నందునితలఁద్రుంప నుద్యమించును. నందుఁడు వలదని నివారించుచు) రక్షింపుము. రక్షింపుము. చంద్రగుప్తా!

చంద్రగు—(తనకత్తి దూరముగవిసరి) హా! తమ్ముఁడా! (నందునిఁగౌఁగిలించుకొనును) (అంత నందునిభటులిరువురు ప్రవేశించి చంద్రగుప్తునిఁబట్టుకొందురు. ఛాయయుఁ జంద్రకేతువుఁ బ్రవేశించి పోరాడి భటులఁజంపుదురు.)

చంద్రకే—ఛాయా! చూచుచుంటివేమి? నందునిశిరము నిక్కుమ్మడిఁచునుముము—కరుణించుటకిది తరుణముగాదు.

ఛాయ—(ఖడ్గమెత్తును.)

నందు—చంద్రగుప్తా! చచ్చితి. చచ్చితి.

చంద్రగు—వధింపవలదు. బంధింపుఁడు. (అని చంద్రగుప్తుఁడు నిష్క్రమించును.)

(చంద్రకేతువు, ఛాయయు నందునిబంధించి, నిష్క్రమింతురు.)

ద్వితీయాంకము సంపూర్ణము.

ప్రతిజ్ఞాచాణక్యము.

తృతీయాంకము.

ప్రథమదృశ్యము. స్థానము:—కారాగృహము. కాలము.—రాత్రి.

(నందుఁడు, వాచాలుఁడు కారాగృహంబునఁ దిరుగులాడుచుందురు.)

నందు—ఈభాగమంధకారమయమైయున్నది.

వాచా—అవును.

నందు—వాచాలా! జ్ఞప్తియున్నదా! ఇందే కాత్యాయనుని బంధించితిమి.

వాచా—అవును మహారాజా!

నందు—ఎంతటిభయానకము.

వాచా—మఱియు నీగృహంబుననే యతనిపుత్త్రులు వధింపఁబడిరి.

నందు—అబ్బ. అబ్బ. పరితాపమధికమగుచున్నది.

వాచా—మహారాజా! మనకింతకంటె నధికభయ మేముండును?

నందు—అది యెట్లు నిశ్చయింపఁగలము. అయినఁ జంద్రగుప్తుఁడు నన్ను వధింపఁగని యూహించెదను. వధింపఁదలఁచువాఁడు శీర్ణభ్రుకుటీకుటిలుండును, ప్రతిహింసాపరాయణుండును నగు బ్రాహ్మణుండు. మృగశాబకముపైఁ జెలరేగు శార్దూలముఁబోలి యానాఁడా బ్రాహ్మణుఁడు భయంకరుఁడైయుండెను.

వాచా—అట్లయిన భీతిల్ల వలసినదే.

నందు—అందుకు సందేహమా? నీకు భీతి లేకున్నదా?

వాచా—నాకేమియు భయము లేదు. మహారాజుగారినిమాత్రము చిత్రవధఁ జేయుదురు. ఇతరులపై వారికి ద్వేషమేల? నా భగిని విధవయగునను విచారమించుక నన్ను బాధించుచున్నది.

నందు—అట్లనా? నన్ను వధించి నిన్ను బ్రదుకనిచ్చెదరని యూహించుచుంటివా?

వాచా—అవును సందేహమేమి?

నందు—అట్లెన్నఁడు నూహింపవలదు.

వాచా—(భయముతో) ఆఁ—ఆఁ—ఏమనుచున్నారు?

నందు—జ్ఞప్తియున్నదా? మురకొప్పుబట్టుకొని యీడ్చితివి.

వాచా—అవును. మఱచితిని—చచ్చితిసిరా దైవమా!

నందు—నీవు చాణక్యపండితుని సహితమవమానించి కేశముఁబట్టి లాగితివి. నన్ను బ్రతుకనిచ్చినను, నిన్ను బ్రదుకనీయరు.

వాచా—ఆఁ—ఆఁ—మహారాజా! ప్రాణములు పోవుచున్నవయ్యా! (అనివడంకుచుండును.)

నందు—నన్ను బ్రతిమాలినలాభమేమి?

వాచా—పూర్వాభ్యాసమువలన బ్రతిమాలుచుంటిని.

నందు—నీవు చావకతప్పదు.

వాచా—పెండ్లాడకుంటిఁగాని లేకున్న—భార్య—విధవయై యుండును.

నందు—నీవు చచ్చిన విధవ యెవర్తె? నీకు భార్యలేదుగదా?

వాచా—ఈ దుఃఖములో నదియొకదుఃఖము. భార్యయుండిన నాకొఱకేడ్చుటకైనఁ బనికిరాదా?

నందు—నీవు చచ్చిన నేడ్చువారు లేరు.

వాచా—నాకున్న విచారమదియే. ఆలోచింపవలసిన విషయమే.

నందు—విపత్కాలమున సైతము నీవలన నవ్వువచ్చుచున్నది. ఆమాటకేమి? అంతఃపురపరివారము వృద్ధమంత్రిగృహమున భద్రముగ నుండునా?

వాచా—ఆహా! నిస్సందేహముగ.

నందు—(వినుటనభినయించి) ఆశబ్దమేమి?

వాచా—(కంపించుచు) తలుపు తెఱచినట్లున్నది?

(అంతరక్షకభటులతోఁ గాత్యాయనుఁడు ప్రవేశించును)

కాత్యా—ఓహో! మహారాజమహాశయా!

నందు—ఛీ! విశ్వాసఘాతుకా!

కాత్యా—నేను విశ్వాసఘాతుకుఁడనా?

నందు—సందేహమేమి? బాల్యమునుండియు నాతండ్రియన్న ముదిని—

కాత్యా—నీతండ్రి చంద్రగుప్తునకు సహితము తండ్రియే. నీ తండ్రిగారికి నేనెట్టి ఘోరముఁ జేయలేదు. అతని పుత్త్రులలో నొకనిపక్షముఁ జేరితిని.

నందు—అవును. అతని దాసీపుత్త్రునిపక్షముఁ జేరితివి. సిగ్గు

లేదా? చాణక్యుఁడు, నీవు, బ్రాహ్మణులై యుండియు—ఆర్యద్విజులై యుండియు,—కుటిలమున—ఆచార్య పార్వతీయసేనాసహాయమున క్షత్రియుని పదచ్యుతినిఁ జేసి, దాసీపుత్త్రుని సింహాసనమునఁ గూర్చుండఁ బెట్టితిరి. ఆహా! జారజుఁడు, శూద్రుఁడు, క్షుద్రుఁడు, దరిద్రుఁడు, మగధసింహాసనముపయిఁ గూర్చుండెను. మీజన్మములు పవిత్రము లైనవి.

కాత్యా—నందా! విశ్వాసఘాతుకకృత్యమెవనియందున్నది.

మ. అకటా! బాలకులన్ నిరీహులను, భద్రాకారులన్ నాదు పు
త్త్రకులన్ నాదుకులప్రదీపకులఁ గాఁ గారాబద్ధులన్ దిండి బె
ట్టకచంపింపవె నీవు నాయెదుట దుష్టా మూర్ఖ! విశ్వాసఘా
తుకుఁడెవ్వాఁడో యెఱుంగఁజాలక నన్నున్ దూషింతువే? ధర్మమే.

నాకుమారుల నేవిధమునఁ జంపించితివో యెఱుంగవా? అంధకార బంధురకారాగృహంబున బంధించి, చాలక, నిరాహారులఁగాఁ జేసి శుష్కింపఁజేసి చంపింపవా? ప్రతికుమారుఁడన్నముకొఱకై దుఃఖించి, దుఃఖించి, శోషిల్లి చనిపోవునప్పుడు, నినుశపించి, ననుఁజూచి 'తండ్రీ! ప్రతిక్రియకుఁ బూనుకొనుము' అని నన్ను బ్రతిమాలరా? వృద్ధత్వమున సంతానముఁ గోలుపోయినవారిదుఃఖము నీవేమెఱుంగుదువు? ఈసంసారమున; నీజగత్తులో పుత్త్రునితోఁదక్క నితరునితో నేమిపని యుండును? తండ్రి తనకీర్త్యపకీర్తులను, సంపద్దారిద్ర్యములను, పుత్త్రులపైఁ బెట్టిగతించును. నాపుత్త్రులఁజంపించినవానికిఁ బ్రతిక్రియ నేఁ జేయవలదా? నాభవిష్యత్కాలము శూన్యముఁ జేసితివి.

నందు—కాత్యాయనా! నాయందుదోషమున్నది. సంఘదోషమునఁ బామరుఁడనై యీఘోరకార్యమొనర్చితిని. ఇపుడు చింతించి పరితపించుచున్నాను.

కాత్యా—మహారాజా! ఆదిని నీకు నేనుపదేశింపలేదా?

వింటివా? రాజిట్లయినఁ బ్రజలేమిచేయఁగలరు?

నందు—క్షమింపుము. క్షమింపుము.

కాత్యా—నేనుక్షమించుటకు నేమున్నది, నేనిసంసారముఁద్యజించి సన్యాసినగుదు.

వాచా—ఉత్తమము. ఈసంసారము మంచిదికాదు. అందుచేతనే నేనవివాహితుఁడనై యున్నాను కాని—మన్మూ—లేక—నన్నుఁ గాపాడుము.

కాత్యా—నాకట్టి యధికారము లేదు. ఆయధికారము మంత్రిచాణక్యునిపైనున్నది.

నందు—ఆబ్రాహ్మణుఁడా మంత్రియయ్యెను?

కాత్యా—కేవలము మంత్రిమాత్రుఁడే గాడు. మహారాజునకు గురుదేవుఁడు.

నందు—శూద్రాణిజుఁడు మహారాజా? భిక్షుకదరిద్రబ్రాహ్మణుఁడు మంత్రియా? అట్లయిన సేనాధిపతి?

కాత్యా—మలయరాజు, చంద్రకేతువు.

నందు—బాగుగ నేయున్నది-నియందత్యాచార మొనర్చితిని. క్షమింపుము. ఈచంద్రగుప్తుని—ఈబ్రాహ్మణుని—ఈమురను, నేవగించెదను. నేను విముక్తుఁడనైన—

కాత్యా—ఎట్లయిన నీవు విముక్తిఁపవు.

వాచా—మంత్రిమహాశయా! నాకేమిదిక్కు?

కాత్యా—వాచాలా! నమ్ము! చాణక్యపండితుని యాజ్ఞయైనది.

వాచా—(వడంకుచు) నిశ్చయమే? అందుకావచ్చితివి?

కాత్యా—నిశ్చయము. నారాక యందుకే.

నందు—వాచాలునితో నతని కేమిపనియున్నది?

కాత్యా—నేనెఱుంగను—వాచాలా! రమ్ము.

వాచా—చిత్తము. మంత్రిమహాశయా! (నమస్కరించి) మహారాజా!

నందు—నేనేమి చేయఁగలను? వెడలుము.

వాచా—హృదయము కంపించుచున్నది. వానిఁజూచినఁ బ్రాణములుండునా ?

కాత్యా—అదియంతయు నాకుఁదెలియదు. వేగముగ రమ్ము.

వాచా—దైవమే దిక్కు (అని కాత్యాయనునితో నిష్క్రమించును.)

(యవనిక జారును.)

ద్వితీయదృశ్యము:—స్థానము చాణక్యుని కుటీరాభ్యంతరము.

కాలము:—రాత్రి—(చాణక్యుఁడు ప్రవేశించును.)

చాణ—ఈనాప్రతిహింసేచ్ఛయందు తీవ్రజ్వాలపుట్టుచున్నది. ఉత్తేజమువలనఁ గటూన్మాదము సంభవించుచున్నది. పతనము నిశ్చయము; స్వర్గమైన నరకమైన నాకువచ్చుఁగాక. స్వర్గచ్యుతుఁడనైన నరకమునకేగెదంగాక. ఈశ్వరా! నీవిపక్షమున నేను మెలఁగెద. నీపని నీవొర్పుము. నాపని నేనొనర్చెదను. నీయక్షయసౌందర్యమును నేనుద్వేషించుచున్నాను. పిశాచీ! నీపాపవర్మమున నన్నాచ్ఛాదింపుము. ఓయయదృశ్యమహాశక్తీ! నీకు నాయాత్మనువిక్రయించితిని. నిన్ను నే జేర్మించితి. నన్నుక్రీతదాసునిగ నంగీకరింపుము. నేను నీమధురాధరపీయుషపానంబున నమరుఁడనయ్యెద. నీవిషాక్తాలింగనమున నరకమున సుఖించెద. నన్నుమాత్రము విడువకుము. ప్రేయసీ! నాకరము గ్రహింపుము. దూరప్రదేశమున కేగుదము. మంచిది—

(అంతవాచాలునితోఁ గాత్యాయనుఁడు ప్రవేశించును.)

చాణ—కాత్యాయనా! ఎవఁడీతఁడు?

కాత్యా—ఇతఁడు నందునిస్యాలకుఁడు. వాచాలుఁడు.

చాణ—ఓహో! భగినీభాగ్యోదయుఁడా?

వాచా—(ఒదుగుచు వినముఁడై భక్తితో నమస్కరించును.)

చాణ—ఎంతటి బ్రాహ్మణభక్తి? ఒకప్పుడు నా కేశము బట్టి లాగితివి. జ్ఞప్తియున్నదా? భగిని భాగ్యవైభవాఢ్యా!

వాచా—ఎవరు? (వెనుకకుఁదిరిగిచూచును)

చాణ—ఇపుడు జ్ఞప్తియుండునా? మంచిది. నందునికుటుంబ మెచటనున్నది.

వాచా—నిజముఁ జెప్పవలసివచ్చిన—నాకేమియుఁ దెలియదు.

చాణ—(సక్రోధమున నీవెఱుంగుదువు.

వాచా—(గడగడవడంకుచు)ఎఱుంగుదు నేమో? ఆఁ—ఆఁ—ఎ—ఱుం—గుదును.

చాణ—ఎచ్చట?

వాచా—(వెనుకకుఁదిరుగును.)

చాణ—అటుచూచుటేమి? నీభాగినేయులతో నీభగిని యె చటనున్నది.

వాచా—మ—ల—య పర్వతమునఁ ఆఁ—అచ్చటే. అన్న తమాడను.

చాణ—(సక్రోధమున) అబద్ధము.

వాచా—(మెల్లగ) అ—బ—ద్ధమా?అబద్ధమాడనే ఏమో? ఆఁ—ఆఁ—అవును.

చాణ—నిశ్చయముఁ జెప్పుము. నిన్ను బహూకరించెదను.

వాచా—అట్లయిననిశ్చయముఁజెప్పెదను. పితాలయమున.

చాణ—మంచిది. కాత్యాయనా! సైన్యమచటికిఁబంపుము. వీ

నిని కారాగృహంబునకు వెడలింపుము. నందుని పరివారము లభించిన వీనిబహూకరించి విడిపింపుము. వీని పలుకనృతమైన, వీనికిఁగఠినశిక్ష విధించి వధింపుము.

వాచా—ప్రాణదండనమా? అబ్బ! మఱిబ్రతుక జాల; రక్షింపుము.

(అని గడగడవడంకి నేలఁగూలును.)

చాణ—నిశ్చయము.

వాచా—అట్లయిన—అబద్ధమాడను—వారచట లేరు?

చాణ—వాచాలా! బెబ్బులితో సరససల్లాపములాడుదువా?

వాచా—లేదు లేదు—అబ్బ—అబ్బ—పరితాపమధికముగనున్నది.—

చాణ—(కోపముతో)మూర్ఖా! చిత్రవధ చేయించెద—

వాచా—అబ్బ—అబ్బ—అంతమాటవద్దు—

చాణ—నిజముఁ జెప్పుము.

వాచా—(గద్గదస్వరముస)మం—త్రి—గృహమున.

చాణ—(ఇంచుకయాలోచించి) ఈసమాచారము నిశ్చయమైయుండవలెను—మంచిది—ఎవఁడు రాయుచ్చట?

(రక్షకభటులు ప్రవేశించి) ఆజ్ఞ.

(చాణ—వాచాలునిఁజూపి)వీనినిబంధింపుఁడు. ఈతఁడు చెప్పినది నిశ్చయమైన విడువుఁడు. లేకున్న వధింపుఁడు.

వాచా—నాకుదాహము మెండుగనున్నది. జలమునిప్పింపుఁడు.

చాణ—మంచిది. వీనికి జలమొసంగ వచ్చును

(రక్షకభటులతో వాచాలుఁడు పోవుచు) బ్రదుకుజీవుఁడా.

(అని నిష్క్రమించుచు)

చాణ—సంసారములో విడువఁదగిన పదార్థమేమియు లేదు. సంసారమునకు లగ్నమైన పాపాత్మునికి పురీష దుర్గంధము సహితము పారిజాత సౌరభమునలెఁ దోఁచును. కాత్యాయనా ! నీయభిప్రాయమేమి?

కాత్యా—మనుజుఁడెంతటి నీచస్థితికిఁ జ్యుతుఁడగునని తలంచెదను. లోకముట్లుండ—అత్యాచారాది ఘోరముల సహింపవచ్చునుగాని కృతఘ్నత్వము పరమాసహ్యము.

చాణ—మానవుని కృతఘ్నత్వమే చాణక్యుని రాజనీతిధర్మము. బంధువుని శత్రువుఁజేయుట, సోదరులకు విరోధముఁగల్పించుట, వారల హింసయందు ప్రవర్తింపఁజేయుట, స్వార్థపరత్వముఁ బ్రవర్తింపఁజేయుట, రాజనీతిధర్మములు—మఱియు—విష మనుమంద హాసము—విష పానీయము—వంచన—వ్యామోహము—మొదలగునవి చాణక్యుని రాజనీతిలోఁ బ్రసిద్ధికెక్కినవి. ఎందుచేతననఁగా "శఠే శఠాంత్సమాచరేత్"

కాత్యా—చాణక్య! నేను ప్రతిహింసకంధుఁడను. నీ రాజనీతి శుద్ధపరిపాకమును గ్రహింపఁజాలను.

చాణ—విశ్వాసఘాతుకకృత్యములకుఁ బ్రతిక్రియ నివల సర్వత్ర ప్రవర్తింపఁజేయుదును. శాఠ్యము నివభ్యసింపవలెను.

కాత్యా—కాని యిది యన్యాయము. పాణినీయసూత్రములో "నిర్వాణోవాతే" యనియున్నది అర్థమైనదా?

చాణ—అబ్బ ! నీ పాణినీయదుఃఖముఁ దిరుగఁదెచ్చిపెట్టకుము. ఇదియన్యాయమని యెవరనిరి.

కాత్యా—సంఘము.

చాణ—తృణీకరించుదును.

కాత్యా—వివేకమునకైనం దెలియదా?

చాణ—వివేకమా? కుసంస్కారము.

కాత్యా—ఈశ్వరుఁడు.

చాణ—ఎవఁడాయీశ్వరుఁడు? ఏఁడీ! లేఁడు లేఁడు.

కాత్యా—చాణక్యా! పర్వతగ్రహంబునుండిపడఁగలవు.

చాణ—పడినయెడల జగత్తునకది ప్రకాండమగునులాఘ్న పాతమగును. నేనునిద్రింపవలెను. సర్వము సిద్ధముఁ జేయుము. నీవిఁక వెడలుము.

కాత్యా—దేనిని సిద్ధముఁ జేయవలెను?

చాణ—యూపకాష్ఠమును—ఖడ్గమును—

కాత్యా—నందునిమాత్రము విడువుము.

చాణ—ఎట్లయిన నతనికి ముక్తియే సంభవించును. అంతయు సిద్ధమైనప్పుడందుగూర్చి విచారింపనేల? చూడుము—నాప్రేయసి కుటిలవిషమమందహాసామృతమును నాపై వెదఁజల్లుచున్నది. పొమ్ము—

కాత్యా—మంచిది— (నిష్క్రమించును)

చాణ—ఓయదృశ్యమహాశక్తీ! నన్ను నివేవిధముగ శిక్షించినను సంతోషమే. ఆహా! నీయీకుటిలదృష్టి, రక్తహాసము, దుర్గంధనిశ్వాసము, నెంతమధురముగనున్నవి! నిన్ను నేవిడువఁజాలను ప్రేయసీ! నీ వెంతటికుత్సితవే? నిన్ను నే ప్రేమించుకొలఁదియుముగ్ధుఁడనగుచున్నాను కృష్ణదావానలము సమస్తజగత్సౌందర్యమును దహింపఁజేయుచున్నది వనమందున్నవ్యాఘ్రము జంతుసంతతిని, భీకరవిస్ఫారితనేత్రములతోఁ జూచుచున్నది ఏమిభీషణము? ఏమిసౌందర్యము?

(నిష్క్రమించును)

తృతీయదృశ్యము. హీరట్టులో నొకసౌధము. కాలము: రాత్రి.

సెల్యూకసు పాదచారముఁ జేయుచుండును.

హేలేననిల్చియుండును.

సెల్యూ—సెకందరుచక్రవర్తి కవశిష్టమైన దిగ్విజయకార్యము నావలన సంపూర్తి యగును. చంద్రగుప్తా! ఒకసంవత్సరములో భారత వర్షమునంగలయవనుల యుపనివేశమునశింపఁ జేసితివిగదా? మంచిది. తగినప్రతిక్రియకుఁ బూనుకొనెదంగాక.

హేలే—తండ్రీ! నీవు భారతవర్షముజయింప నేల? ఆసియాఖం డార్ధభాగము నీసామ్రాజ్యముగదా? పృథ్వియంతట నీయశమునిండి యుండఁ జాలదా? సింధునది కావల సామ్రాజ్యాధిపతియైచంద్రగుప్తుఁ డు పాలించుచున్న వాఁడు. ఈపాటి దాని కింతటికన్నెఱ్ఱయేల ?

సెల్యూ—ఆతఁడు యవనుఁడా రాజ్యముఁ బాలించుటకు?

హేలే—ఎవఁడైననేమి? మనుజుఁడుగదా?

సెల్యూ—నాకజగంబున రెండుజాతులుమాత్రమేగలవు. సభ్యు లగుయవనులు. అసభ్యులగుబర్బరులు.

హేలే—తండ్రీ! యవనులుచాలకాలమువఱకీవిధముగఁ బా లింపఁజాలరు. వారిసూర్యుఁడస్తమించెను. ఇపుడు సంధ్యాసమయము వారికిసమీపించినది. నీకుజయము నందియము. సందియమన నేల! అప జయమునిశ్చయము.

సెల్యూ—నాకపజయమా? విజయశీలుఁడనని యెఱుంగవా?

హేలే—నీవు బంధింపఁ బడుదువు.

సెల్యూ—ఏమనుచుంటివి? నాకశుభముఁ గోరుదువా?

హేలే—నీవధర్మమునకుఁ బాల్పడుచుంటివి.

సెల్యూ—యుద్ధవిషయమున నీతో నెన్నఁడుఁదర్కింపరాదు. ఎరిష్టాటేలిస్సు చెప్పినదియేమన,

హెలే — చెప్పిన దేమి?

సెల్యూ — స్త్రీజాతితోఁ దర్కింపరాదని.

హెలే — ఆగ్రంథముఁ దెచ్చెదఁ జూపుము. (అనిపోవుచుండ)

సెల్యూ — వలదు. వలదు. ఎరిష్టపేనిస్సు — కాదు — తెమిష్టిక్లీస్సు చెప్పినట్లు తోఁచుచున్నది.

హెలే — ఇతఁడు రాజనీతిజ్ఞుఁడు. అతఁడిందుఁగూర్చి యేమనును?

సెల్యూ — అట్లయిన సెఫోక్లీసైయుండును.

హెలే — పోనిమ్ము. ఆగ్రంథముఁ దెచ్చెద. (అని వెడలును.)

సెల్యూ — కేవలము మౌర్ఖ్యము. నిజముఁ దలంచిన పైగ్రంథకర్తలెల్లరు నాకు సమానులే. పూర్వగ్రంథకర్తల నామములు రెంటి నుచ్చరించిన నామె మిన్నకుండుననితలంచితిని. ఈమె యాగ్రంథములన్నియుఁ జదివినది. మీఁదుమిక్కిలి సంస్కృతము సహితము పఠించుచున్నది (తెర వైపుజూచి) వచ్చుచున్నది. నిలువరాదు — (అని నిష్క్రమించును.)

హెలే — (గ్రంథములతోఁ బ్రవేశించి) తండ్రీ! (నల్గడలఁ జూచి) నిన్ను నేనువిడువను. రమ్ము చూపింపుము. (అని నిష్క్రమించి సెల్యూకసు హస్తముఁ బట్టుకొని ప్రవేశించి,) తండ్రీ! కూర్చుండుము. సెఫోక్లీసు చెప్పిన యాయంశముఁ జూపవలెను.

సెల్యూ — అబ్బ! బలాత్కారమా? నేను చూపింపను. నీవేమి చేయుదువు.

హెలే — అట్లయిన నీవావిధముగఁ బలుక నేల?

సెల్యూ — బుద్ధిలేక. చాలు. మంచిపనిచేసితివి. నీకేమియు దెలియదు. నీవు నాతో మాటలాడవలదు.

హెలే — ఏలమాటలాడరాదు? ఇట్లనఁదగునా? నీవుకోపించిన నాకు శ్రేయస్కరమగునా?

సెల్యూ — నాయందుదోషమున్నది. క్షమింపుము.

హెలే—తండ్రీ! నీయందుదోషముండునా? నాయందున్నది నీతో భాషింపఁదగనిదానను.

సెల్యూ—కాదు కాదు. తల్లీ! దోషము నాయందున్నది.

హెలే—(మందహాసముఁజేయుచు) అట్లయిన సభోక్లిసు ఇందు గూర్చి యేమియుఁ బలుకలేదా?

సెల్యూ—లేదు లేదు.

హెలే—అట్లయినఁ దర్కింపఁబని లేదు. అదియట్లుండ సెకందరు గూర్చి యొక వదంతి నా చెవులఁబడెను. నిజముగునా?

సెల్యూ—ఎట్టిది ?

హెలే—భారతవర్షమ జయింపవచ్చినప్పుడొక బ్రాహ్మణుని తో సెకందరు ప్రసంగింపఁగా నా బ్రాహ్మణుండు "సెకందరుసార్వభౌమా! భారతవర్షముజయించి నీవు చేయునది యేమి?" యని ప్రశ్నించెనఁట. చక్రవర్తి "యనంతరము చీనాదేశము" జయింతుననెనఁట. బ్రాహ్మణుఁడనంతరమును ప్రశ్నింపగా నతఁడాఫ్రికా దేశముజయింతుననెనఁట. అనంతరమైరోపా జయింతుననెనఁట. అంత బ్రాహ్మణుఁడనంతరమును ప్రశ్నింపగా నతఁడేమియుఁ బలుకఁజాలక యీభాగమంతయు నెల్లఆకు నొసంగెదననెనఁట. ఆపని యిప్పుడేలచేయరాదని బ్రాహ్మణుఁడు ప్రశ్నించెనఁట.

సెల్యూ—ఆ బ్రాహ్మణుఁడు కుక్షింభరుఁడు. మూర్ఖుఁడు.

హెలే—అతఁడు పరమదార్శనికుఁడు. అశకంతముండదని బోధించెను. దార్శనికుఁడగు డయోజనిసు సహితమిందుఁగూర్చి వివరించెను. జీవితప్రయోజనముఁగూర్చి బోధించెను.

సెల్యూ—ఇతఁడు మూర్ఖుఁడగు దార్శనికుఁడు.

హెలే—అవును. ఎల్లఋమూర్ఖులే. అందుచేఁగాఁబోలు సెకందరా బ్రాహ్మణుని స్వయముగఁజూచి "నేను భువనవిజయినగు చక్రి

వర్తిని. నీవు కోరునది యొసంగెద” ననఁగా—

సెల్యూ—చెప్పనక్కఱలేదు. అసమక్షింభరుఁడు రాజ్యాధిపత్య ము గోరియుండును.

హెలే—(నవ్వుచు) కాదు. కాదు. ఆబ్రాహ్మణుఁడతనిఁజూచి “నీవీరాద్రవ్యత్తివిడుపు” మని కోరెను.

సెల్యూ—ఆబ్రాహ్మణుఁడున్మత్తుఁడని చక్రవర్తి నిశ్చయించి యుండును.

హెలే.—అట్లుకాదు. సెకందరతనితో “నేను సెకందరుఁగాకున్న నట్లోనర్చియుందు” ననెను.

సెల్యూ—బాగుగఁజెప్పెను. సెకందరు చతురుఁడు. అహా. అహా. (అనినవ్వుచు నిష్క్రమించును.)

హెలే—ఆహా! మనుజుఁడు స్వార్థపరాయణుఁడు. పరసుఖము నిసుమంతయుఁ గోరడు. ఎప్పుడుఁబోరాటమునే కోరుచుండును. ఒకప్పుడీ భూమండలమునంతయు మ్రింగఁదలంచును. తల్లీ! వసుంధరా! ఇట్టిరాక్షసుల నేలభరించెదవు. ఈశ్వరుఁడీ దారుణసృష్టి కంత మాపాదించుఁగాక—(నిష్క్రమించును).

చతుర్థదృశ్యము. స్థానము:—గృహోద్యానము. కాలము.—సంధ్య—
(నదీతీరమున ఛాయ యేకాకినియై పాడుచు నుద్యానవనమున
విహరించుచుఁ బ్రవేశించును.)

చక్రవాకము. ఆదితాళము. (ఇంకాదయరాలేదా నాపై ననుకృతి ననుసరించి పాడునది).

ప॥ ప్రేమింపగచేలే కామించీ - భీమబలాఢ్యుని నామమెంచి॥
అ॥ వ్యోమసీమఁగాలు నలచంద్రుని-స్వర్గంబుఁబోలుమగధ నేలుపంద్రు॥
చ॥మందభాగ్యయా - కుందరదనఁగని - యానంద మొంది యనుభవిం
చునే॥

డెందమందు చింత సంతతము - నెంతంతో వగచి ప్రాణములో విడుతు
ఇందువదన! యేవేళం దలంచి నీమధుర నామమున్ వెతలంగుందితి;॥
చంద్రగుప్త శ్రీమాంగధేంద్ర - శాత్రవజనభీకరా! శ్రీకర!॥

చంద్రగు—(ప్రవేశించి) ఛాయా!

ఛాయ—(త్రుళ్ళిపడి) ఓహో! మహారాజుగారు.

చంద్రగు—చంద్రకేతు వచ్చుట?

ఛాయ—ఎఱుంగను. చూచివచ్చెదను.

చంద్రగు—వలదు. వలదు. నిలువు.

ఛాయ—(నిల్చి చూచుచుండును.)

చంద్ర— (స్థిరదృష్టి నామెం బరికించుచు) యుద్ధానంతరము నిన్నుం జూడంజాలకుంటిని.

ఛాయ—(నిస్తబ్ధమైయుండును.)

చంద్రగు—నీవు నాప్రాణముల రక్షించినదానవని యెఱుంగుదు. ఆకృతజ్ఞత నీకుం దెలుప సమయము ప్రాప్తింపకుండెను. నీయందు కృతజ్ఞుండనై యున్నాను.

ఛాయ—(మెల్లగ) ఈమాత్రమునకా?

చంద్రగు—నీకు నేం బ్రత్యుపకారముం జేయ—

ఛాయ—మహారాజా! ప్రత్యుపకారముతోం బ్రయోజనము లేదు. మేము పార్వతీయజాతివారము. ఉపకారము విక్రయించు నాగరకత మాయందు లేదు. అధిక కార్యములకుద్యమించువారముగాము. మహారాజుగారిని రక్షించుటం బట్టి మాజీవితము సార్థకమైనది. అధికము మాకక్కఱలేదు.

చంద్రగు—ఈకిశోరహృదయమున నింతటిమహత్వమున్నదా?

ఛాయ—మహారాజా! చిన్నప్పటినుండియు మృగయావిహార

ము. నాకలవడియున్నది. యుద్ధము నాకుజీవనము. వంచించుటయె ఱుంగను. ద్వైర్థి నా భావయందు లేదు.

చంద్రగు—ఛాయా!—

ఛాయ—మహారాజా! నాకెట్టి కాంక్షయు లేదు. (అని పోవు చుండ)

చంద్రగు—నిలువుము. నేనించుక యడుగవలసియున్నది. ప్రత్యుపకారనిస్పృహాతకుఁ గారణమేమి? ఇంతటి యుదాసీనమేల?

ఛాయ—(అస్ఫుటస్వరమున) ఉదాసీనమా? అనఁగా? (అని తలవంచుకొని) మహారాజా! తమరెప్పుడైన పర్వతశిఖరమునుండి సూర్యోదయముఁ జూచియుందురా?

చంద్రగు—చూచియుందును.

ఛాయ—మాజీవితమట్టిది. మఱియు నుజ్జ్వలఘనశ్యామలతఁ బోలి మాజీవితము కంపించుచుండును.

చంద్రగు—ఈవాక్యముల కర్థ మవ్యక్తముగనున్నది. అయిన నేమి?—ఆయుజ్జ్వలఘనశ్యామలతకుఁగల హృదయము తెలియకున్నది.

ఛాయ—మహారాజుగారి సౌజన్య మట్టిది. కేవలము కృష్ణదేహులమని పలుకరాదా? మహారాజా! మేఘ మెంతటి కృష్ణవర్ణము గలదైనను నంతస్సారముగలది. దానివక్షమునఁ జంచల నటించుచుండునని యెఱుంగరా? నాకు సహితము మానసమున్నది. నామానససరోవరమున నటించు నూహాతరంగము లెట్టివో గ్రహింపవలయుఁ గాక.

చంద్రగు—ఛాయా! నీవు నన్నుఁ బ్రేమించుచుంటివా? అది యసంభవమగునేమో?

ఛాయ—అసంభవమా? ఎందుచేత? మీరు మగధ దేశాధిపులు. నేను మలయదేశాధిపుసోదరిని. ఏల ప్రేమింపరాదు? నేను సంపూర్ణముగఁ ద్రికరణశుద్ధిగఁ బ్రేమించుచుంటిని—

(అనినిష్క్రమించును.)

చంద్రగు—ఆశ్చర్యము. ప్రాణములరక్షించి ప్రేమించినది. అంగీకరింపకున్న—స్త్రీచారిత్ర మపూర్వప్రణాళికఁ బోలినది—చాలకాలముక్రింద సింధునదీతీరమున—సెల్యూకసుకన్యకఁజూచి యీ హృదయమర్పించితిని. ఆమె నన్నుఁ బ్రేమించునా? ఆమె యవనబాలిక—అపూర్వసుందరి. మహానీలజలరాశిపై నవతరించినయుమఁబోలి కన్పట్టెఁగదా? అదియొక స్వప్నము. ఏమియీవిచారము—ఎంతవిచిత్రముగనున్నది!

ఉ. ఈమలయావనీశ్వరుస । కేఁగడుమిత్రుఁడ; వాని చెల్లెలే ।
కామిని, నన్ను యుద్ధమునఁ । గాచినదాపయి నన్వరించె; నే ।
నిమెంద్రుణీకరించి యువ । నేశ్వరుకన్యకగోరుచుంటి; నా ।
భామయుఁజొక్కసుందరుని । పై వలపూనెనొ? నన్వరించునో? ।
కామవికారమున్ దెలియ । గావశమే యవివేకశాలికిన్?

(అంతఁ జంద్రకేతువు ప్రవేశించెను.)

చంద్రగు—ఓహో! చంద్రకేతువు.

చంద్రకే—బంధూత్తమా! బ్రాహ్మణునియాజ్ఞానుసారముగ నేఁడు నందమహారాజుగారిని వధింపవలెను.

చంద్రగు—(ఆశ్చర్యమున) ఆఁ—అది యేమి? బ్రాహ్మణుని యాజ్ఞయా! నేనెవండను, మగధ రాజ్యాధిపతి యెవఁడు. నాకష్టమంతయుఁ గ్రుద్ధ బ్రాహ్మణకోపాగ్నికి నాహుతియగుటకా? చంద్రకేతూ

చంద్రకే—బంధూత్తమా!

చంద్రగు—నందుని వధింపరాదు. నాయాజ్ఞయని బ్రాహ్మణు నకుఁజెప్పుము. మహారాజు చంద్రగుప్తుని యాజ్ఞయనియు, వధింపరా దనియుఁ బలుకుము. వెడలుము.

చంద్రకే—(నిష్క్రమించును.)

చంద్రగు—ఈబ్రాహ్మణుని తలంపు నాకుఁ దెలియకున్నది. నాయనుమతి లేకుండ నెంతటికార్యమునకుఁ బూనుకొనినాఁడు? నేను సామ్రాజ్యాధిపతినా? లేక వానిచేతి కీలుబొమ్మనా?

ఛాయ—(ప్రవేశించి) మహారాజా! క్షమింపుము.

చంద్రగు—ఎందుకు?

ఛాయ—తెలియక యేమియో వచించినందుకు.

చంద్రగు—ప్రేమించి యేవగించుటేల?

ఛాయ—ప్రేమించుచుంటేగాని యేవగించుటలేదు. ఎవఁడు జాగ్రదవస్థయందు నాకు ధ్యానరూపియై యుండునో?—నిద్రావస్థయందు స్వప్నమై యుండునో?—ఇహలోకమున సంపత్స్వరూపియై యుండునో?—పరలోకమున స్వర్గమై యుండునో?—ఎవనిదర్శనము తీర్థసేవయో?—అట్టివాని నేవగింపఁదగునా?

చంద్రగు—అవును. నీవేల యేవగింతువు?

ఛాయ—అవును. మీరు నాయాహారమునకు క్షుత్తుఁబోలి, శయనమునందు నిద్రఁబోలి—వేయేల? సమస్తసమయములయందు మీరు నాలోనుండగా—

చంద్రగు—ఛాయా! (ఆమెచేయిఁబట్టుకొనును.)

ఛాయ—నన్ను స్పృశింపరాదు. మీస్పర్శమునకు నాశరీరము తటిల్లతాప్రవాహంబున మునుంగును. పాషాణపాత్రమునకు కాంస్య

పాత్రమువలె, నాయుస్త్రిష్కము బ్రద్దలగును. లేదు. లేను. నేను వ్యాదమును సహింపఁజాలను.

(అని నిష్క్రమించును.)

చంద్రగు—ఏమాశ్చర్యము! నేనీమెను సోదరియని భావించితినే. తుదకిట్లు పరిణమించినది—అత్యాశ్చర్యము.

(నిష్క్రమించును.)

పంచమదృశ్యము. కాలము:—రాత్రి; రక్షకభటులతో,
నందునితో కాత్యాయనునితో చాణక్యుఁడు
ప్రవేశించును.)

చాణ—(నందునిజూచి) భూతపూర్వ మహారాజా! ఈబ్రాహ్మణపరితాపమెఱింగితివా? దైవము మూర్ఖుఁడని తలంపకుము. భుజబలమును మించునది బుద్ధిబలమని యెఱుంగుము. పశుబలంబును విశ్వసింపకుము.

చం. లలనలవిప్రులన్ సుజను ఁ లన్ నిఱుపేదలమోసపుచ్చి, దో
ర్బలమునఁగొట్టి ఘోరముగ ఁ పద్ధతులన్ గను నేర్పరించి, ప
న్నులనుగ్రహించుచుఁ ప్రజల ఁ నొంచినఁబాపము రిత్తవోవునే?
ఫలమునుగాంచె నీవిపుడ ఁ పారమదజ్వరమంతరించఁగన్.

మహార్షులు మూర్ఖులుగారు. బ్రాహ్మణుల కసాధ్యమైనది లేదు. భారతవర్షమెంత కాలముండునో యంత కాలము బ్రాహ్మణపరితాపము నశింపకుండునని యెఱుంగుము.

నందు—ఈదంభప్రలాపములకా నన్ను రప్పించితివి?

చాణ—మంచిది. నీవీఖడ్గము నీయూపకాష్ఠముఁ జూచితివా? ఇపుడైన నిన్ను రప్పించుటకు హేతువు గ్రహింపుము. నీహృదయరక్తరంజితహస్తమునఁ గాని యీశిఖావలయము సంస్కరింపనని ప్రతినఁ గైకొనిన చాణక్యుఁడను. మఱచితివా?

నందు—ఏమీ! నన్ను వధించెదవా?

చాణ—నిరాఘాటముగ—నిస్సందేహముగ—

ఉ. రిక్కలు రాలుఁగాక, గ్రహరీతులు మాఱిన మాఱుఁగాక, న ల్దిక్కులుఁ గూలుఁగాక, రవితేజముఁ దప్పినఁ దప్పుఁగాక, ని న్నొక్కట ద్రొక్కి మిక్కుమనకుండఁగఁ గూలినడొక్కఁ జీల్చి నీ చిక్కనినల్లత్రోఁగడిగి చేతులఁ గేశము సంస్కరించెదన్.

నందు—దిక్కు లేనివాని వధించుట సనాతనధర్మమా?

చాణ—ఓరీ! బ్రాహ్మణద్వేషీ! బ్రాహ్మణునకు సనాతనధర్మము నీవుపదేశింపఁగలవా? ఇది హత్యగాదు. మరణదండము. నేను బ్రాహ్మణుఁడను. నీకు విధించుచున్నాను.

నందు—ఏయపరాధమునకు?

చాణ—బ్రహ్మహత్యాపరాధమునకు— బ్రాహ్మణునవమానించు నపరాధమునకు—నీవు దీనిహత్యయనినను నేను విచారమందను. ఈయధికారము నాకున్నది. నీవు గావించిన ప్రజాద్రోహమునకు మరణము విధించితిని, నందా! సిద్ధముగ నుండుము.

నందు—చాణక్యా! నేను కాత్యాయనుని యెడల, నీయెడలఁ జేసిన యపరాధమునకు క్షమింపుము.

చాణ—(అట్టహాసముఁ జేయుచు) అహ్హా! అక్షర మక్షరము ననుకూలించుచున్నది. నేను నాఁడు పలుకలేదా? ఒకప్పుడు నీవీబ్రాహ్మణుని పాదసన్నిధిఁ గూర్చుండి, ప్రాణదానముఁ జేయుమని వేడుదువనియు నేను గాపాడఁజాలననియు—

నందు—చాణక్యా! నేను ప్రాణదానముఁ గోరలేదు. నేను క్షత్రియుఁడను; బ్రాహ్మణప్రభుత్వమును మన్నింపను. శూద్రుని గణిం

పను. మృత్యుభయము నాకు లేదు. నీరక్తచక్షువులకు భీతిల్లి బ్రతుకఁ దలంపను. కాని నేనొనర్చిన యధర్మమునకు పశ్చాత్తాప మొందుచున్నాను—సహవాసదోషము నన్నింతకుఁ దెచ్చినది. నన్ను క్షమింపుము. కాత్యాయనా !—

కాత్యా—(దుఃఖించుచు) మహారాజా ! నేను క్షమించితిని.

చాణ—కాత్యాయనా! క్షమ పనికిరాదు. పృథ్విలో నొకఁడొకని క్షమింపఁజాలఁడు. ఎట్టివానికైనఁ గర్మానుభవము తప్పదు. హృదయమునఁ గోపాగ్నిహోత్రము జ్వలించుచున్నప్పుడది నీశత్రువు బాష్పములచేఁగాని చల్లాఱదు. అనుతాపము మిథ్యయైన, క్షమసహితము మిథ్యయగును. శాంతి, సముఖమునఁ గనఁబడనప్పుడు పశ్చాత్తాపమునకుఁ బ్రమాణము లేదు.

కాత్యా—నందుఁడజ్ఞాని—బాలకుఁడు—

చాణ—అజ్ఞానియగుఁగాక; బాలకుఁడగుఁ గాక. అజ్ఞానియైన, బాలకుఁడైన, నగ్నిహోత్రముఁదాకినప్పుడు కాలకుండునా ? అగ్ని తనధర్మగుణమునద్వి విధములఁ బరిణమించునా?

కాత్యా—అవునుగాని—పాణిని—

చాణ—(కోపోద్రేకమున) తిరుగ పాణిని యని వదరెదవేల? కాత్యాయనా ! నీవీతరుణమునఁ బాణినిఁగూర్చి వచించిన శిక్షించెదను.

కాత్యా—పోనిమ్ము. నందునిక్షమి—

చాణ—పనికిరాదు. కాత్యాయనా ! ఖడ్గముఁబూనుము. నీవీతని స్వహస్తములతో వధింపవలెను.

కాత్యా—ఆఁ—నేనా?

చాణ—అవును. నీవే. పుత్రహత్యకుఁ బ్రతిక్రియఁజేయుము. కాత్యాయనా ! మఱచితివా? నీకుమారులను, భద్రాకారులను, నిరాహారులై యాహాకారముఁ జేయువారలను, దీనులను, నిష్పంద, నిరి

మేమ నేతున్రిలను, కరాళమృత్యుముద్రాంకితులఁగాఁ జేసియుండఁడా? ఆమృత్యువు నీవు ప్రత్యక్షముగఁ జూడలేదా? నీవు వారిఁ గన్నతండ్రివి గావా? ప్రతిక్రియకుఁ బూనుకొనుము.

కాత్యా—(ఖడ్గముఁ గైకొనును)

చాణ—విళంబమున కిది తరుణముగాదు. భటులారా! నందుని శిర మీ యూపకాష్ఠముపైఁ బెట్టుఁడు.

భటులు—(అట్లు చేయుదురు.)

చాణ—భూతపూర్వనందమహారాజా! సిద్ధముగనున్నావా? ఊఁ—ఊఁ—కాత్యాయనా!

కాత్యా—(ఖడ్గముతో యూపకాష్ఠమును సమీపించును.)

చాణ—నందమహారాజా! ఇది బ్రాహ్మణకృత్యముగాదు. నేనేమిచేయఁగలను. నేఁడిట్టిప్రయోజనము సంభవించినది. నేఁడు బ్రాహ్మణునకుఁ దపశ్శక్తి లేదు. నేఁడు ద్వితీయపరశురామునిఁ బోలి భరతవర్షమును నిక్షత్రియముఁ జేయఁజాలుదు. కపిలునివలెఁ గ్రుద్ధదృష్టిమాత్రమున నందవంశమును భస్మముఁ జేయఁజాలి యుందును. ఇది కలియుగము గుట నట్లు సంభవింపనేరదు. అందుచే ఖడ్గ మావశ్యకమైనది. కలియుగ మెంతటి పాపయుగమైనను, భరతవర్ష మొకమారు బ్రాహ్మణప్రతాపముఁ జూచుఁగాక. (కాత్యాయనునిఁ జూచి) ఊఁ—ఊఁ—వధింపుము—ఆఁ—ఆఁ—తాళుము—తాళుము. (నందునిఁ జూచి) నందమహారాజా ఈశుభవార్తవిని చావుము. నీవంశము ధ్వంసమైనది—పిండోదకక్రియలకు నొక్కపురుగైన లేదు. నందవంశము నిర్మూలమైనదని యెఱుంగుము.

నందుఁడు—(దుఃఖించును.)

చాణ—(కాత్యాయనునితో) ఊఁ—ఊఁ—కానిమ్ము.

కాత్యా—(ఖడ్గమెత్తును.)

(చంద్రకేతువు శీఘ్రముగఁ బ్రవేశించి) తాళుము. తాళుము. చంద్రగుప్తమహారాజుగారియాజ్ఞ. ఖడ్గముదింపుము.

చాణ—చంద్రకేతూ! ఇది యేమి?

చంద్రకేతు—రాజాజ్ఞ.

కాత్యా—(ఖడ్గముదింపును)

చాణ—అట్లనా? ఎఱుంగుదు. ఈయాజ్ఞ నాకుఁ జెల్లదు. (కాత్యాయనునిఁజూచి) చూచుచుంటివేమి? వధింపుము.

చంద్రకే—గురుదేవా! రాజాజ్ఞ యమోఘము. వధింపరాదు.

చాణ—గురుదేవునియాజ్ఞ. కాత్యాయనా! వధింపుము.

చంద్రకే—అట్లయిన మహారాజు స్వయముగవచ్చుఁగాక. అంతపర్యంతము వధింపరాదు. రాజాజ్ఞ నేఁ బాలింపకతప్పదు. రక్షకభటులారా! దూరముగ నుండుఁడు. తొలంగుఁడు.

చాణ—వలనుపడదు. వధింపక తప్పదు.

చంద్రకే—(తెరవైపుఁజూచి) వీరబలా! ఇటు రమ్ము.

(భటులతో వీరబలుఁడు ప్రవేశించును.)

చంద్రకే—భటులారా! మహారాజువచ్చుపర్యంత మీనంద మహారాజునురక్షింపవలెను. వీరబలా! నీవు మహారాజుగారికీ యుదంతమంతయు విన్నవించి స్వయముగ రావలసియుండుననని చెప్పుము.

వీర—మహాప్రసాదము. (నిష్క్రమించును.)

చాణ—కాత్యాయనా! ఖడ్గముఁబైకెత్తి తిరుగ దింపితివేమి? మృణ్మయాకారముఁ దాల్చితివేమి? ఆఖడ్గము నాకిమ్ము.

ఉ. నాకొకఁడాకయైనఁ బను లె నాల్గుజగంబులు నాకుకోపమన్
గాకలమ్రగ్గవే? యుడుగణంబులురాలవె? నేఁడుచూచెదం

గాక యెవండు నన్ను సరి ♦ కట్టఁగఁజాలునొ? నీదుఖడ్గముఁ
గైకొని నేవధించెదను ♦ కాకులు గ్రద్దలు సంతసింపగన్

(అని ఖడ్గముఁ గైకొనఁ బోవును.)

చంద్రకే—(చాణక్యునిపాదములపైఁబడి) నేను బ్రాహ్మణునకు నమస్కరించెదను. రాజాజ్ఞఁ బాలించెదను.

చాణ—కాత్యాయనా! వధింపుము.

కాత్యా—(ఖడ్గమెత్తును.)

చంద్రకే—కాత్యాయనా! రాజాజ్ఞ యమోఘము.

కాత్యా—(ఖడ్గము దింపును.)

చాణ—కాత్యాయనా! నీవు నాయాజ్ఞఁ బాలింపవలెను. ఎవఁడు చంద్రగుప్తుని సింహాసనముపైఁ గూర్చుండఁబెట్టెనో యాబ్రాహ్మణుఁడు తిరుగ చంద్రగుప్తుని పదచ్యుతునిఁ జేయఁగలఁడు. కాత్యాయనా! చూచుచుంటివేమి? వధింపుము.

కాత్యా—(ఖడ్గమెత్తును)

చంద్రకే—కాత్యాయనా! రాజాజ్ఞ యమోఘమని యెఱుంగవా? బ్రహ్మహత్యకైన వెనుదీయక రాజాజ్ఞఁ బాలించి తీరెదను. త్రిమూర్తులైనను నెదిరించి నావిధి నేనొనర్చెదను.

(అంత శీఘ్రగమనమున మురప్రవేశించి) బ్రహ్మహత్యకుఁ దోడు స్త్రీహత్యయు సంభవించును. కాత్యాయనా! వధింపుము.

చంద్రకే—(కంపించుచు) తల్లీ!

ముర—అవును. రాజాజ్ఞను మించినది నాయాజ్ఞ. వధింపక తప్పదు.

చంద్రకే—తల్లీ! నందుని క్షమింపవలెను.

ముర—(వ్యంగ్యహాసముతో) క్షమయా? అసంభవము. క్ష-

ద్రాణికిక్షమయెఱుంగదు. క్షమ బ్రాహ్మణధర్మము. బ్రాహ్మణేతరులకు క్షమయనునది లేదు.

చంద్రకే—క్షమ మానవధర్మము. ఒక బ్రాహ్మణునకేగాదు. క్షమావహించుట యపారసుఖము. క్షమ సర్వత్రి యుండఁదగినది. ఈ క్షమ స్వర్గమునుండి ప్రవహించు భాగీరథీ పవిత్రజలముఁ బోలి సంసారసాగరమున సంగమించుచున్నది. ఎల్లరు నాపవిత్రసాగర సంగమమున జలకమాడి పవిత్రులై యుండవలెను. పరమాత్ముని క్షమ యనేకవిధంబుల ననేకరూపములతో మర్త్యలోకమున తీన మగుచున్నది. రోగమునం దీక్షమయే యారోగ్యరూపిణియై వచ్చి మనల రక్షించుచున్నది. శోకమునందీక్షమ. విస్మృతిరూపిణియై మనలఁగాపాడుచున్నది. దారిద్ర్యమున నీక్షమయే, సహిష్ణుతారూపిణియై పరితృప్తిఁ గల్పించుచున్నది. శైశవమున, సంతతినెల్ల నీక్షమయే తల్లితోనేకీభవించి పెంచి పెద్దచేయుచున్నది. తల్లీ! క్షమింపుము.

(అని మురపాదములపైఁ బడును.)

చాణ—క్షమఁ గూర్చి యధికముగ నుపన్యసించితివి క్షమ గొప్పదియే యగుఁగాని క్షమించుటకుఁ దగినంతకారణ ముండ వలదా?

సీ, ధర్మమార్గము రాజు కె దప్పరాదనునీతి
బోధించు పెద్దల కె బాధపెట్టి
"అదియేమి? ధర్మమా" కె యనువారలంబట్టి
కారాగృహంబున కె గట్టికొట్టి
"ప్రజలీయఁ జాలరు కె పన్నులహెచ్చింప
వలదను" నుద్యోగి కె పరులఁదిట్టి
"ఘోరశాసనముల కె కోరువఁజాలమో
యనికుందుస్త్రీలపై కె నతిచరించి;

గీ. బ్రాహ్మణద్వేషమెల్లెడఁ బాదుకొల్పి;
పాడిఁ జెప్పిన వధియించి ప్రజలతోడ
"మఱచిపొండు క్షమింపుఁడు మాన్యులార"
యనిన రాజమాత్రుండు క్షత్రియార్హుఁడగునె?

ముర—చంద్రకేతూ! నేను క్షమింపఁజాలను. నందుని యీయవస్థలోఁ జూచితిని. ఈతని మ్లానాధోముఖముఁ గనులార వీక్షించితిని. నాకన్నీరు మాత్ర మతనిఁ జూడకుండఁ జేయుచున్నది. నందా! శూద్రాణిదుగ్ధములు క్షత్రియాణిదుగ్ధములకంటె నెంతమధురముగ నుండునో యెఱుంగుదువా? శూద్రాణిస్నేహము, క్షత్రియాణిస్నేహముకంటె నెంతశుద్ధమైనది. శూద్రాణిని, గణికను, నేనుక్షమింపఁజాలను. కాత్యాయనా! చూచుచుంటివేమి వధింపుము. ఊఁ—వధింపుము.

చంద్రకే—తల్లీ! వలనుపడదు. రాజాజ్ఞ.

ముర—ఎవఁడారాజు. నీరాజు చంద్రగుప్తుఁడు శూద్రాణికి కాదు—గణికకుఁబుట్టినవాఁడు. చంద్రగుప్తునియాజ్ఞ—గురుదేవుఁడు కాఁ వానితల్లి కాఁ—కాత్యాయనా! నాయాజ్ఞయైనది. వధింపుము.

చంద్రకే—నాకీతావున పరాజయము గలిగినది—స్త్రీయెడ నేనర్భకుఁడనైతిని. (అనిమురపాదములపైఁ గరవాలముఁ బడవైచి) తల్లీ! నిన్నువారింప నాకు సాధ్యముగాకున్నది.

చాణ—కాత్యాయనా! ప్రాణమున్నదా లేదా? చూచుచుంటివేమి? వధింపుము—ఊఁ—నీపుత్రులఁజంపినవానివధింపుము.

కాత్యా—నారాయణా. నారాయణా. (ఖడ్గమెత్తి నందుని శీర్షముఁ దునుమును.)

చాణ—(అట్టహాసముఁ జేయుచు) అహాహా! ప్రతిహింస సం

పూర్ణముగఁ గొనసాగినది. (అని నందుని రక్తము చేతులతో నద్ది, శఖను బంధించి, నిష్క్రమించును.)

కాత్యా—నా సంతాన సప్తకమును వధించి వానికిఁ బ్రతిక్రియ నిర్వర్తించితిని. (అనంతరము చంద్రగుప్తుఁడు ప్రవేశించి) ఇది యేమి యీ ఘోరము?

ముర—ఈ ముఖమునకే పాలొసంగితిని. ఈ శరీరము నే పెంచితిని. ఏమైన నేమి? తుదకిట్లు పరిణమించినది.

చంద్రగు—వధించినవారెవరు?

కాత్యా—నేను.

చంద్రగు—ఎవనియాజ్ఞపై-

మురా—నాయాజ్ఞపై— గురుదేవుని యాజ్ఞపై- కాత్యాయనా! నీయందు దోషమేమున్నది.

చంద్రగు—కాత్యాయనా! రాజాజ్ఞఁ దిరస్కరించితివి.

కాత్యా—అవును.

చంద్రగు—బ్రాహ్మణుఁడవధ్యుండు. నీవు నారాజ్యమునుండి వెడలుము.

కాత్యా—మహారాజా!

చంద్రగు—ఏమియు వినఁదలంచుకొనలేదు. చలిచీమయు నాయాజ్ఞఁ బాలింపవలెను. ఊఁ—వెడలుము—వెడలుము.

కాత్యా—అట్లనా? మంచిది- (అని నిష్క్రమించును.)

చంద్రగు—చంద్రకేతూ!

చంద్రకే—మహారాజా! కోటివీరులెదురించినను రాజాజ్ఞఁ బాలించి తీరెదను గాని స్త్రీసన్నిధిని మాత్రమట్లు చేయఁజాలను.

చంద్రగు—తల్లీ!

ముర.—కుమారా! నాయపరాధమును క్షమింపుము.

చంద్రగు—అమ్మా! తల్లియపరాధము పుత్త్రునిది. "జననీజన్మభూమిశ్చ స్వర్గాదపిగరీయసీ" యనిగదా పెద్దలవాక్యము. నిన్నేమనఁగలను. (అనినందనుని శీర్షముఁబట్టుకొని కన్నీరు దుడుచుకొనుచు నిష్క్రమించును. అనంతరమెల్లరు నిష్క్రమింతురు.)

(యవనిక జాఱును)

తృతీయాంకము సంపూర్ణము.



ప్రతిజ్ఞాచాణక్యము.

చతుర్థాంకము.

ప్రథమదృశ్యము. స్థానము:—కుటీరము. కాలము:—సాయంకాలము.

చాణ—(ఏకాకియై ప్రవేశించి) ప్రతిహింస నెఱవేరినది—ఊఁ—అదియొకయున్మాదము. పూర్తియైనఁగాని నిద్రయుండదు. ఆహారము రుచింపదు. ఆహా! ఇప్పటికి నాహాహాకారము వినంబడుచున్నది. నాహృదయము సౌహార్దమునకుఁ దావీయదు. ఏమైననేమి? జరిగిన దేమియో జరిగినది. ఓరాక్షస! ఎంతపనిచేసితివి? ఊఁ— విచారించిన లాభమేమి? అరణ్యరోదనము—కంకాళముపైఁ గరాఘాతము (అని మెల్లగఁ బాదచారణముఁ జేయుచుండును.)

(గుప్తచరుఁడు ప్రవేశించి) గురుదేవునకు నమస్కారము.

చాణ—విశేషమేమి?

గుప్తచ—కాత్యాయనుఁడు శత్రువులగు యవనుల శిబిరము నందుండుట నిశ్చయము.

చాణ—సుమీయు!

గుప్తచ—యవనులు సింధునదము దాఁటిరి.

చాణ—మంచిది. సైన్యమెంతియుండును?

గుప్తచ—నాలుగులక్షలకు మించియుండును.

చాణ—మంచిది—వెడలుము.

గుప్తచ—మహాప్రసాదము—(నిష్క్రమించును.)

చాణ—కాత్యాయనా! చిరకాల మొక విధముగ నుండదు. రాజ్యము నుండి తొలంగింపఁబడుట శాశ్వతమని యెంచి శత్రువులఁ జేరితివా ? కానిమ్ము—సెల్యూకస్! అతని ప్రోత్సాహమున దాడివెడలెదవా? కాత్యాయనా! నామంత్రిత్వమునకు నీసువహించియుందువు మూర్ఖా !

(రెండవగుప్తచరుఁడు ప్రవేశించి) జయము. జయము.

చాణ—విశేష మేమి?

రెండ—విద్రోహులు గుమి గూడిరి. సంకేతస్థానము నేర్పఱిచిరి. మహారాజుగారి శయనగృహమున నిరువది యైదుగురు సారంగమునందున్నారు.

చాణ—అవును. ఇంతకు పూర్వమే వినియున్నాను. నాయకుఁడెవఁడు ?

రెండ—వాచాలుఁడు.

చాణ—మంచిది. వెడలుము.

రెండ—మహాప్రసాదము (నిష్క్రమించును.)

చాణ—మూర్ఖా! వాచాలా ! ఊఁ—కానిమ్ము—(తెర వైపుఁ జూచి) వీరబలా !.—వీరబలా !

(వీరబలుఁడు ప్రవేశించి) ఏమియాజ్ఞ?

చాణ—నీవీక్షణమేపోయి, చంద్రగుప్తుని శయనగృహమున సారంగముఁ బరీక్షించి, యిరువదియైదుగురఁ బట్టి వధింపుము.

వీర——మహాప్రసాదము. (నిష్క్రమించును.)

చాణ——ఈప్రయత్నము చాల చమత్కారముగ నున్నది. ఏమిచౌర్యవృత్తి! చాణక్యుని మోసపుటనా? రాక్షసుఁడు గుప్తచారులుఁగలవాఁడట! తనమంచి చెడ్డలనువినుటకే యుపయోగించెను. నేను సర్వము నెఱింగి నశింపఁజేయుచున్నాను.

(అంత చంద్రకేతుఁడు ప్రవేశించి) నన్ను రప్పించిన విశేషమేమి ?

చాణ——చంద్రకేతూ! చంద్రగుప్తుఁడు నేఁటిరాత్రి దాక్షిణాత్యమును జయించి వచ్చుచున్నట్లు విని యుంటివా?

చంద్రకే——ఎఱుంగుదును. మహోత్సవము సిద్ధముఁజేయ నాజ్ఞయైనది——

చాణ——సిద్ధమైనదా ?

చంద్రకే——అవును. నగరమంతయు నలంకరింప నాజ్ఞాపించితిని, మఱియు——

చాణ——(అసహ్యముగ) ఉత్సవము గిత్సవము వలనుపడదు. నగరాలంకరణము వ్యర్థము. ఏమట్లు చూచుచుంటివి? ఈక్షణమే యుత్సవము మాపుచేయుము.

చంద్రకే——అది యేమి గురుదేవా ?

చాణ——(కోపముతో) కారణమడుగరాదు. వెడలిపొమ్ము.

చంద్రకే——(మెల్లగ నిష్క్రమించును.)

చాణ——సరియే——బాగుగ నేయున్నది. నేనీమహాత్తర సామ్రాజ్యముఁబాసి యేస్థలమునకేగెదను! ఈరాజ్య శిఖరముఁజూచితిని. రాజ్యమంధకారమునందుండు నప్పుడు తిరుగ రావలసియుండు నేఁపల రావలెను. ఓపిశాచీ! ఇఁక నన్ను విడువుము; పోయెదంగాక—— ఎచ్చటికి?

ఎవ్వఁడునన్నుఁ గొంపోవఁగలఁడు. మిథ్య—వంచన—చౌర్యము—హత్య—చీ—చీ—ఎట్టకేలకు శాంతించినది. ఆఁ—శాంతించినది. శాంతించుఁగాక, ప్రస్తుతము—తంత్రమంతయు బాగుగనే యనుకూలించినది. (దీర్ఘ నిశ్వాసము వదలుచు) ఇప్పుడెంత వేళయై యుండును? చూచెదఁగాక (అనిగవాక్షము తెఱచి) ఇది యేమి—ఇంతకుఁ బూర్వ మెన్నఁడుఁ జూడని యీ తెల్లని చీకటులు నాకంటఁబడినవి. ఏమి సౌందర్యము?—ఏమి యానందము—ఆఁ! ఇది వెన్నెల—ఆకాశమునంగల లఘు శుక్ల మేఘఖండములపై నీవెన్నెల యెట్లు వ్యాపించినది? కంపోయి వినుఁగదా? ఓహో! జ్యోత్స్నతియగు నీభాగీరథి, కలకలధ్వనులతో నెట్లు గానము సేయుచున్నది? ఇంతటియానంద మీ తెల్లనపింతచీఁకటులయందున్నదా? ఓ పతితపావని! భాగీరథీ! భగీరథుని సఫల మనోరథునిఁజేయు, స్వర్గమునుండి భూలోకమునకే తెంచితివి. ఈనా, మరుహృదయమున కట్టి భక్తి విశ్వాసము లొసంగుము. నేను నిన్ను తల్లీ తల్లీ యని పలుకుచుండ నీవు తరంగరూపమున నటించుచుంటివి ....ఇది యేమి?.........(చాణక్యుఁడు మోహావశమున నధీరుఁడగు చున్నాఁడు.) ఏమిరా! చాణక్యా! వెంగలివై పలువరించుచుంటివి—లోనికేగుము. (అని గవాక్షమూయుచుండఁ దెరలో సంగీతనినాదము వినఁబడును.)

చాణ—(తెరవైపుజూచి) ఎవరది? లోనికి రావచ్చును.

(అంత నొక బాలికతో నొక భిక్షుకుఁడు ప్రవేశించి) తండ్రీ! భిక్ష! భిక్ష!

చాణ—(బాలికఁజూచి భిక్షుకునితో) ఓయీ! ఇంత రాత్రివేళనా భిక్షకు వచ్చుట?

భిక్షు—సాయంకాలమగునప్పటి కీనగరము బ్రవేశించితిని. మూఁడు దినములనుండియుఁ దిండి లేదు తండ్రీ!

బాలిక—తండ్రీ! ఆఁకలి. ఆఁకలి.

చాణ—(తనలో) ఈబాలికఁ జూచినంతనే మనోవికారముఁ గలిగినదే ? కారణము? (బాలికతో) తల్లీ! ఇటురమ్ము.

బాలి—(చాణక్యుని సమీపమున కేగును.)

చాణ—(బాలికఁ జేరఁదీసి) భిక్షుకా! ఈబాలిక నీ కూఁతురా?

భిక్షు— అవును. తండ్రీ!

చాణ—(నిట్టూర్పుతో) బాలికా! నీపేరు ?

బాలి—మధు—

చాణ—మీయిల్లెచ్చట ?

బాలిక—చాల దూరము—లేదు. లేదు. మాకిల్లు లేదు.

చాణ—పాడఁగలవా ?

భిక్షు—బాగుగఁ బాడఁగలదు.

చాణ—ఇంచుక విశ్రమించి పాడుము.

భిక్షు— పాడుటవలన మాకేమి కష్టముండును? తల్లీ! పాడుము. (అని యిరువురుఁ బాడుచుందురు.)

చాణ—(తనలో) ఆనాఁడిట్టి వెన్నెలయే యుండెను. అప్పుడు చంద్రుఁడు మబ్బుమఱుంగున డాగియుండెను. చల్లనిగాలికి దీపమారిపోయెను. అహహా! తలంచినంత హృదయము వ్రీలుచున్నది. నాకుమారిక—నామోహదాయిని—ఇదియేమి చాణక్యా? మోహాంధబుద్ధిలోఁ గుంకుచుంటివి—(ప్రకాశముగ) భిక్షుకా! ఇఁక పాటచాలింపుము. ఈధనముఁ గైకొనుము. శీఘ్రముగఁ బొమ్ము. మఱి నిలువవలదు. వెడలుఁడు—ఊఁ—

(అని నిష్క్రమించును.)

(భిక్షుకుఁడు బాలికయు నాశ్చర్యము (జూపుచు నిష్క్రమింతురు.)

ద్వితీయదృశ్యము. స్థానము:—పాటలీపుత్రములో నొకసౌధము. కాలము.—రాత్రి; మురయు. చంద్రకేతువు ప్రవేశించుదురు

ముర—చంద్రకేతూ! నేడు చంద్రగుప్తుడు దాక్షిణాత్యము గెల్చివచ్చుచున్నట్లున్నది. పట్టణములో నుత్సవము లేకున్న దేమి?

చంద్రకే—మహామంత్రి నిషేధించెను. విశేష కారణముండవలెను.

ముర—చంద్రగుప్తుని విజయమున కీసువహించెనేమో?

చంద్రకే—అట్లుతలంపరాదు.

ముర—వాద్యధ్వని వినఁబడుచున్నది. చంద్రగుప్తుఁడు వచ్చుచున్నట్లున్నది పైనుండి వీక్షించెదను. (అని నిష్క్రమించును.)

చంద్రకే—నేఁడు నా కెంతటియానందము. చంద్రగుప్తా! గత జన్మంబున మనమిరువురము సోదరులమైయుండవలెను:

(తెరలో) శ్రీ రాజాధిరాజ రాజమార్తాండ మగధభూపాలునకు జయము జయము. దిగ్విజయము.

చంద్రకే—ఆఁ—వచ్చుచున్నారు.

(అనంతరము రక్షకభటులతో చంద్రగుప్తుఁడు ప్రవేశించును.)

చంద్రకే—బంధూత్తమునకు సుస్వాగతము. (అని కౌఁగిలింపఁబోవును.)

చంద్రగు—(కోపముతో) చంద్రకేతూ! నాయాజ్ఞఁ బాలించితివా?

చంద్రకే—పాలింపఁ బ్రయత్నించితిని. మహామంత్రి నిషేధించెను.

చంద్ర—అవును, నేననుమానించినట్లయినది. చంద్రకేతూ! మగధదేశాధీశ్వరుడు చాణక్యుఁడా, చంద్రగుప్తుఁడా?

చంద్రికే.—బంధూత్తమా! శాంతించివినుము

చంద్రగు.—ప్రత్యుత్తరము. మగధదేశాధీశుఁడెవఁడు?

చంద్రికే.—చంద్రగుప్తుఁడు.

చంద్రగు.—మంచిది. మంత్రిఁబిలిపింపుము.

చంద్రికే.—బంధూత్తమా! విశేషకారం—

చంద్రగు.—వినఁదలంచుకొనలేదు. నేనిప్పుడే యాతని యుద్యోగమునుండి తొలఁగించెదను.

చంద్రికే.—అతఁడు చెప్పునది యేమన,

చంద్రగు.—అతఁడు స్వయముగ వచ్చి చెప్పవలెను ఇప్పుడు నిశ్చయముగావలెను. మగధదేశాధీశ్వరుఁడెవఁడు? చాణక్యుఁడా? చంద్రగుప్తుఁడా?

చంద్రికే.—శాంతించివినుము

చంద్రగు.—చంద్రికేతూ! నన్నుఁ దిరస్కరించెదవా? వెడలుము.

చంద్రికే.—మంచిది. (అని నిష్క్రమించును.)

చంద్రగు.—ఈ బ్రాహ్మణుని దంభము, సంరంభము, నాధైర్యశిఖరము నతిక్రమించుచున్నది. నాపై నిర్వ్యవహించునా? ఆశ్చర్యము ఉద్యోగవిముక్తుఁ జేయకతప్పదు. తానాడినదేయాట. పాడినదే పాట. నేనెవండను? సేవకుఁడనా? ప్రభువునా?

(అనంతరము చంద్రికేతువు. చాణక్యుఁడు ప్రవేశించుదురు.)

చాణ.—చంద్రగుప్త మహారాజుగారికి జయమగుఁగాక.

చంద్రగు.—(నమస్కరించి) మంత్రివరా! నేనాజ్ఞాపించినది నిషేధింపఁగారణమేమి?

చాణ.—అవును. నిషేధించితిని. కారణమున్నది. నీవడుగరాదు. నేఁ జెప్పరాదు.

చంద్రగు.—(ఇంచుకమాఱిపడి) నాకుఁగావలసినది కారణము.

చాణ——అవును. ఎఱుంగుదును. కారణమునకిదితరుణముగాదు చెప్పినప్రయోజనము లేదు. నేనాలోచించియే కార్యములఁ జేయుదును.

చంద్రగు——వెంటనే కారణముఁ దెలియఁజేయవలెను.

చాణ——కారణమెఱుంగుట కిదితరుణముగాదు. నేను చెప్పను.

చంద్రగు——మగధదేశాధిపతి యెవఁడు?

చాణ——(మందహాసముఁ జేసి మౌనముఁ బూసియుండును.)

చంద్రగు——మంత్రీ! ఈయౌద్ధత్యము సహింపఁజాలను. నేనిందుఁగూర్చి విచారింపవలసియుండును.

చాణ——చంద్రగుప్తా! అనవసరముగ నుత్తేజితుఁడవగుచున్నావు. ప్రకృతికిరమ్ము. (అనిపోవుచుండ.)

చంద్రగు——మంత్రీ!

చాణ——ఎందుకు?

చంద్రగు——ఈరాజ్యమున కధిపతి యెవఁడో నిశ్చయముగావలెను.

చాణ——నిశ్చయించుట కేమున్నది. మహారాజు చంద్రగుప్తుఁడు.

చంద్రగు——ఎట్లగును? నిజగృహంబున భృత్యుఁడనై యున్నాను. మంత్రిచాణక్యుఁడు రాజాధిరాజై పాటలీపుత్రమును నిశ్చింతగాఁ బాలించి రాజ్యభోగములనుభవించును. చంద్రగుప్తుఁడు మహారాజ నామమాత్రుఁడు. భారతవర్షమంతయుఁ జాణక్యునికీర్తించును. చంద్రగుప్తుఁడు కీలుబొమ్మయైయుండును. మహారాజగు చంద్రగుప్తుఁడు చాణక్యునిఁ బూజింపవలెను. చాణక్యుఁడు చంద్రగుప్తునాజ్ఞను పదాఘాతమునఁ దృణీకరించును. నేను సహింపఁజాలను. మన యిరువురకు నెట్టి సంబంధముండరాదు.

చాణ——శ్రీవారి యాజ్ఞ. చాణక్యున కేలినవారి మంత్రిపదముతోఁ బనిలేదు.

చంద్రగు—మంత్రిపదచ్యుతుఁడవైనట్లు పత్రమొసంగవలెను.

చాణ—పత్రమొసంగవలనుపడదు. పత్రమూలమున నాకీయుద్యోగము లభింపలేదు కేనీయుద్యోగ మభిలషింపలేదు.

చంద్రగు— సైనికులఁజూచి కోపముతో) మూర్ఖులారా! చూచుచున్నారేమి? చాణక్యుని బంధింపుఁడు.

(సైనికులు మూకముఖవహించిచూచుచుందురు.)

చంద్రగు—చూచుచున్నారేమి? ఊఁ—

(సైనికులు సమీపింపఁబోవుదురు)

చాణ—(సైనికులఁజూచి తొలఁగుడని సంజ్ఞజేసి) శూద్రునకింత కోపమునను సరము.............చంద్రగుప్తా! నీమంత్రిత్వముతోఁబనిలేదు. (అని ముద్రికల నొసంగి) చాణక్యుఁడు విలాస పురుషుఁడని తలంపకుము. చాణక్యుఁడీ తుచ్ఛభోగముల నభిలషింపఁడు. ఆతని యాహారము కందమూలములు. శయనము మృగచర్మము. నీరాజ్యచింతచే, రాత్రుల యందు నిద్రలేక. తీవ్రమైన స్తైన్యముతో కుటీర ప్రాంగణమునఁ దిరుగుచుందును. నీవే సుఖింపుదువు. నీరాజ్యముతో నాకుఁ బనిలేదు. నీరాజ్యము నీవే పాలించుకొనుము నేనుపోవుచున్నాను—(గమనోన్ముఖుఁడై తిరుగవచ్చి) ఇంచుక చెప్పవలసియున్నది. నందునివృద్ధమంత్రి తంత్రమూలమున, విద్రోహులు ప్రకాండయంత్రము నిర్మించిరి. నేఁటి రాత్రి యుత్సవసమయమున సారంగరము నాక్రమింపఁదలంచిరి. మఱియుఁ గొందఱు నీశయనగృహంబున, సారంగముత్రివ్వి నిన్నువధింప నుద్యమించిరి. నేను సైనికులఁ బంపితిని. (అని పోవుచునుఁదిరుగవచ్చి) మఱియునించుక చెప్పవలసియున్నది—విజయశీలుఁడగు సెల్యూకసు, సింధునదమునతిక్రమించి సమీపించుచున్నాఁడు. శత్రువులు నలుగడల వ్యాపించుచున్నారు. అందుచే మహోత్సవమున కిదితరుణముగాదని నిషేధించితి—ఇఁక నీయిష్టము (అనిపోవుచుండ.)

చంద్ర—(చాణక్యుని పాదములపైఁబడి) గురుదేవా! క్షమింపుము.

చాణ.—ఉద్యోగముఁ ద్యజించినయనంతరముస్వీకరింపఁదగదు.

(అనినిష్క్రమించును.

చంద్రకే—బంధూత్తమా! చాణక్యుని శాంతింపఁజేయుము.

చంద్రగు—చాణక్యుఁడులేని స్థలమున రాజ్యపాలనము లేకున్నదా? నేఁడునేను బంధవిముక్తుఁడనైతిని.అతనికింత యహంకారమా?

చంద్రకే—నామాటవినుము. బ్రతిమాలిశాంతింపఁజేయుము.

చంద్రగు—చంద్రకేతూ! నీవు నాకేమియుఁ జెప్పనక్కఱలేదు_ అతనిపలుకుబడితో నాకుఁ బనిలేదు. సోదరునిఁగాపాడుటకునైన నాకుశక్తిలేదు. నానుమాత్రమునకు రాచటికముఁ గలవాఁడనైతిని. ఇంతకంటె సరళదాస్యము మేలుగదా?

చంద్రకే—గురుదేవుని కార్యాచరణము మంగళదాయకమగుఁ గదా?

చంద్రగు—నాకు మేలగుననియే కాఁబోలు నాసోదరునిఁ జంపించెను

చంద్రకే—సింహాసనస్థుఁడవగు నీవతని ఋణస్థుఁడవు.

చంద్రగు—ఏమీ! ఋణస్థుఁడనా? అప్రియము లాడనేర్చితివా?

చంద్రకే—అప్రియమైనను సత్యమాటయందధికారమున్నది. బంధుత్వము సమానభాగము పైనుండును. నీయెడల నాకెట్టిస్పర్ధయులేదు. కొన్నికారణాంతరములచే నేనిప్పటికి సెలవుగైకొనుచున్నాను. ఇంచుక చెప్పవలసియున్నది.విపత్కాలమున నేను నీయాధికారమును వంచించి మెలఁగినవాఁడఁగాను. ఇఁక మునుమున్నెపుడైన మహారాజు నాసాయముఁగోరినఁ దోడ్పడవలసినవాఁడనని మాత్రము చెప్పి నేఁబోవుచున్నాను— (అనినిష్క్రమించును.)

(ఒక భటుఁడొక శిరము [illegible]

యము. మహారాజా! ఇది, [illegible]

చంద్రగు.—నాయకుని [illegible]

భటు—ఇపుడది [illegible]

సారంగము [illegible]

పై వధించితిమి. వారి నాయకుని [illegible]

చంద్రగు—(నిదానించి చూచి) ఓహో [illegible]

వును. నీవిఁక వెడలుము.

భటు—మహాప్రసాదము. [illegible]

(ఒక సేనాపతి ప్రవేశించి జయము జయము [illegible]

చంద్రగు—విశేషమేమి?

సేనా—విద్రోహులు [illegible]

చంద్రగు—ఇట్లు చెప్పుము [illegible]

సేనా—మహాప్రసాదము— [illegible]

చంద్రగు—(ఆలోచించుచు) [illegible]

(అని నిష్క్రమించిరి.)

తృతీయదృశ్యము స్థానము:— సెల్యూకసు [illegible]

[కాత్యాయనునితో సెల్యూకసు [illegible]

సెల్యూ—అంతయు బాగుగనే [illegible]

లసైన్యమున్నది.

కాత్యా—చాణక్యుని మాత్రిత్వము [illegible]

కెంత సైన్యమున్నను భయమొందవలసినదే [illegible]

యు, నెఱింగితిని. నా [illegible] టల విశ్వసింపుము [illegible]

సెల్యూ—[illegible] సైన్య [illegible]

కాత్యా—భయపడవలదు. చంద్రగుప్తుని విపక్షులుకొందఱు న్నారు. వారు నిశ్చయముగఁ దోడ్పడుదురు.

సెల్యూ—అదెట్లు నిశ్చయింపవచ్చును?

కాత్యా—నేను చారులవలన గ్రహించియే నిశ్చయించితిని. చంద్రకేతుని సైన్యము స్వదేశమునకేగెను. వారు సహితము మనకుఁ దోడ్పడినఁ దోడ్పడవచ్చును మనకిది మంచితరుణము.

(అంతసత్వరముగ హెలేనప్రవేశించి) ఛీ! బ్రాహ్మణాధమా! ఎల్లఱు నినుఁబోలువిశ్వాసఘాతుకులని విశ్వసింపకుము.

సెల్యూ—హెలేన! నీవిపుడిచటికేల రావలెను?

హెలే—నేనీసమీపముననే పఠించుచుంటిని. నడుమ నడుమ, నీబ్రాహ్మణుని నీచవాక్యములు నాకువినఁబడెను. కుతూహలమునఁ బుస్తకము విడిచి సర్వము వినుచుంటిని. ఈబ్రాహ్మణుఁడు కేవలము విశ్వాసఘాతుకుఁడు.

కాత్యా—ఆఁ—నేనా? —విశ్వా

హెలే—అవును. నిశ్చయముగనీవే, రాజద్రోహివై, స్వజాతివినాశమునకుఁ బాల్పడి,యా జన్మసిద్ధమగు స్నేహమును త్యజించి,మాతతాయివై, శాంతిక్షేత్రముపై రక్తము ప్రవహింపఁజేయఁదలంచితివి. నీవు నీజాతికి శత్రుఁడవు. లోకద్రోహివి. నియమశృంఖలము నుండి బాహ్యుఁడవై, ధర్మమునకు విరోధివై నాజనకుని జిగీషవహ్నిని వాయువుఁబోలి ప్రజ్వలింపఁ జేయుచుంటివి. ద్వివిధప్రకాండసభ్యజాతులకు నడుమఁ బరిఖఁ ద్రవ్వుచుంటివి.

దేశద్రోహి—నీకు నరకమునందైన స్థానము లేదు.

కాత్యా—కాని పాణిని చెప్పునది యేమనఁగా,

హెలే—పాణిని వ్యాకరణము.

కాత్యా—అందు సహితము వేదాంతసారమున్నది.

హొరేషి— నీవు కేవలము మూర్ఖుఁడవు. దూరముగనుండుము. కర్మచండాలుఁడవు.

కాత్యా—ఆఁ—అంతమాట వద్దు. (అనినిష్క్రమించును.)

హొరేషి—తండ్రీ! నేనిబ్రాహ్మణుని తోడ్పాటున నించుకంత సంస్కృతమభ్యసించితిని. ఇతఁడింతటి పాపాత్ముఁడని తలంచియుండలేదు. అశ్లీలకేంగియున్నఁ దక్షిణమే పాపమ్మని చెప్పియుందును. ఏమాశ్చర్యము ఎంత ఘోరము—బ్రాహ్మణులయందు సహితము దేశద్రోహులున్నారు.

సెల్యూ—హొరేషి! నిన్నుఁగన్నతల్లి సభ్యజాతి యవనస్త్రీయా, లేక బర్బర?

హొరేషి—నాతల్లి మహాదేవి.

సెల్యూ—నీవామెకు కూఁతిరివి యవనగౌరవము లాఘవముఁ జేయుదువా?

హొరేషి—యవన గౌరవము విశృంఖలముగ నత్యాచారమునకుఁ బరిణమించునా? మనగౌరవమును స్థాపించిన—ఇరోపికసు—పిడియసు—సఫోక్లీసు—ఇరోడోటాసు, మఱియుంగల మహానుభావులు గ్రంథకర్తలైయెరోపాఖండమున నక్షత్రములవలె వెలుంగుచున్నారు. వారలఁబోలి, భారతవర్షమునందు సహిత మూర్ఖయుగమున నెందఱో మహానుభావులు ప్రకాశించిరి. గ్రీసు; భరతవర్షము, సంధ్యాసమయ సూర్యపూర్ణచంద్రులవలెఁ బ్రాచ్యప్రతీచ్యాకాశముల విభాగించినవి. వారిసంఘాతము ప్రళయమునకుఁ గారణము. ఇంతకు, యుద్ధపర్యవసానము కేవలము హత్యయేగదా?

సెల్యూ—ఏమనుచుంటివి? మిల్టియడిసు, లియొండసు, వీరిరువురునిట్టిహత్యల కుద్యమించి యుండరా?

హెలే—వారు స్వదేశరక్షణార్థమై హత్యలను బూనుకొనిరి శాంతిని రక్షింపదలంచి, యుద్ధముద్యమించిరి.

సెల్యూ—నే నీమాట విశ్వసింపజాలను

హెలే—తండ్రీ! ఆత్మరక్షణార్థ మనివార్యమైన పోరాడవచ్చు గాక. శాంతిగా పాడుటకుమారు, శాంతిభంగమునకు బోరాడరాదు. ఒకజాతి సుఖముగ శాంతికోరదయున నిద్రించుచుండ, వానినిద్రకు భంగముదలంపవచ్చునా? ఇది సభ్యజాతికుచితమైనదా? ఇంచుక యాలోచింపుము.

సెల్యూ—నేనుకన్యకా వాచాలత్వమువినగోరను. బాల్యమున నీపలుకులువిని సంతోషించితిగాని, యీవృద్ధత్వమున, నీపలుకులు నాకు రుచింపకున్నవి. "అరిష్టాటిల్" చెప్పందియేమనగా,

హెలేన—ఓహో! అరిష్టాటిలు వాక్యసారము, పాశ్చాత్యాధ్యాత్మికవ్యాఖ్యయు సంగమించినవి శాంతిక్షేత్రమును దహింప నుద్యమించినవి.

సెల్యూ—హెలేనా! అట్లనుచుంటి వేమి?

హెలే—నీయహంకారము, కాత్యాయనుని విద్రోహము, కలసి మెలసి, నదనదీపర్వతసముద్ర భూభాగముల విభజింప విజృంభించుచున్నవి.

సెల్యూ—పొమ్ము. నీమాటలవినరాను. (తెరవైపుజూచి) ధాత్రీ! నీవు నాకుమారి ననుసరించి యుండుము. హెలేనా! లోనికేగుము. (అనినిష్క్రమించును.)

హెలే—(చింతించుచు) హింసాసర్పము సహస్రఫణములతోః బుసగిడి వచ్చుచున్నది. అనివార్యము. గత్యంతరములేదు.

(అని నిష్క్రమించును.)

చతుర్థదృశ్యము. స్థానము:- చంద్రగుప్తునిప్రాసాదము. కాలము:- రాత్రి.

(ఏకాకియై చంద్రగుప్తుఁడు ప్రవేశించును.)

చంద్రగు——తుదకు నాపరాజయము, సైన్యము, శత్రువులతోనే కీభవించినట్లున్నది. అంతట శత్రువులు నిండియుండరక్షణమెట్లుండును. హితముఁగోరువారిని రాజ్యమునుండి వెడలించితిని. ఇఁక చేయవలసినదే మున్నది. "హా చంద్రగుప్తా! నీవింతటికృతఘ్నుఁడవా? నీకాశ్రయ మొసంగి సైన్యమొసంగి నీకొఱకు ప్రాణములనైన నర్పింప సిద్ధముగ నుండిన వానిని నిన్నన్నివిధంబులఁ గాపాడి, సింహాసనముపైఁ గూర్చుండఁ బెట్టిన గురుదేవునిఁదిరస్కరించెదవా? సామ్రాజ్యము నశించుఁగాక. నాకీ యుద్ధముతోఁ బనిలేదు. మగధసామ్రాజ్య మాకాశహర్మ్య ముఁబోలిశూన్యమైనది.

మ. కడఁరీతిఘటిల్లె; భూవరుఁడనన్ గర్వంబుచే నేఁ గృత
ఘ్నుఁడనై చేసినచేఁతకున్ ఫలముచే కూరెన్; విచారాబ్ధిలోఁ
బడి దిక్కేమియుఁ గానకుంటి; గురుదేవా! చంద్రకేతూ! సఖా!
జనుఁడన్ ధూర్తుఁడఁ జంద్రగుప్తుఁడను పశ్చాత్తాపసంతప్తుఁడన్"

(అంతనొకసైనికుఁడు ప్రవేశించి) జయము. జయము. మహారాజా! దుర్గ దక్షిణప్రాకారము భగ్నమగుచున్నది.

చంద్రగు——మంచిది. పొమ్ము. ఏమట్లు చూచుచుంటివి. పొమ్ము

సైని——శత్రుసైన్యము దుర్గము భేదించి ప్రవేశించుచున్నది

చంద్రగు——సంతోషమే. పొమ్ము.

సైని——(నిష్క్రమించును.)

చంద్రగు——నాకు యుద్ధముతోఁబనిలేదు. నేఁగావించిన యప చారమునకుఁ బ్రతిక్రియయాత్మహత్యయే.

(అంతమఱియొకసైనికుఁడుప్రవేశించి) మహారాజా!

చంద్రగు——ఎవఁడవురానీవు. వేగమేపొమ్ము.

సైని—శత్రు—

చంద్రగు—శత్రువెవఁడు; మిత్రుఁడెవఁడు? అందఱుశత్రువులే. అందఱు మిత్రులే. రానిమ్ము; పోనిమ్ము.

సైనికు—(తనలో) ఇదేమిగ్రహచారము రా ? (అనినిష్క్రమించును.)

చంద్రగు—సర్వము శత్రుమయము. ఈవిపన్నది నతిక్రమించుటెట్లు? కర్ణధారుఁడెవఁడు? ఈనదీతరంగము లుత్తుంగములై డోలాయమానములగుచున్నవి; ఇఁక పైఁబడును. మునుంగుటకు సిద్ధముగనున్నాను. చేయఁదగిన దేమున్నది?

(మఱియొక సైనికుఁడు ప్రవేశించి)మహారాజా!

చంద్ర—ఎవఁడామహారాజు. అట్టివాఁడెవఁడును లేఁడు పొమ్ము.

సైనికు — (ఆశ్చర్యపడి)చిత్తము. (అనినిష్క్రమించును.)

(తెరలో కల కలధ్వని)

చంద్రగు—ఇదియేమి? తూర్యధ్వనియా? కాదు. కాదు. యుద్ధకోలాహలము. యుద్ధమా? ఎవరితో? ఓచంద్రగుప్తా ! నీవుజీవించియున్నావా? చచ్చితివా? నీవీధ్వని వినియు నిర్జీవప్రతిమవలె గృహమునఁగూర్చుంటివేమి? నీసైన్యము నీకొఱకై పోరాడుచున్నవి. ప్రాణమర్పించుచున్నది. లెమ్ము. లెమ్ము. అగాధనైరాశ్యమహాంబుధిలోఁబడిమునుంగనేల ? ఈశత్రుసేనా సమూహముపైఁ జెలరేగి పోరాడుదము. ప్రళయమువచ్చిన వచ్చుఁగాక. మగధసామ్రాజ్యమునకు జయమగుఁగాక.

(అంత శీఘ్రముగ మురప్రవేశించి)చంద్రగుప్తా !

చంద్రగు—తల్లీ ! పోయెదను.

ముర—ఎచ్చటికి ?

చంద్రగు—యుద్ధమునకు. పోరాడిచచ్చెదంగాని మఱి బ్రదుకను

ముర—వత్సా! అంతవచ్చిన హాని యేమి? నీవు పిఱికివు. పోరాడుము.

చంద్రగు—గత్యంతరము లేదు. సర్వము శత్రుమయము.

ముర— అయినను—

చంద్రగు—మఱియేమియు లేదు. చావనిశ్చయించితిని. యుద్ధకోలాహల మెంత ఘోరముగనున్నది. (తెరవైపుజూచి) సైనికా!

సైనికు—(ప్రవేశించి) జయము. జయము.

చంద్రగు—నేనిప్పుడే యుద్ధమునకు వచ్చుచున్నానని తెలియఁజేయుము.

సైనికు—మహాప్రసాదము—(నిష్క్రమించును.)

(తెరలో) చంద్రగుప్తమహారాజునకు జయము జయము.

చంద్రగు—ఇదియేమి? జయమా? శత్రువుల వ్యంగ్యజయధ్వనియా? చంద్రగుప్తునకు జయమెట్లు లభించును! అభయమొసంగుటకు గురుదేవుఁడు లేఁడే? పోరాడఁగల మహావీరుఁడు చంద్రకేతు వేడీ? అరెరే! ఆధ్వని సమీపించుచున్నదే? వినఁబడుచున్నదే? ఎవరిదీ కంఠస్వరము. పరిచితస్వనముఁ బోలియున్నదే? వీరెవరైయుందురు. నిరీక్షించెదఁగాక.

(అనంతరము రక్తవస్త్రములతోఁ జంద్రకేతువు, ఛాయయుఁ, జాణక్యునితోఁ బ్రవేశించుదురు

ముర—(చాణక్యుని పాదములపైఁబడి) గురుదేవా! రక్షింపుము.

చాణ—భయమేమియును లేదు. లెమ్ము-చాణక్యుఁడు సర్వము నిర్వహింపఁగలఁడు. చచ్చినమనుజుని మాత్రము బ్రతికింపఁజాలఁడు. చం

ద్రగుప్తా! నిరుత్సాహ మొందకుము. సర్వమనుకూలముగ నున్నది. ఇప్పుడే యుద్ధమున కగ్రేసరుఁడవై నిలువుము. యవనవిజయము చాణక్యతంత్రమహాగ్ని హోత్రమునకు భస్మమైనది.

చంద్రకేతు — బంధూత్తమా! ఏమట్లు చూచుచుంటివి? మన యిద్దరి పక్షములపైఁ బర్వతము బడినను చూర్ణమగును.

చంద్రగు — బంధూత్తమా! క్షమింపుము. (అని కౌఁగిలించుకొనును.)

చాణక్య — విళంబమునకు వేళలేదు. రండు. రండు.

(ఎల్లరును నిష్క్రమింతురు.)

పంచమదృశ్యము. స్థానము మగధదేశమునఁ జంద్రకేతువు మందిరము.

(కాలము — రాత్రి, చెలికత్తెలతో ఛాయ ప్రవేశించును.)

ఛాయ — ఆడుఁడు; పాడుఁడు నేఁడు; నేను సహితము మీతో నేకీభవించెదను. చంద్రగుప్తమహారాజు సెల్యూకసు జయించెను. ఏమానందము.

ప్రథ — సఖీ! నీవెవనిఁ గూర్చి జయగానముఁ జేయుచున్నావో యాతఁడు వినునా? ఆనందించునా?

ఛాయ — నాగానమునకు నేనె యానందింపఁగలను. ఎవరియానందము వారిది.

మ॥ వనభాగంబునఁ బంచమస్వరముకన్ వాసంతవేళన్ పికం
బనురక్తిన్ వహియించి పాడుఁ దనలో నానందముప్పొంగ; నె
వ్వని మోదంబునకై మరుచ్చలితమై వల్లీదళం బాడుఁ? దా
ననుకూలించి యొకర్చు కార్యమునఁ దానానందమున్ బొందెడున్

ద్వితీయ — నీవాతనిఁ బ్రేమించుచుంటివిగదా? నీవాతనినుండి ప్రతిదానముఁ గోరుదువా?

ఛాయ—నా ప్రేమయే నాకు సంపత్తి. ప్రేమామృతమున స్నానమాడుచున్నాను.

ప్రథ—ఆతఁడు నన్నుఁ బ్రేమింపకున్న నీవాతని ప్రాణంబుల రక్షించితివి. సంజీవనమును నీవు రక్షింపకుంటివి.

ఛాయ—చెలీ! ఎల్లప్పుడు నాతని చరణదాస్యమును హృదయమభిలషించును. ఆతనికుపాయనంబుగ నొసంగఁదగిన దేమున్నదను విచారము నన్ను బాధించుచుండును.

ద్వితీ—పాపము. ఇచ్చుటకు నీకేమున్నదే?

ఛాయ—రూపము.

ప్రథమ—నీకు రూపము లేదనిన వారెవరు?

ఛాయ—నాకట్టిరూపమున్న నన్నతఁడు వీక్షింపకుండునా?

ద్వితీయ—రూపములో నేమున్నది? సర్వము మించిన నీయమూల్యహృదయము చాలదా?

ఛాయ—పురుషునకుఁ బ్రత్యక్షమగునది రూపమే గదా?

ప్రథ—పురుషులు కేవలము మూర్ఖులు.

ఛాయ—(నిట్టూర్పువిడిచి) మీరు నన్ను దుఃఖింపఁ జేయుచున్నారు. లేదు, లేదు. నేఁడు మహోత్సవము. ఉత్సవమొనర్పుఁడు. ప్రత్యూషకాలభాస్కరుని తేజఃపుంజము మీ జాగ్రన్ముఖమండలములపైఁ బడకుండునపుడే, పక్షుల కలకలధ్వనులు, క్షీణించిన మీ కంఠస్వరముల ధిక్కరింపనపుడే, మీగాననైపుణ్యముఁ జూపుఁడు.

ద్వితీ—చంద్రగుప్తుని వలచినదానవు నీవు. పాడవలసినవారము మేము. (అంత మురళ ప్రవేశించి) ఛాయా! ఛాయా! ఉత్సవమున మునింగియున్నావు. (తనలో) ఆహా! చంద్రకేతువు రణరంగమున మృతుఁడైనట్లీమె యెఱుంగదు. నేనెట్లెఱింగింపఁగలను? (ప్రకాశ) ఛాయా!

ఛాయ—(చమత్కృతయై) ఎవరది? (మురఁజూచి) ఓహో!

ముర—ఛాయా! విశేషమున్నది.

ఛాయ—విశేషమా?

ముర—అవును. నేఁటికి నాజీవనము సార్థకమైనది. (అని కౌఁగిలించుకొని) నీవు నాకోడలవు. భరతవర్షమునకుఁ గాఁబోవు చక్రవర్తినివి.

ఛాయ—ఆఁ ....ఆఁ ....తగను. తగను. చంద్రగుప్తుని పత్నీత్వమునకు ఛాయతగదు. చంద్రగుప్తుఁడు చక్రవర్తి యగుఁగాక. నేనతని చరణదాసినై యుందును.

ముర—ఛాయా! నేను పరిహాసించుచుంటినని యూహింపవలదు. సుభప్రియము! నేను నిశ్చయముగు సంశయమునే తెలియఁజేసితిని.

ఛాయ—(స్వగతము) ఆఁ—నిశ్చయమా? స్వప్నగత సౌభాగ్యమా? ఆహా! ఎంతటియాకస్మికానందము, ప్రకాశ) అబద్ధము నేను విశ్వసింపఁజాలను. (అని మురవక్షముపైఁబడి దుఃఖించును)

ముర—ఛాయా! దుఃఖమున కిదితరుణమా?

ఛాయ—ఏమీ? నేను దుఃఖించుచున్నానా? పుష్పవృష్టి కురియుఁగాక. ఇదియేమి? ఆకాశము స్నిగ్ధముగఁ గానవచ్చుచున్నది. మఱియు గాఢముగ గంభీరముగ నున్నది! అఁ—ఆఁ ఆమఱియు నుజ్జ్వలమగుచున్నది ఆహా! ఏమి సౌభాగ్యము? వసుంధరయు మందారసౌరభము గుప్పుచున్నది! వాయువు సహితమపూర్వ సంగీతనినాదసౌఖ్యమొసంగుచున్నది. ఇది భూలోకమా? స్వర్గమా? అహా! నాప్రాణాధికుఁడు చంద్రగుప్తుఁడు అవును. అవును. హా! ప్రాణేశ్వరా? (అని మోకరించి) ప్రాణేశ్వరా. మన్మథసామ్రాజ్య చక్రవర్తీ!...............ఇదియేమి? స్వప్నమా? (అని మురఁగౌఁగిలించుకొనును.)

(అంత చాణక్యుఁడు ప్రవేశించి) ఇదియేమి?

మురా—విజయోత్సవము.

చాణ—ఓహో! అట్లనా? (ఛాయను నిదానించి) మురా! సంధియైనది. సంధిపత్రముల క్రింద సంతకములు మాత్రము లేవు.

మురా—సంధి యేవిధముగ?

చాణ—చంద్రగుప్తమహారాజు సెల్యూకసునకు 500 గజముల నిచ్చుటకు ప్రతిగ సెల్యూకసు హిందూకూషుపర్వతముల కుదక్షిణమున తూర్పునఁగల సమస్తరాజ్యము నొసంగుటకు నీసంధిపత్రముఁ గాపాడుటకై, సెల్యూకసు తనపుత్రికను చంద్రగుప్తున కొసంగుటకు నిశ్చయమైనది.

మురా—ఇదియేమి? గురుదేవా! నేనామెఁగోరను. ఛాయయే నాకోడలు.

చాణ—వలను పడదు. ఇది చాణక్యతంత్రము. రాజ్యకళ్యాణ నిమిత్తము; ఛాయ తనస్వార్థమును బలియొసంగుఁగాక. (అని నిష్క్రమించును.)

మురా—ఛాయా! ఇదియేమి? పాషాణప్రతిమఁబోలియున్నదానవు. నేను నిర్భాగ్యను (అని నిష్క్రమించును.)

ఛాయ—స్వార్థము తుచ్ఛము. బ్రాహ్మణుఁడా! నీవేమెఱుంగుదువు? పురుషుఁడెట్లు గ్రహించును. స్త్రీజీవనమట్టిది. ఈశ్వరా! నీసంకల్పమిట్లున్నదా? తుదకిట్లు పరిణమించెనా! ప్రేమయు, మృత్యువు, స్వర్గము, నరకము మిళితములైనవి. పృథ్వియంతయు భ్రమించుచున్నది. ఔఁగాక (అని నిష్క్రమించును.)

ప్రతిజ్ఞాచాణక్యము.

పంచమాంకము.

ప్రథమదృశ్యము—స్థానము: నందునిపూర్వప్రమదోద్యానము.
కాలము రాత్రి. (హెలేనతో సెల్యూకసు ప్రవేశించును.)

సెల్యూ.— అసభ్యుఁడగుచంద్రగుప్తునకు సెల్యూకసు తనకూఁతునొసంగునా! నేనునీకుసంధికెంతమాత్రమొడంబడఁజాలను.

హెలే.—తండ్రీ! గర్వముతో—దురభిమానముతోఁ బనిలేదు, నీభుజాగర్వమణంగినది. లజ్జింపఁదగినసమయమిది.

సెల్యూ.—లజ్జింపనేల? ఆక్రమించుటలో విఫలమైనది

హెలే.—ఆక్రమించువారెవరు. ఈయపరాధము చంద్రగుప్తునిపైనున్నదా? ఆతఁడుమునుపే విరోధించెనా? సింధునది కావల పాలించుచున్ననీకీకన్నెఱ్ఱయేల? సహింపఁజాలక నీవుఢీకొనునప్పుడు నేను నిషేధింపలేదా? వినకున్నందుకుఫలమిది. మంచిపనియైనది.

సెల్యూ.—పరజాతివిజయమున కుల్లాసముఁ జూపుచుంటివి.

హెలే.—అవును, ఎవరైననేమి? ధర్మమే జయము. ప్రతిష్ఠిత రాజ్యమునకు శాంతిభంగముఁగూర్చువాఁడు పాపాత్ముఁడగును. తల్లు

లెందఱు పుత్రహీనలుగా లేరు. బాలిక లెందఱు పితృహీనలైరి. సతు లెందఱు పతిహీనలైరి. ఈ శోపద్రవముం గలిగించి. విజయగౌరవార్థమై యుద్ధముఁ దల్పించి యెంతటిపాపమునకుఁ బాల్పడితివో యాలోచింపుము.

సెల్యూ — నేను పాపాత్ముఁడనగుదుంగాక!

హెలే — అందుచే ఫలమనుభవించితివి.

సెల్యూ — జయాపజయంబులు. స్వభావసిద్ధములు. తిరుగ విముక్తుఁడనై —

హెలే — విజయశీలుఁడు పరునిదయ నాశించునా? నీ ప్రతిజ్ఞయే మైనది. జయమో, మృత్యువో యనిగదా? లజ్జింపవలదా? అధఃపతనము.

సెల్యూ — (మూర్ఛనుపడి) హెలేనా! ఈనాదుర్గతి నీవలన నేసంభవించినది. పెంచి పెద్దఁజేసినమాతృహీనబాలిక నాకుఁబ్రక్కలోబల్లెమైనది. పరాజయశల్యమును నాహృదయమునఁ గ్రుచ్చి బాధించుచున్నదానవు. ఛీ! ఛీ! ఎందుకు నాకీజన్మము (అసదుఃఖించును.)

హెలే — తండ్రీ! దుఃఖింపవలదు నావలనదోషమున్న క్షమింపుము.

సెల్యూ — కాదేదోషము. నన్నే క్షమింపుము

హెలే — విశేషదుఃఖకారణము నట్లుండనిండి. తండ్రీ! దుఃఖింపవలదు. విముక్తిఁ జెందినయనంతరము ప్రతిక్రియకుఁ బూనుకొనవేని, చంద్రగుప్తుని బ్రతిమాలి నిన్ను విముదలఁ జేసెదను.

సెల్యూ — ఆఁ! ఎంతమాత్రమట్లువలనుపడదు. ఆజన్మాంత మిట్లుండెదఁగాని, యసభ్యుని బెండ్లాడవలదు.

చంద్రగుప్తుఁడు ప్రవేశించి) వీరవరా! నీవిముదలకు వివాహమునకు సంబంధము లేదు. యవనసార్వభౌమా! నీవు బంధవిముక్తుఁడవైతివి. నీ

కు నాపైఁ గ్రోధమున్న చాణక్యుని నాశ్రయింప నుద్యమింపవలెనన్చు మీ యిరువురు వెడలుఁడు; మీ యిష్టమువచ్చిన స్థలమునకేగుఁడు.

సెల్యూ—అదియేమి ?

చంద్ర—సార్వభౌమా! హిందువులసభ్యులని తలంపరాదు. వారును సహితము మీ వలె నార్యకోటిలోఁ జేరినవారు. మీరు మీ దేశమునకు నిరాఘాటముగఁ బోవచ్చును. (తెరవైపుఁ జూచి) ఎవఁడచ్చట!

భటుఁడు—(ప్రవేశించి) ఆజ్ఞ.

చంద్ర—వీరల సగౌరవముగ విడువుము. (అనిపోవుచుండ)

సెల్యూ—(ఆశ్చర్యముతో) భారతసార్వభౌమా! చంద్రగుప్తా! నీవు మహాపురుషులలోఁ జేరఁదగినవాఁడవు. నీవొకవ్వఁడు నా ప్రాణదాతవు. నేను మఱచియుండలేను. ప్రత్యుపకారగనిస్స్పృహతో నన్నిపుడు విడిచితివి. ఇదియునుగాక నేఁగోలుపోయిన సామ్రాజ్యమును శక్తియున్న జయించెదఁగాక. నీవు హైందవుఁడవగుటచే నా కుమారిక నీయఁజాలను.

హెలే—హైందవులు మానవులవలె మనుజులలోఁ జేరరా?

సెల్యూ—(కుమారిఁజూచును).

హెలే—(తలవంచుకొనును).

చంద్ర—రాజకుమారీ! ఎట్లగును. నాయెడ నీకుఁగల సన్మానమునకు కృతజ్ఞుఁడను. (సెల్యూకసుఁజూచి) వీరవరా! నేను భిక్ష గ్రహింపన సమర్థుఁడను. కుమారికి నీకుఁగల ప్రేమసూత్రమునకు బద్ధుఁడనైతిని తాత్కాలికమని తలంపరాదు. నేనేదినమున, బాలయౌవనసంధితరుణమున, సింధునదతటమున, సంధ్యాసమయమున, నేముఖచ్ఛవిఁజూచితినో, యాదినమునుండియు నాముఖమండలము నాహృదయాసీనము ముద్రితమైనది. మఱియు— శీఘ్రముగ ఛాయ ప్రవేశించి సార్వభౌమునకుజయము. భరతఖండాధిపతికి హెలేనయే తగియుండు

ను. ఈఛాయ నీయనుగ్రహస్నానమునకుం దగదు. (హెలేనం జూచి) నీవు విశేషసౌభాగ్యవతివి. నీయందు చంద్రగుప్తున కధికానురాగమున్నది. అతనికి నే నొసంగందలంచిన యీనాహృదయనిధి, నీహృదయనిధితోం గలసిమెలసి చంద్రగుప్తుని జేరుంగాక. (అని హెలేనకరములతో చంద్రగుప్తునికరముల సమ్మేళనముం జేసి) భారతవర్షసార్వభౌమా! ఈయబలారత్నము నీహృదయసీమ నలంకరించుంగాక. ఈతరుణము మాకు గౌరవకారణము. ఇదియే శుభముహూర్తము. ఓమ్ శాంతిశ్శాంతి శ్శాంతిః—(అని వస్త్రములతోం గనులం గప్పుకొని ఛాయ నిష్క్రమించును)

చంద్ర—(నిశ్చేష్టుండై) ఇదికలయా? కాదు. కాదు. (తెరవైపుం జూచి) ఛాయా! నిలువుము. నిలువుము—

ఉ. కోపమ దేల బాల! నినుఁ గోరినవాఁడను జూడవేల? నా
తాపముఁ బాఁపవేల? సికఁ దాళఁగఁ జాల; విరాళిదూల నీ
ప్రాపును గోరువేళ ననుఁ బాసితొలంగెద వేల? జేల! మే
లా? పరిపూర్ణచంద్రవదనా లలనా! తగనా పరుండనా?

(అని సెల్యూకసుం జూచి) సార్వభౌమా! నీకుశుభమగుంగాక.
(అని హెలేనపై దృష్టినిగిడ్చి శీఘ్రముగ నిష్క్రమించును.)

సెల్యూ—ఇదియంతయు నేమి హెలేనా?

హెలే—నాకేమియుం దెలియదు.

సెల్యూ—నీవు చంద్రగుప్తుని పెండ్లాడ నిశ్చయించితివా యేమి?

హెలే—నీయనుజ్ఞకై వేచియున్నాను.

సెల్యూ—అనుమతించెదను—సర్వము స్వప్నము. నేననుమతించుటయు స్వప్నము. (అని నిష్క్రమించును)

హెలే—తండ్రీ! నేనేల వివాహమాడం దలచితినో నీ వెఱుంగవు. ఇంతవఱ నేనెల్లకాల మిట్లుందునా?

గీ. ఎల్లయుంగోరుస్త్రీరత్న ॥ మెంతకాల
మిట్టులొంటిమై నుండునూ ॥ హింపవలదే?
తరుణిలతయును సత్కవి ॥ తాకుమారి
యులరుఁబుష్పించు. మెలఁగుఁ; న ॥ దాశ్రయమున,

(అని నిష్క్రమించును.)

ద్వితీయదృశ్యము. స్థానము:-చాణక్యునిగృహము. కాలము:-ప్రభాతము

(చాణక్యుఁడేకాకియై ప్రవేశించును.)

చాణ—ఆహా! ఏమియీసముద్రము? ఎంతదూరము నిదానించినను, తరంగహీనమై, శబ్దహీనమై, యనంతమై, మృత్యువువలెస్థిరమై, గోచరించుచున్నది. (మెలమల్లగనడుచుచుదీర్ఘనిశ్వాసమువిడిచి) క్షమ—స్నేహము—లేకుండుటచే నోర్వఁశక్యముగాకున్నది. స్నేహశూన్యమైనహృదయమునఁదమమావరించియున్నది. తీవ్రవిచారమునకు మస్తిష్కము ద్రవీభూతమై బాష్పరూపమున వెడలుచున్నది. (స్థిరనేత్రములతోదృష్టినిగిడ్చి) ఆహా! ఈప్రభాతమెంత రమణీయముగనున్నది.

సీ. చదలఁజీఁకటిచెల్ల ॥ చెదరైనయంతన
నలుదిక్కులనుగ్రాలు ॥ తెలివివలన,
సత్సంతతినశింప ॥ సత్పథచ్యుతిఁబొంది
వెల్లఁబాఱినరాజు ॥ విభ్రమమున,
నరుణరేఖలఁబ్రాచి ॥ నల్లల్లనవెలుంగు
సంధ్యనుపఁకించు ॥ సంభ్రమమున,
నతిమందమైవీచు ॥ నట్టిప్రాతఃకాల
వాతూలశీతల ॥ స్పర్శనము.

గీ. మేదినీదేవి మెల్లగ ॥ మేలుకొనఁగఁ
బక్షులొనరించు కలకల ॥ ధ్వనులకలన

నుల్ల మానందవారిధి నోలలాడి
యతులమోహంబు స్నేహంబు నంకురించె॥

ఆశ్చర్యము ! నాయవస్థ తుదకిట్లు పరిణమించినది. చూడంజూడఁ గ్రమక్రమముగ నాహృదయము మోహమునకు లోనగుచున్నది—మనోవికారముదయించుచున్నది—ఔరా !

గీ. వజ్రఖని, ద్రవీభూతమై ప్రసరించె,
గండశైలంబు చిగిరించె, గగనవీధి
చూడసొంపుగఁబుష్పించె, శూన్యమైన
కఠినమరుభూమిఁ బాఱె గంగాస్రవంతి.

“రాజనీతి, రాజనీతి” యని దాంభికంబున సంచరించి, నేఁ జేసిన మహాకార్య మెట్టిది ?

గీ. శూద్రసహవాసముం జేసి క్షుద్రమైన
రాజకార్యభారముఁబూని రాజసమున
సంచరించితిఁ దొలఁగితి సాత్త్వికంబు;
జాతిమాత్రుండ నత్యల్ప చేతనుండ.

క్రోధాగ్ని చల్లాఱినది ఇది బ్రాహ్మణునకు నుచితము కాదు కాని మ్మ అయినదేదో అయినది. తాపాగ్ని మితి మీఱినది ఈపరితాప మెట్లు జనించినది. జనించుటకుఁ గారణమేమి ? హృదయమునఁ గలబాధ యిట్టిదని నిరూపింప శక్యముగాకున్నది.—ఎంతలో నెట్టిస్థితికి వచ్చితిని——(నిట్టూర్పువిడిచి)ఆహా——బాగుగ నేయున్నది. రాక్షసోన్మాదము నశించినది. మనోవికారపిశాచమావేశించినది.

సీ. అతిగభీరంబగుస్వాం తాంబునిధివికా
రౌర్వానలజ్వాల లాక్రమించి

దుర్గమంబగునాదు ॥ దుర్బుద్ధివనము
దావాగ్నిహోత్రంబు ॥ తాండవించె
దయలేనినాదుహృ ॥ దయకోటరమునంబ
శ్చాత్తాపవహ్నిప్ర ॥ జ్వలితమయ్యె
నాయాసమొందిన ॥ నాయంతరాత్మన
త్యాచారపాపాగ్ని ॥ యలముకొనియె

గీ. నకటనామనస్తిమితంబు ॥ వికలమొందె
కరంగికనులఁగన్నీరయి ॥ కారుచుండె
నెచటికేగుదుఁబ్రోచువాఁ ॥ డెవఁడుగలఁడు ?
ఈమహాపరితాపమిం ॥ కెట్టులణఁగు.

అబ్బ! అబ్బ!.........ఉస్సు (నిట్టూర్పువిడిచి) చాణక్యా! ధృతిఁబూను ము (అని తెరవైపుఁజూచి) ఎవరోవచ్చుచున్నట్లున్నది .... ఎవరు వారు ? (అంతఁగాత్యాయనునితో రక్షకభటులు ప్రవేశించుచుందురు.)

చాణ—బంధుసత్తమా ! రమ్ము.

కాత్యా—వ్యంగ్యసంభాషణముతో నేమి ప్రయోజనము. నేను నీకు బద్ధుఁడనైతిని. అన్యాయముగఁ బ్రవర్తించితిని క్షమింపుము.

చాణ—భటులారా! ఆతని బంధ విముక్తునిజేయుఁడు.

(బటులట్లొనరింతురు.)

చాణ—ఇపుడు మన ఇరువురకు భేదములేదు.

కాత్యా—నాకు నలుగడ శస్త్రసమేతులగు భటులుండగా భేదము లేకేమి ?

చాణ—(భటులఁజూచి) మీరిఁక పోవచ్చును.

(భటులు నిష్క్రమింతురు.)

చాణ—బంధూత్తమా! మనకిపుడు భేదమేమున్నది?

కాత్యా—లేకేమి? నీ యానతిచే నాజీవిత మంత మొందఁగలను. మఱియు నీవీ విశాల సామ్రాజ్యమునకు సర్వమయకర్తవు.

చాణ—అట్లనా? మంచిది. నీవీయధికారఖడ్గముఁ గైకొనుము. నావశమునఁ జొనిపి, నీమంత్రిత్వముఁ బరిష్కరించుకొనుము.

కాత్యా—చాణక్యా! నీయభిప్రాయమేమి?

చాణ—నేను సామ్రాజ్యమను మహారణ్యమును పరిష్కరించితిని. ఒకయామరక్షేత్రమును సర్వసంపన్నముగాఁ జేసితిని. ఇపుడీ విశాలసామ్రాజ్యమున భయసమన్వితమైన శాంతి యొప్పుచున్నది. బహిర్భాగమున భయభ్రాంతులయి శత్రువులు మెలఁగుచున్నారు. అయినను పథికులు రాజమార్గమునఁ దమ సంపదలవిడిచి నిర్భయముగ నిద్రించుచున్నారు. ఈశాంతి, పర్వతమువలె స్థిరముగఁ గన్పట్టినను నిర్జీవమైయున్నది. ఇపుడు వ్యతిరిక్తము నేనేమియుఁ జేయఁజాలను. నీవీ మంత్రిత్వమునకుఁ దగుదువు. నాయీమంత్రిత్వకార్యభారమును నీవు ధరింపుము. నేనీయుద్యోగముఁ ద్యజించెదను.

కాత్యా—నీవు కౌటిల్యుఁడవు. నీభావమెఱుంగ నసాధ్యము.

చాణ—ఈనాజన్నిదముల స్పృశించి, నిష్కపటముగాఁ బల్కుచున్నాను. నేనీముహూర్తముననే మంత్రిత్వముఁ ద్యజించుచున్నాను. నీవు మూర్ఖుఁడవగుదువుగాక. నీకు హృదయమున్నది. నీవు తగుదువు. నేనుతగను.

కాత్యా—ఓహో! బ్రాహ్మణప్రభుత్వము క్షమతాశిఖరము నధిష్ఠించినది.

చాణ—సర్వము మిథ్య. భ్రమ. హృదయము నుపవసింపఁజేసి శాసింపఁదగును. నాకఠోర శాసనముచే, క్షమ, స్వప్నప్రాసాదము వలె, నభ్రభేదియై, క్రమక్రమముగ గగనంబున లీనమయ్యెనని బోధ

మయ్యెను. నేను నివసించుచునది యిల్లుగాదు. మహారణ్యము. బ్రాహ్మణునికిమగతించినను, మంత్రిబలమున, పునరుద్ధరింపవచ్చును. గతించిన బ్రాహ్మణ్యము నుద్ధరింపఁజాలము. శూద్రునినమ్మించి నాశింపవచ్చుగాని వానిహృదయమున, శుష్కించిన, భక్తిరసమును తిరుగఁ బ్రవహింపఁ జేయఁజాలము. ఛీ! ఛీ! రాక్షసీ! కుటిలా! నన్నెచ్చటికిఁ గొంపోవుదువు. నేనేమి చేసితిని?

కాత్యా——ఏమిచేసితివి?

చాణ——కాత్యాయనా! బౌద్ధారణ్యముద్భవించినది. నేను రాఁబోవునది యెఱింగితిని.

కాత్యా——అది యేమి?

చాణ——ఈయఖండసామ్రాజ్యముపైఁ దిరుగ ప్రేతభైరవనృత్యము గాననగును. అనంతర మొకమహాశక్తి యావిర్భవించి యీసామ్రాజ్యశవమాంసపిండములను నూతనశక్తితో నుజ్జీవింపఁజేయును. ఆహాహా! భావికాలము. క్రమక్రమముగ భరతవర్షము నశించును. నశించును. అబ్బ-అబ్బ-నేనసహింపఁజాలను. బ్రాహ్మణునకధఃపతనము-అధఃపతనము-కాత్యాయనా! నాయీమంత్రిత్వము నివు గైకొనుము.

కాత్యా——ఏమూల్యమునకు నీవీయుద్యోగము నాకువిక్రయించుచున్నావు?

చాణ——నీబంధుత్వమునకే.

కాత్యా——నీయభినయము బాగుగానున్నది.

చాణ——అభినయముకాదు బంధుసత్తమా! నన్ను విశ్వసింపుము. దీనుఁడను. నేను కౌటిల్యుఁడనగుదు. నేర్పరినౌదు. మఱియు విచక్షణుఁడనగుదు. వివిధజాతులవారు సహితమట్లనుచున్నారు. ఈశ్వరుఁడనువాఁడు గలఁడేని, చాణక్యునిమహాసృష్టిని ముగ్ధదృష్టితోఁజూ

డఁజాలును. సర్వమునెఱవేర్చితివి. ప్రాణప్రతిష్ఠకుమాత్రము శక్తిహీనుఁడనైతిని. నాబుద్ధికి సంతసింపకుము. నాయీహృదయముఁజీల్చి పరీక్షింపుము. ఈహృదయ మేమని తలంచితివి? ఒక శుష్కమరుభూమి. దయలేదు. మోహములేదు. స్నేహము లేదు. విశ్వాసములేదు. అట్టి యీహృదయమిట్లు నూతనరూపమునకుఁ బరిణమించుచున్నది. పరితాపమధికముగ బాధించుచున్నది--(అని యొమ్ము బాదుకొనును).

కాత్యా—ఏమాశ్చర్యము చాణక్యా! అధీరుఁడవైతివి. నీదుర్ధమతేజము, నీయతులప్రతిభ, నీతీక్ష్ణబుద్ధి—

చాణ—బుద్ధి—బుద్ధి—బుద్ధి—వింటిని చెవులు చిల్లులుపోవుచున్నవి. ఎక్కడఁజూచిన నీమాటయే ప్రతిధ్వనించుచున్నది—అబ్బ!—చాణక్యున కెంతబుద్ధియున్నదని సమస్తప్రపంచము నిర్నిమేషవిస్మయమున నన్నుఁజూచుచున్నది. లోకభయముతో ధూమకేతువుఁజూచునట్లు నన్నుఁజూచును. ఛీ! ఛీ! ఇది మంచిది కాదు. అభిశాపము-అభిశాపము. ఈభయంకర కుటిలరాక్షసిఁ ద్యజించి శాంతించుట భావ్యము.

కాత్యా—చాణక్యా! నీవింతవిరక్తిఁ బొందితివేమి?

చాణ—(కొంతదనుక మౌనము వహించి)......ఆహా! ఏమి యీప్రభాతము! భూదేవి వివాహకన్యకవలెఁ గన్పట్టుచున్నది. తన్ముఖమున సూర్యునిస్వర్ణకిరణములు పరమేశ్వరుని యాశీర్వాదములో యనఁదోఁచెడు. ఈసృష్టివైచిత్ర్యమును, ద్వారస్థభిక్షుకునిఁబోలి నిదానించి చూచుచుండెద.

కాత్యా—చాణక్యా...చాణక్యా...

చాణ—(వినిపించుకొనకయే) ఆహా! ఏమి యీప్రపంచసౌభాగ్యము. నేనెంతవాఁడను? నేనుకండనే హద్దులేని యీప్రపంచసౌందర్యరాజ్యమునుండి నిర్వాసితుఁడనైతిని. అమృతసమయమగు నీ

ప్రపంచము ననుభవింపఁజాలక, శూన్యహృదయుండనై యొక్కన బాధ నొందుచున్నాను-తపోవన ప్రాంతమునఁగల పల్వలపంకమున దొర్లాడు సూకరముఁ బోలియున్నాను.

కాత్యా—ఆశ్చర్యము. ఈతని నీవిధముగ నెన్నఁడుఁ జూచి యుండలేదు-

చాణ—ఒక దినమునమాత్రము............

(దూరమున సంగీతము వినఁబడును.)

చాణ—ఎవరిదా సంగీతము...... ..ఊఁ...ఊఁ......ఒకదినము సంప్రాప్తించెను. ఆనాఁడు సంసారముత్సన మందిరమని బోధమయ్యెను. సృష్టిసౌందర్య మనిర్వాచ్యముగఁ దోఁచెను. ఆనాఁడాకాశ మింద్రధనుర్వర్ణములతో రంజితమైనట్లు గోచరించెను. పిమ్మట-

(సంగీతనినాదముసమీపించును).

చాణ—(బాగుగా వినుట నభినయించి) ఆఁ.-ఆఁ.-ఆస్వరమే. అవును. అవును. ఆస్వరమే. కాత్యాయనా! బంధూత్తమా! పిలుచుకొనిరమ్ము.

కాత్యా—ఎవరిని ?

చాణ—ఆభిక్షుకుని... వాని బాలికను.

కాత్యా—వానితో నీకేమిపనియున్నది ?

చాణ—(బ్రతిమాలుచు) అన్నా ! దయయుంచిపొమ్ము.

(కాత్యాయనుఁడు నిష్క్రమించును).

చాణ—కారణమేమైయుండును ? ఈ బాలికఁజూచినంతనే నా హృదయము వికారముఁబొంద హేతువేమైయుండును ? (చెమటఁదుడుచుకొనుచు) అబ్బ ! అబ్బ ! ఏమీయీతాపము. (అంతఁబాడుచు, భిక్షుకుఁడు బాలికయు, కాత్యాయనుఁడు ప్రవేశించుదురు.)

చాణ- -ఆనందము. బ్రహ్మానందము. పాడుము. బాగుగా పాడుము.

భిక్షు—బాలిక—(పాడుదురు.)......

కాత్యా—ఇట్టి బార్యనిక భిక్షుకుని నేనెన్నడుఁ జూచియుండను. "తత్పురుషః, సమానాధికరణపదః, కర్మధారయః" అని చెప్పినట్లున్నది. అర్థమేమనఁగా—ఆపురుషుఁడొక్కఁడే ప్రకృతిచే సమగుణాన్వితుఁడైన యెడల,—అనఁగా—జీవభావమున జన్మముఁగ్రహించినట్లయిన కర్మమునుభరించి, కార్యములఁబట్టి కర్మఫలము ననుభవించును"— ఓహో! భిక్షుకా! నీవు నిశ్చయముగఁ బాణినీయముఁ బఠించియుందువు.

భిక్షు—లేదు బాబూ!

కాత్యా—నీగానమునందంతటఁ బాణినీయమే చూపట్టుచున్నది. ఈపాట యెచ్చోట నేర్చితివి?

భిక్షు—ఒక బ్రాహ్మణునియొద్ద-.

కాత్యా—అయియుండును. అందుననే-.

చాణ—(బాలికఁజూచి) తల్లీ! యిటురమ్ము.

(బాలిక పరుగిడి చాణక్యుని సమీపించును.)

చాణ—(ఆమెశిరముదువ్వుచు) అవును. అవును. (తనలో) చూడఁగా నదియే ముఖము. ఆకన్నులే. (ప్రకాశ) భిక్షుకా! నిన్ను నేను ప్రశ్నింపవలసియున్నది. ఈమె నీకుమార్తెయేనా? నిజముఁ జెప్పుము.

భిక్షు—మఱియెవరిదైయుండును?

చాణ—నిజముఁ జెప్పుము. నీకు విశేషధనమిచ్చెదను.

భిక్షు—అట్లయిన—తండ్రీ! నాకుమార్తె గాదు. మార్గమున లభించినది. చిన్ననాఁటనుండి పెంచుకొనుచున్నాను.

చాణ—(ఆతురతతో) ఎచ్చట? ఎచ్చట?

భిక్షు—భగవంతుఁడు ప్రసాదించినాఁడు. ఈగుడ్డివానికెట్టి పుణ్యముననో యీతల్లిలభించినది. తండ్రీ! చెప్పవేమి? ఒకప్పుడు దొంగనైజీవించితిని. ఆపాపమున నంధుఁడనైతిని.

చాణ—(మిక్కిలి యాతురతతో) ఆఁ......ఆఁ......ఒకప్పుడు దొంగవా? ఇప్పుడావృత్తిఁ ద్యజించితివేల?

భిక్షు—త్యజింపకతప్పునా? ఈచంద్రగుప్తునిరాజ్యములో చోరులకు నిలువనీడలేదు.

చాణ—నీకీబాలిక యెచ్చట లభించినది? నిజముఁ జెప్పుము.

భిక్షు—అవంతీపురమున.

చాణ—(ఉత్తేజితుఁడై) ఆఁ...ఆఁ......అవంతీపురముననా? ఏస్థలమున?

భిక్షు—మార్గమున—

చాణ—కాదు, కాదు. ఒకబ్రాహ్మణుని గృహమున దొంగిలించితివి. నిజము బలుకుము. నీకు భయమేమియు లేదు.

భిక్షు—నేనేమియు నెఱుంగఁ దండ్రీ!

చాణ—నిన్నుఁ జంపించెదను. నిజముఁ జెప్పుము. దొంగిలించితివి.

భిక్షు—అవునుతండ్రీ!

చాణ—నదీసమీపమునఁగల గృహమున......

భిక్షు—అవును.

చాణ—(వక్షముపైఁ జేయివైచి) హృదయమా! ఉద్వేగమొందకుము. అపుడీమెప్రాయమెంత?

భిక్షు—మూఁడు లేక నాల్గువత్సరములుండును.

చాణ—పేరెఱుంగుదువా ?

భిక్షు—ఆత్రేయి.

చాణ—ఆత్రేయి. వింటివా కాత్యాయనా ? ఆత్రేయి... ఆత్రేయి... ఈమె తండ్రిపేరేమి ?

భిక్షు—చాణక్యుఁడు.

చాణ—(తుళ్ళిపడిలేచి) అబ్బ ! దొంగా ! లేదు. లేదు. నిన్నుఁ జంపను నీకేమియు భయములేదు. కాత్యాయనా !... నీతోఁ బనిలేదు. (తెరవైపుఁజూచి) ఎవఁడురా యచ్చట ?

భటుఁడు—(ప్రవేశించి) ఆజ్ఞ.

చాణ—పో. పో. నీతోఁబనిలేదు... భిక్షుకా! నేనే యాబ్రాహ్మణుఁడను. ఈబాలిక నాకుమార్తె.

(భటుఁడు నిష్క్రమించును)

భిక్షు—ఈబాలికఁగైకొనెదరా ? తండ్రీ! నేనీమెవలన నింత యన్నముఁదిని బ్రదుకుచున్నాను. ముసలివాఁడను. గ్రుడ్డివాఁడను. నేనెచ్చటికిఁబోఁగలను ?

చాణ—నీకుఁ గావలసినయంత ధనమొసంగెదను. నన్నువిరాగిఁ జేసితివి. తిరుగ సార్వభౌమునిఁ జేసితివి. నన్ను నరకకూపమునఁ బడవైచి, స్వర్గమునకు నెత్తితివి. అవును. అవును. ఇదియానందమా, దుఃఖమా ? జీవించియున్నానా ? నేనెవండను. (అని నవ్వుచుండును).

కాత్యా—చాణక్యా ! చాణక్యా !

చాణ—కాత్యాయనా ! నీవు నానాడిఁజూడఁగలవా? చూడుము. (అనిచేయిచ్చి) నేను బ్రతికియున్నానా ? ఇది యిహలోకమా ? పరలోకమా ? ...ఇదిస్వప్నమా ?...సత్యమా? ...ఇదిప్రపంచమా? అంధకారవనసమూహమా? ఇది సృష్టిసంగీతమా?...ప్రళయకల్లోల

మా? హా! నాకుమార్తె! ప్రతిద్వారమున కేగి భిక్షయాచించునా? ఛీ! ఛీ! కాత్యాయనా! కాత్యాయనా! (అని యేడ్చును.)

కాత్యా—చాణక్యా! ఇదియేమి?

చాణ—అట్లుకాదు. ఇట్లు సంభవించియుండదు. ఇదియొక మిష. ఆఁ తెలిసినది. కాత్యాయనా! చూడగా—ఈ కార్యము—నీ—కాదు. కాదు. (అని బాలికఁజూచి) ఆముఖమే. ఆనేత్రద్వయమే. ఆ తేఁ్రియా! నాతల్లి! ఇంతవఱకు సంతానము మఱచితిని. అమ్మా! (అనిముద్దిడి) ప్రపంచమంతయు నానందమయము—దుఃఖమయము. కాత్యాయనా! కాత్యాయనా! నాశరీరమవశమగుచున్నది. స్వర్గము నరకమేకీభవించినట్లు సంతోషపరితాపమేకీభవించినది. అబ్బ! అబ్బ!

మ. భరియింపందరమౌనె? నామహాహృదయ ప్రద్యోతతాపాగ్ని; నీ
జ్వరమేరీతిగ నంతరించు? నిదిపశ్చాత్తాపమో? పాపమో?
యెఱుఁగన్; బుద్ధిదహించుచున్నదకటా యెక్కాలమిట్లుండునే?
అరిమద్వర్గమహాగ్నికీలలను శాంతాంభోధి జల్లార్చెదన్.

(అని చాణక్యుఁడునిష్క్రమింప నెల్లరు నిష్క్రమించుదురు)

తృతీయదృశ్యము స్థానము:—మలయరాజప్రాసాదము

కాలము:—ప్రభాతము. (మలయరాజకర్మచారియు, మగధరాజదూతయుఁ బ్రవేశించుచున్నారు.)

కర్మచారి—మా మలయరాజ్యము భారతసామ్రాజ్యమునం దంతర్భూతమై స్వాధీనమైయున్నది. సార్వభౌముఁడైనను దీనిని విశేషముగ శాసించి చేజిక్కించుకొనలేదు.

దూత—మీరాజ్యమునకు శాసనకర్త మీ రాజపుత్రుఁడే గదా?

కర్మచా—అవును. రాజకుమారి తనభ్రాతృమరణానంతరము శాసన భారమువహించెను.

దూత—వివాహము కాలేదా?

కర్మచా—లేదు.

దూత—వివాహముఁ జేసికొనునా?

కర్మచా.—నేనెఱుంగను. ఆమె నిర్జనస్థలమున నొకర్తుకయే విహరించుచుండును. రాజకార్యములయందుఁ దక్క తదితరవిషయములయందెవరితో మాటలాడదు.

దూత—సార్వభౌమునకుఁగూడ నిదియే యవస్థ. ఇపుడు వారి వివాహము కానున్నది.

కర్మ—(తెరపైపుజూచి) ఆశ్చర్యము. మహారాజ్ఞ వచ్చుచున్నది. (అంత ఛాయప్రవేశింప నుభయులు భయసంభ్రమములతోఁ దొలగించి నమస్కరించి నిల్చియుందురు.)

దూత—రాజ్ఞికి జయమగుఁగాక.

ఛాయ—విశేషమేమి?

దూత—నేను మగధనుండి శుభపత్రముఁ గైకొని వచ్చిన దూతను. (అని పత్రమునొసంగును.)

ఛాయ—(కంపితహస్తముచేఁ బత్రముఁ గైకొనిచదివి, దూరముగఁ బడవైచి) ఆసామ్రాజ్ఞి యెవరు? ఊ...ఎవరైననేమి? (కొంతదనుకఁ జింతించి) లేదు......నేఁబోయి తిలకించెదంగాక. (కర్మచారిఁ జూచి) భాండారమునఁగల మహార్ఘరత్నముల నెల్లఁ గూర్చి మనోహరకంఠహారమును శీఘ్రముగఁ జేయింపుము.

కర్మచారి—ఆజ్ఞ.

ఛాయ—మఱియు మా మగధయాత్రకు సర్వము సిద్ధము జేయుము.

కర్మచారి—ఆజ్ఞ.

ఛాయ—ఈరాజదూతను విశ్రామగృహంబునకుఁగొంపోయి సత్కరింపుము. నీవికపొమ్ము.

కర్మచారి— మహాప్రసాదము.

(దూతతోఁ గర్మచారి నిష్క్రమించును.)

ఛాయ—(తిరుగ పత్రమునెత్తి విప్పి, మాటిమాటికిఁజదివి) హా! నాజీవనానందమా! నాసర్వస్వమా! నన్నువిడనాడి మఱియొకర్తుకఁ గాంక్షించితివా? లేదు... లేదు.....నిన్ను నేనే స్వహస్తములతో గ్రీకు రాజకన్యకకు సమర్పించితిని......అట్లయినహృదయము సహింపదేల? హృదయము వ్రక్కలగుచున్న దేల? ఆహా! చూడఁజూడఁ బృథివి శూన్యమగుచున్న దే? చంద్రగుప్తా! చంద్రగుప్తా! కాదు. కాదు. ఛాయా! నీవు రాజ్ఞివి. దృఢచిత్తురాలవుగమ్ము. నిర్మమకారముతో నీప్రవృత్తిని నిరోధింపుము. నీధైర్యమునకు, నీహృదయమునకు లోపావరణమగుఁగాక. ఛాయా! ఛాయా! తప్తబాష్పముల రానీయకుము. మనసా! అసూయఁ బొందకుము. దుఃఖమెందుకు? ఓర్వఁజాలవా? ప్రేమనణంచుకొమ్ము. అతఁడు సుఖించుఁగాక. ప్రియతమా! నీవు సుఖించెదవుగాక. అదియే నాజీవనమునకు సార్థకమౌఁగాక.

(అని నిష్క్రమించును.)

చతుర్థదృశ్యము సెల్యూకసుశిబిరము కాలము ప్రభాతము

(సెల్యూకసు ప్రవేశించును.)

సెల్యూ—చంద్రగుప్తుని హెలేన వివాహమాడునా? ఈనగరమున, నీవివాహమహోత్సవ కోలాహలము గ్రీకులకుసిగ్గు లేదనిచాటుచున్నది. హెలేన యింతవఱకు రాకుండుటకు హేతువేమి ? ఇ

హ్మహోత్సవమునకు వైమఱచినది. ఇప్పుడీ ముదుసలితండ్రిం దలం చునా? ఎదురుగనున్నం జూచి ముద్దులంగులుకును. వెనుకకుం దిరిగి న నేనెవండనో? పుత్త్రినకు విద్య చెప్పించినయనంతరము, కుమా ర్తెకు వివాహముయొనర్చిమ్మట, తండ్రి యే సుఖముం గోరి జీవించునో యెఱుంగరాదు. తల్లిదండ్రుల యగాధస్నేహమునకు ప్రతిదానము లేదు. (తెరవైపుజూచి) హెలేన వచ్చుచున్నట్లున్నది.

(హెలేన ప్రవేశించును.)

సెల్యూ—హెలేనా! నీకొఱకే యిచ్చట నిరీక్షించుచున్నాను.

హెలే—నిన్ను స్వయముగ రాజసభకుం గొంపోవుటకు వచ్చితిని. రావలయుందండ్రీ!

సెల్యూ—నేను రాంజాలను. వారు నిన్ను బంపిరా?

హెలే—నిన్ను స్వయముగం గొంపోవుటకు నేనే వచ్చితిని

సెల్యూ—అట్లనా? మంచిది. నేను రాను.

హెలే—హేతువేమియు లేకుండ రానని ధర్మమా? ఇంత కు నీకుమార్తెవివాహమునకు నీవు రాకున్న నెట్లగుచు?

సెల్యూ—లేదు తల్లీ! నేనీస్థలమునుండియే మరలుదును.

హెలే—అట్లనా? ఎఱుంగుదు. మరలుటయు నుంచుటయు మీచిత్తముపై నున్నది. నేను నిన్ను బలాత్కరింపంజాలంగదా?

సెల్యూ—హెలేనా! ఇంక తండ్రిపై నీకనురాగముండరాదు

హెలే—నీపైం గాక మఱియెవనిపైనుంచుదు! పోనిమ్ము: నీ యిష్టము! దయయుంచుము; పోయివచ్చెద.

సెల్యూ—ఇంతశీఘ్రముగా నే! ముహూర్తకాలము పర్యంత ము విళయముసహింపరాదా? ఆహా! తండ్రి యెంతటి మూఢుండు! ఇంతస్నేహముతో, నింతయత్నముతో, నింతయాదరముతోం బెరి గిననీకుమార్తె నిన్ను విడచిపోవుచున్నది. నీకింక గత్యంతరము లేదు.

హా! హెలేనా! నాతల్లీ! నినుఁ గన్నతండ్రిని. మఱియు—మఱియు నీవు పుట్టిన నాఁటి తల్లిలేనిబిడ్డవని ముద్దారఁ బెంచితిని.

(కన్నీరువిడుచును.)

హెలే.—తండ్రీ! క్షమింపుము. పాపాత్మురాలను. నీనేత్రములు బాష్పపూరితములై యుండఁ జూడఁజాలను. ఇది యే, నాతుది చూపని భావించితివా? తండ్రీ!

(అని మోకరించును.)

సెల్యూ—(హెలేనను లేవనెత్తి) తల్లీ! నీయపరాధమేమియు లేదు. అపరాధము నాయందున్నది. నీజనకుని యపారదుఃఖవేదన నీవేమెఱుంగుదువు. కని, పెంచి, పెద్దఁజేసిన, కుమార్తెను దూరదేశమున విడిచిపోవు జనకుని దుఃఖము నీవేమెఱుంగుదువు. తల్లీ! పుత్రికాపుత్త్రులు, తండ్రి నొక్కమారయినఁ జూడ నభిలషింపరు. ఈ యపరాధమెవరిపై నారోపింపఁగలను? స్వభావసిద్ధముగ నన్ను నియమము, ఇట్లెఱింగియు నగాధస్నేహమోహములకు లోనై యధిక దుఃఖమును బొందుచున్నాను.

హెలే—వియోగదుఃఖ మొకతండ్రికే యుండునా? ఇట్టి సమయమునఁ గుమార్తెహృదయమెట్లుండునో యూహింపవలదా? తండ్రి ప్రేమించుటయుఁ గుమారి ప్రేమింపకుండుటయు నుండునా? వియోగదుఃఖభయములకు సమానమేగదా?

సెల్యూ—(దుఃఖించుచు) తల్లీ! నీవు నన్నుఁ బోధింతువా?

హెలే.—తండ్రీ! ప్రేమ స్త్రీరూపమున మూర్తీభవించునని యెఱుంగుము. స్త్రీజీవనము ప్రేమభూయిష్ఠమైనది. స్త్రీకిగల సంపదయెట్టిది? ఆదిఁ దల్లిదండ్రులు. అనంతరము భర్త, ఆపిమ్మట సంతతి. ఇట్లే క్షుద్రసంసారము పూర్ణమైయుండును. ఈసంతతియందే యామె దానికి నవలంబనము, నానందము, నైశ్వర్యముఁగనఁబడుఁగాని మఱి

వేఱొదిక్కు గనంబడదు. పురుషుండు స్వార్థపరుండైనంత స్త్రీ యేకాకినియై గృహమునందు తన బిడ్డలం గాపాడుకొనుచుండును. స్త్రీవలనం గలుగు స్నేహము—ఆలస్యము—అవసరము, పురుషునకుం బ్రమోదము, ప్రహ్లాదము—చిత్తవినోదము గలిగించును. అన్నివేళలందు, నన్నితలంపులందు, నన్నికార్యములందు, వేయేల! జీవితమంతటను, స్త్రీస్నేహమత్యవసరము. జీవులకీ స్నేహముచేతనే, జన్మము, నివాసము, మృత్యువు సంభవించుచున్నది స్వర్గమనునది యీస్నేహమునకుం బరమావధి. ఆహారము, విహారము, శయనము, నిద్ర, స్వప్నము, వేయేల, సర్వము స్నేహమయము.

సెల్యూకా—తల్లీ! నిజము, నిజము.

హెలీనా—తండ్రీ! నీయెడఁగల స్నేహముఁ బట్టియే మహారాజు గోరికను నిరాకరించితిని. నేఁడీ నగరమంతట వినంబడు మహోత్సవ కోలాహలము నా చెవులకు ఆర్తనాదమువలెనున్నదని యెఱుంగుము. ఎల్లరు నవ్వుచున్నారు. సంతోషమున నాడుచున్నారు. మహోత్సవమున మునింగి మైమఱచియున్నారు. నాహృదయము బ్రద్దలైయుండవలెనో యన్నట్లున్నది. ఒకవిధమైన వియోగవిలయాగ్నిహోత్రము ప్రజ్వలించుచున్నది.

సెల్యూకా—హేతువేమి? నీవు చంద్రగుప్తుని ప్రేమింపవా?

హెలీనా—నీ వెఱుంగవా? తండ్రీ! చెప్పవలెనా? ఇది వివాహముగాదు. మృత్యువు. నన్ను నేను బలియిచ్చుకొనుచున్నాను.

సెల్యూకా—బలి యెందుకు?

హెలీనా—మానవుల హితముగోరి స్వయముగ బలియగుచున్నాను. సెల్యూకసు చంద్రగుప్తుల విద్వేషవహ్నిం జల్లార్చుటకు, మఱియు, యుద్ధాభిలాషులగు నీయిరుతెగలవారికి స్నేహముం గూర్చుటకీవివాహము ప్రైపికముగ సంభవించెడు.

సెల్యూ్యా—హే లేనా! నీవీ కార్యమున కేల పూనుకొంటివి? ఈ వివాహము, నాహృదయమర్మస్థానమును శూలముతోఁ గ్రుచ్చినట్లున్నది. కాని యీవివాహము నిసుఖమునకైన సంగీకరింప వలసివచ్చినది. ఈవివాహమువలన నీవు సుఖించుచున్న, నీయానందముఁజూచి, దుఃఖము మఱచి హాయిగ నుండఁగలను.

హే లే—తండ్రీ! లోకహితమభిలషించి యాతని వరించితిఁగాని యాత్మసుఖమునకై వరింపలేదని యెఱుంగుము. ఈవివాహ కారణమున నొక భయంకర ప్రళయమణంగినది. ఈవివాహముచే, నార్యజాతులు రెండుఁ బరస్పరమాలింగనముఁ జేసుకొనుచున్నవి. ఈవివాహము మాయిరువురకుఁ గాదు; కర్మమోక్షములకు, చింతాకల్పనలకు, జరిగినదని యూహింపుము. ఈరెండుసభ్యజాతులకు, విద్వేషవహ్ని, యుదకప్రపాతరూపమునను న్నయీవివాహముచేఁ జల్లారి సంబంధబాంధవ్యముల గలిగి యేకీభవించుచున్నవి. ఇంతగొప్ప వివాహము పూర్వమెప్పుడైన జరిగియుండెనా ?

సెల్యూ్యా—నిజమే. జరగియుండదుగాని—

హే లే—తండ్రీ! బాగుగా పరిశీలింపుము. మన "ప్లేటో" వారి కపిల మహర్షియు నొకరితో నొకరు గాన మొనర్చినట్లు, "సోలాన్" వారిమనువు పరస్పరము కంఠాలింగన మొనర్చుకొనినట్లు హోమరు మృదంగధ్వనులకు, వాల్మీకి మహర్షి వీణ మోగ్రుచున్నట్లు, హెరోడోటసు, వ్యాసుఁడు, సోక్రెటిసు, బుద్ధుఁడు; ఎకిలిసు, భీష్ముఁడు; మిత్రులైనట్లు మావివాహమువలన లోక మెఱుంగదా ? అది యానందదాయకముగాదా? ఈవివాహమునందు, పూర్వపశ్చిమములు, సముద్రగగనంబులు, స్వర్గమర్త్యములు, నిహలోక పరలోకములు, లీనములగుచున్నవి. తండ్రీ! మఱి నేనేమియు వచింపఁజాలను. నీయిష్టము.

సెల్యూ్యా—హే లేనా! అట్లనెద వేమి ?

హెలే—(కొంతదనుక నిశ్చేష్టయై యస్ఫుటస్వరముతో) ఏమియు లేదు. ఆశీర్వదింపుము.

సెల్యూ—అమ్మా! సుఖింపుము. ఏడ్చుచుంటివా ?

హెలే—లేదు. కర్తవ్యము నన్ను బలాత్కరించుచున్నది. నేఁబోయివచ్చెద. (మోకరించి తండ్రి పాదధూళి, శిరమునధరించి) జీవనమున్నంతవఱకు నీయీచరణ స్పర్శస్మృతి నన్నుఁ గాపాడుఁగాక. తండ్రీ! నమస్కారము. ఓజగదీశా! నీకు నేనొసంగుచున్న బలి గ్రహింపుము.

(అని శీఘ్రముగ నిష్క్రమించును.)

సెల్యూ—హెలేనా! హెలేనా! ....(అని తెరవైపుఁ జూచును.) ఇదియొక యపూర్వము. స్వర్గీయము. ఇంతగొప్పబలి పూర్వ మెన్నఁడు జగతిలో సంభవించి యుండదు. .... బాగుగనే యున్నది. పోవుదునా నాదేశమునకు? .... ఎందుకు? ఎవరున్నారచ్చట? .... అంతయు నంధకారమయము. మార్గము గానరాకున్నది. తల్లీ! నన్నంధునిఁ జేసి యెచ్చటికేగితివి? ఇఁక నాకేమిదిక్కు? హా! ఘోరము. మహాఘోరము.(అంత, ఆంటిగోనసు ప్రవేశించి) ఇది యెంత ఘోరము. వెఱుంగని నీఘోరమేమున్నది.నీవు చేయని ఘోరమేమున్నది. రహస్యముగ వివాహమాడి సహధర్మచారిణి యని యంగీకరించి, సంతానము గలిగినతోడనే యామెనుత్యజించి, యాపుట్టినవానిని, జారజుఁడని దూషించుట కంటె నిది యధికఘోరమా? సర్వము నీకెఱింగించి నాహృదయపరితాప మణఁచుకొనుటకై వచ్చితిని.

సెల్యూ—ఎవఁడవు నీవు?

ఆంటిగో—నేనెవఁడనా? ఎఱుంగవా? జారజుఁడను.

సెల్యూ—(ఆశ్చర్యముతో) ఆంటిగోనస్ !

ఆంటి—ఆశ్చర్య మొందుచుంటివా సార్వభౌమా !

సెల్యూ—నాపరాజయమునకుఁ బరిహాసముఁ జేయ వచ్చితివా? బాగుగానున్నది.

ఆంటి—సార్వభౌమా! అట్లు తలంపవలదు.

సెల్యూ—అట్లయిన ?

ఆంటి—నాజనకుని సమాచార మెఱింగివచ్చితిని.

సెల్యూ—ప్రయోజనము లేదు.

ఆంటి—ప్రయోజనము లేకేమి? ప్రయోజనముండుటఁబట్టియే గ్రీకుదేశమునకు స్వతంత్రుఁడవలెఁ బరుగిడి, తల్లివలన సర్వమెఱింగి, హృదయపరితాప మించుక యణచుకొని, తిరుగ భరతఖండమునకు నేతెంచితిని.

సెల్యూ—సరియే. బాగుగనేయున్నదిగాని—వింటివా? నేఁడు హెలేన చంద్రగుప్తుని పట్టమహిషి యైనది.

ఆంటి.—అవును. ఎఱుంగుదును. రాజసభకుఁబోయి రాజదంపతుల నాశీర్వదించెదను.

సెల్యూ—వ్యంగ్యమా.

ఆంటి—కాదు. కాదు. నిశ్చయము. హెలేన నాకు సోదరియగును.

సెల్యూ—నీవాక్యముల యర్థము తెలియకున్నది.

ఆంటి—ఎట్లు తెలియును. (అని సెల్యూకసుఁ దేఱి చూచును.)

సెల్యూ—అట్లు నిదానించి చూచెదేమి? ఎవఁడవు నీవు.

ఆంటి—నేనెవండనా? నీవనినట్లు జారజుఁడఁగాను. నాతండ్రి నాతల్లిని ధర్మశాస్త్ర పద్ధతిని వివాహమాడగా జన్మించిన వాఁడను. పాపము నేనెవండనో యెఱుంగవా?

సెల్యూ—కంపితస్వరమున, నీతండ్రి యెవఁడు?

ఆంటి—ఎవఁడా నాతండ్రి? చెప్పుటకు లజ్జించుచున్నాను—కంపితస్వరమున ఏమని నా తండ్రి యెవఁడు? పత్నీపరిత్యాగియగు సెల్యూకసు. (అని శీఘ్రముగ నిష్క్రమించును.)

సెల్యూ—(ఉస్సురని నిట్టూర్పు విడిచి, కన్నీరు విడుచుచు, మెల్లమెల్లగ నడచుచు) వార్ధక్యమునకు సౌఖ్యముండదు.

(అని నిష్క్రమించును.)

పంచమదృశ్యము (స్థానము:—మగధదేశమున సభాభవనము. కాలము:—రాత్రి. హేలెనయుఁ జంద్రగుప్తుఁడు సింహాసనారూఢులై యుందురు. కాత్యాయనుఁడు, వాత్రియుతోఁ జాణక్యుఁడు ప్రవేశింతురు.)

చాణ—మహారాజా! నీవు స్వకీయ బాహాబలమున; హిందూకూషు పర్వతమునుండి కన్యాకుమారి పర్యంతము విశాల సామ్రాజ్యము స్థాపించితివి. గ్రీకుసార్వభౌముని జయించితివి. ధన్యుఁడవు. ధన్యుఁడవు.

చంద్ర—గురుదేవా! సర్వము మీవలనఁగదా లభించినది.

చాణ—వత్సా! నా కార్యము నెఱవేరినది. శేషోయువచ్చెను.

సీ. శత్రుకాంతాముఖ ~ చంద్రమండలముల
మలినమహాశోకధూ ~ మమునఁగప్పి
మంత్రినృపతులపై ~ మాయానయపవ
న్యాత్మమోహాభస్మమై ~ లైడలజల్లి
దు[illegible]ంభయభ్రాంత ~ పౌరద్విజరహిత
నందవంశము నాశ ~ నంబుఁ జేసి
ఆహవసింహాసస్థ ~ యవనమృగంబుల
వెఱపించివడిపరిధా ~ వింపఁ జేసి

గీ. కోపకీలాకలాపప్ర కై తాపమునను
పుడమితడఁబడ గడగడ కై వడఁకఁ జేసి
శేషమేమియు లేకున్కి కై రోషముడిగి
నాదు క్రోధాగ్ని చల్లారె కై నరవరేణ్యా.

ఇచ్చట నే నుండి చేయవలసిన కార్యమేమియు లేదు. దయయుంచుము

చంద్ర—గురుదేవా! నాయందపరాధమున్నదనియా నన్నెడ బాయుచున్నారు?

చాణ—వత్సా! నీయందెట్టి యపరాధము లేదు. నేఁజేసిన కార్య మత్యద్భుతమైనను బ్రాహ్మణునకుఁ దగినది. దర్పము, క్రోధము, ప్రతిహింస, మొదలగు నివి బ్రాహ్మణుని యుచిత ప్రవృత్తుల లోఁ జేరవు. క్షమ, తితిక్ష, త్యాగము మొదలగునవి బ్రాహ్మణధర్మములు. నాక్రోధోన్మాద మణంగినది. జ్ఞాననేత్రమించుక వికసించుచున్నది నే వెడలెదఁగాక. నిన్నాశ్రయించిన యీసామ్రాజ్యమును, మంత్రికాత్యాయనుని తోడ్పాటునఁ బరిపాలింపుము,

కాత్యా—.మఱినీవు—

చాణ—నాకీరాజకార్యములతోఁ బనిలేదు. నాతల్లి నాకు లభించినది—ఈమోహబలఁబునకు నాహృదయపాషాణము కరఁగి ద్రవించుచున్నది. శుష్క తరువు చిగిర్చినది. మరుభూమిసుధాసముద్రము చేఁ దరంగితమైనది.మీకు శుభమగుఁగాక. దయఁగలిగియుండుఁడు.

హేలే—చంద్ర—(సింహాసనముండి దిగి నమస్కరింతురు)

చాణ—శుభమగుఁగాక ...(ఆ తేరియు ... నిష్క్రమించును.)

చంద్ర—ఆశ్చర్యముగనున్నది. ... నేఁడేమియు నుత్సాహము లేదు. గురుదేవుఁడు వెడలుటఁబట్టియు, బంధూత్తముండగు చంద్రకేతువు మరణించుటఁబట్టియు జయజయధ్వని రోదనధ్వనివలెఁ దోఁచుచున్నది.

హెలే—ఆతనికోపము నావలనఁ బూర్తిగాకుండునా?

చంద్ర—నాకన్నివిధముల నుపకారమొనర్చి, తనసర్వస్వము నాకై వినియోగించి, నిష్కారణకోపము సహించి, తుదకు నాకిష్టము ప్రాణములనర్పించెను. వాని నేనెట్లు మఱువగలను? (అంత ఆంటిగోనసు ప్రవేశించి) హెలేనా!

హెలే—(చకితయై) ఓహో! ఆంటిగోనస్!

ఆంటి—సోదరీ! నేను గ్రీసుదేశమునుండి నీవివాహమునకుఁ గానుకఁ గొనివచ్చితిని. భ్రాతృస్నేహోపాదము పరిగ్రహింపుము. సార్వభౌమా! చంద్రగుప్తమహారాజా! కానుకగ నేనొసంగు ఈ హాదృక్షముష్టిబద్ధమగు ఖడ్గముఁ గొని వినియోగింపుము. (అని చంద్రగుప్తుని పదసమీపమునఁ బడవేయును.)

చంద్ర—సైనికా! నీవెవఁడవు.

ఆంటి—పోల్చుకొనలేదా! ఎవనిఖడ్గఘాతముచే నాఖడ్గము కరచ్యుతమైనదో. యెవనివలన పితృహత్యాపాతకముతప్పినదో, యట్టి వానిని నేనుమాత్రము మఱువను.

చంద్ర—నిన్ను పితృహత్యాపాతకమునుండి రక్షించితినా? నీ తండ్రి యెవఁడు?

ఆంటి—గ్రీకుసార్వభౌముఁడగు సెల్యూకసు.

హెలే—(తృళ్లిపడి) ఆఁ...ఆఁ...ఏమనుచున్నావు?

ఆంటి—అవును హెలేనా! నేను నీసోదరుఁడను నీవు నాస్నేహము నిరాకరించితివి. మంచిపనిచేసితివి.

హెలే—ఆంటిగోనస్! నీవు నాయన్నవా? నిజమా?

ఆంటి—అవును సోదరీ!

హెలే—అన్నా! నాహృదయమునుండి మహాపర్వతభారము తొలఁగించితివి. క్షమింపుము. (అని యాతని పాదములఁబడును.)

ఆంటి—(లేవనెత్తి) సార్వభౌమా! నీహీరత్నము నుద్ధరింపుము. ఇట్టిరత్నము మఱిలభింపనేరదు. అనిర్వర్ణనీయ సౌందర్యముగల యీమె బాహ్యమునకె స్వరసమై, యంతరమున కేకీభావము నొందును— ఉదారమగు నీమె యంతఃకరణమున కీమె సౌందర్యము తుల్యముగానేరదు. నేఁ బోయి వచ్చెద. రాజదంపతులకు శుభమగుఁగాక.

(అని నిష్క్రమించును.)

(అంతఛాయ నవరత్నహారముతో ప్రవేశించి, దూరమునుండి హేలేనను చంద్రగుప్తుని వీక్షించి,) ఓహో! ఏమి సౌభాగ్య ... ప్రాదయమూ! మఃఖంపరుసు. అబ్బ... అబ్బ... అసూయా ప్రభావము శరీర మశక్తమగుచున్నది— (హృదయము నుద్దేశించి)

మ. అనసూయన్వహించి యోర్పుఁగనుమా! యుత్కంపితాంగంబు నన్
వసటన్ జెందఁగ నేల? తాల్మివలదే? పాదాబ్జముల్ తొట్రిలన్
కనుదోయిన్ మితిమీఱి పొంగిపొరలెన్ గన్నీరుమున్నీరుగా
మనమా! యీర్ష్య వహింపఁబోలదుసుమా, మన్నించి శాంతింపుమా

(అని రెండడుగులు వైచి) సహింపఁదరమగునా! అయ్యారే స్వభావసిద్ధముగదా? విరక్తిఁ జెందవలసిన సమయమిది. ఆహా...

మ. వనభూభాగములన్ ధరాధరములన్ వ్యాఘ్రాదిసత్త్వోత్కరం
బనజీవించుచు నుండు భూజనులపై నాధిక్యమున్ గల్గియుం
డిన మాత్రంబున నిన్నుఁ బాసలచునే నీకేలయీభ్రాంతి? యో
మనమా! యీర్ష్య వహింపఁబోలదుసుమా మన్నించి శాంతింపుమా

మ. కనకాంగిన్ కలకంఠకంఠినిఁ గనెన్ గాంక్షించి మోహించె నిన్
గనెనో నీవొక రాచకన్నె వనినిన్ గామించి ప్రేమించెనో
నినుఁ బెండ్లాడునె? యింతవంతదగునే నీకేల యీశోకమో
మనమా యీర్ష్య వహింపఁబోలదుసుమా మన్నించి శాంతింపుమా

(అని మెల్లగ నడచి) ప్రకృతిజన్యమైన అనురాగముఁ బడయ నెంతటియు

దృష్టమై యుండవలెను. హృదయమా ! నిర్వేదించిన పురుషునకు ఖిన్నుఁడగుట యోగ్యమా ? నీకుఁ గావలసినది ! నీకీవిచారమేల ? ఈయుద్వే గమేల?

మ. వనభూభాగములన్ సువర్ణనవలా ! వన్యాంబుజా ! జూడఁజ
క్కనిదై తామ్రలఁ జల్లినాసిక లనా ! కన్నుంబొమన్ గాన్పులు గా
చె నమున్ నమ్మలనైన జూడఁగలవా ! చచ్చుచకోరకంబు; ని
వనఁగా లెక్కయొ చంద్రగుప్తునకు ! మో ! కణభ్రాంతులు వల్గితుకనే!
మనమా యీర్ష్యవహింపఁజోలదు సుమా ! మన్నించి శాంతింపుమా

(సమీపించుచు) హృదయమా ధైర్యము నవలంబింపవా ? ఏమని మాటాడఁ గలను. కన్నీరు గారెడు చిత్రా ! ఎట్లు మాటాడఁగలను ! ...

మ. వినుమీ దేహము శాశ్వతంబె. యెవనిన్ వీక్షించి కాంక్షించి యా
నురక్తిన్ వహియించి యవ్విధి నిరాకారంబు నోర్వక దా
ర్చిని పాపంబుల నెల్లఁ గోల్పడు మహాపాపి చంద్రగుప్తుఁడు ని
తను సౌందర్యముఁ గాంచి పైఁబడియెనే ? తప్పాయిఁకం గానవే !
మనమా యీర్ష్యవహింపఁజోలదు సుమా ! మన్నించి శాంతింపుమా

(సమీపించి) రాజదంపతులకు జయము.

చంద్రి—ఓహో ఛాయా! నీకటాక్షదృష్టిచే ఏమో ... నేత్ర మనోహరమైయున్నది.

ఛాయ—సార్వభౌమా! భరతఖండచక్రవర్తినికోరి కాంక్షితుఁడై ముపూర్వకముగ నొసంగుటకై వచ్చితిని. అనుమతించిన, నిరత్నహారము తో నామెకంఠము నలంకరించి పోయెద.

చంద్రి—ఎప్పటికేగెదవు ఛాయా !

ఛాయ—(నిరీక్షమోహాన మందహాసముఁ జేయుచు) సార్వ భౌమా ! ఈవిప్పుడు బ్రహ్మాండమైన, సన్యాసిని యగు ఛాయకు నివసించ గదా యిప్పుడు ?

చంద్ర—చద్రికేతు ప్రస్వర్గస్థుఁడగుటచాలదా? నీవుసహితము నన్నువిడనాడఁదగునా?

హేలే—(సమీపించి స్నేహభావమున ఛాయచేతులఁబట్టుకొని) ఛాయా! తలవంచుకొని దుఃఖింపనేల? రమ్ము...ఏకసముద్రమున రెండునదులు సంగమింపరాదా? ఒక్కయాకాశమునఁ జంద్రసూర్యులుదయింపకుండిరా? ఏకవృక్షంబున రెండులతలాశ్రయించి పుష్పించకున్నవా? నాసౌభాగ్యములో సగము నీకు పంచియిచ్చెదను. ఇంతవిచారమేల?

ఛాయ—హేలేనా! నేను సహింపఁగలను. సహింపకున్న స్త్రీజన్మమువలన లాభమేమి? రమ్ము.-హేలేనా! నాచేతులతో నవరత్నహారము, నీకంఠమున నలంకరించెదను. (అని హేలేనచేతులఁబట్టుకొని) ఈముఖము—ఈసౌందర్యము—ఈయుదారహృదయము—అనిర్వర్ణనీయములు. నీవు నాచంద్రగుప్తుని సుఖింపఁజేయఁగలవు.

(అని చేనున్నరత్నహారము నలంకరింపఁబోవును)

హేలే—(ఛాయచేతులనుఁబట్టుకొని) అట్లుకాదు. ఈహారము నీవలంకరింపఁదగిన స్థలముఁ జూపెదరమ్ము. (అనిచంద్రగుప్తునికంఠమున నలంకరింపఁజేసి, యామెచేతులఁ దనకంఠమునకు చుట్టబెట్టుకొని) ఆహారమునకు విలువయున్నది గాని యీహారమునకు విలువలేదు. (అని ఛాయఁగౌఁగిలించుకొని) ఛాయా! నీవు నాచెల్లెలవు.

(యవనికజారును.)

పంచమాంకముసంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు

తప్పొప్పుల పట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
4	9	సతిఁ గావింపకుండ	సతిఁ గాకయుండఁ
4	10	గేఁకలననంచి	గేకలనంచి
5	9	జో తాస్సెప్రవాహము	జ్యోత్స్నాప్రవాహము
6	19	మఱగిరించుఁదనము	మఱగించుదనము
7	14	శతు్ౖరినే నాసంఘము	శత్రుసేనాసంఘము
7	17	హాస్యవలెక రాశైౖ	హాస్యవలెకరాశి
9	16	ఖండార్ధభాగము	ఖండార్ధభాగము
12	30	ప్రతిదినము ప్రాతఃకాలము	ప్రతిదినము ప్రాతఃకాలము
23	25	భార్యసహోదరుఁడను	భార్యకుసహోదరుఁడను
26	7	వేయుఁ చేతులవాని	వేయిచేతులవాని
26	9	వేయుఁకన్నులవాని	వేయికన్నులవాని
34	9	మన్నించుచుండును	మన్నించుచుండును
35	15	లభింపవచ్చును। సౌఖ్యమింతికి	లభింపవచ్చును. సౌఖ్యమింతికి
36	25	సముద్రమనథమున	సముద్రమథనమున
37	7	స్థయిర్యముమవహించెను	స్థైర్యమువహించెను
40	21	బహుఖాండములఁయందు	బహుఖాండములయందు
43	10	కేవలము భావ్యము	కేవలముభావ్యము
48	11	మనసారవలసిన	మనసారవలచిన
49	1	మఱియొకవాడిచ్చెద	మఱియొకవాఁడిచ్చెద
49	19	వీనికింతటియోగ్యతయా?	వీనికింతటియోగ్యత...
53	28	సంధిఁగూర్చి ప్రసంగించెదరు	సంధిఁగూర్చి ప్రసంగించెదరు
59	19	జారుఁడనిపలికి	జారజుఁడనిపలికి
61	12	లోఁగిడించినన్	లోఁగిడించినన్
64	15	వధిపఁబడినది	వధింపఁబడినది

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
70	22	ప్రహేళికాప్రశ్నమువలె	ప్రహేళికాప్రశ్నలవలె
71	24	జీవవధాత్రితి	జీవనధాత్రి
72	21	నీరాజనంబుకా	నీరాజనంబులు
83	12	శతేశతాంత్సమాచరేత్	శరేశాత్యంసమాచరేత్
88	23	కందరదనఁగని	కుందరదనుఁగని
93	17	గాంచెనీవిపుడ	గాంచెదీవిపుడ
94	5	కుండగఁగూలిన	కుండగఁగూలిచి
95	25	నిష్పంద, రి	నిష్పంద, నిర్ని
104	22	వీరబ లా	వీరబలా
106	9	జ్యోత్స్నతయగు	జ్యోత్స్నస్నాతయగు
107	10	మాకిల్లులేదు	మాకిల్లులేదు
108	1	ద్వితీయాద్యశ్యము	ద్వితీయాదృశ్యము
114	19	జిగీషవహ్ని	జిగీషావహ్ని
115	12	నీవాఁ మెకుమారితివి	నీవ మెకుమారికవు
115	13	జేరయుదునా ?	జేరుదువాఁ ?
116	22	సహస్రఫణములతో	సహస్రఫణాలతో
122	17	అఁ—అఁ—అమతియును	అఁ—అఁ—మతియును
124	4	నే నీకుసంధి	నేనీకుసంధి
124	6	లజ్జింపఁదగినసమయముమిని	లజ్జింపఁదగినసమయమిది
125	3	(తిల్పించి	(గల్పించి
129	1	నోలలాడి	నోలలాడె
129	7	గనవీధి	గగనవీథి
129	23	లాక్రమించి	లాక్రమించె
133	1	నెఱవేర్చితివి	సర్వము నెఱవేర్చితిని
133	12	లోకభయముతో	లోకము భయముతో
135	8	కర్మమును భరించి కార్యములఁబట్టి కర్మఫలము ననుభవించును	కార్యములఁబట్టి కర్మఫలము ననుభవించును
[illegible]8	22	హృదయొము	హృదయము

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
138	10	సంతోపపరతాపమేకీభవించినది	సంతోషపరితాపములేకీభవించినవి
139	1	తనభర్తృమరణాంతరము	తనభర్తృమరణానంతరము
139	12	భయసంభ్రమములతోఁదొలగించి	భయసంభ్రమములతోఁదొలఁగి
139	22	మహార్ఘ్యరత్నములు	మహానర్ఘ్యరత్నములు
140	20	ప్రభావము	ప్రభాతము
141	23	విళయముసహింపరాదా	విళంబము సహింపరాదా
142	13	స్వభావసిద్ధముగనన్నదియనుము,	ఇది స్వభావసిద్ధముగనున్నదియనుము
142	18	వియోగదుఃఖభయములకు సమానమేగదా ?	వియోగదుఃఖభయము లిరువురకు సమానములేగదా ?
145	17	వెఱుంగని నీఘోరమేమున్నది	నీవెఱుంగని ఘోరమేమున్నది
145	19	యంగీరించి	యంగీకరించి
148	9	బ్రాహ్మణునకదగినది	బ్రాహ్మణునకుఁదగనిది
150	12	తొట్రిలన్	తొట్రిలెన్
151	6	జూడఁగల	జూడదల

ఆంటిగోనస్ — ఆంటియోకస్ — ఈరెండు నామములు నొకపాత్రికుఁ జెందినవని యెఱుంగవలెను —

కవిరాజ శ్రీ మధుసూదన శర్మగారిచే కనిపెట్టబడిన

అద్భుత గుణ సంపన్న మగు

మృత్యుంజయకల్పము.

శుక్లనష్టము, స్వప్న స్ఖలితము, ఇంద్రియ శైథిల్యమునకు అద్వితీయము! అనుభవైక వేద్యము!! అమృత తుల్యము!!!

స్నాయు దౌర్బల్యమునకు, వీర్యవృద్ధికి, వీర్యము చిక్కపరచుటకు, రక్తము శుభ్రపరచుటకు, వాత, పిత్త, కఫ సామ్యముజేసి రోగములను నిర్మూలించుటకు, వాతము పోగొట్టి నరములకు, పేశీఖండములకు నూతన బలమిచ్చుటకు, స్త్రీల కుసుమ రోగముల నడచి గర్భోత్పత్తి కలుగజేయుటకు, సమస్త మేహరోగములు, స్మరణశక్తితగ్గుట, మొదలగువాటిని బాగుచేయుటలో గంటకాలమున గుణము జూపించితీరును. ఎవరయిన కాదనిపించినచో వారికి తగిన బహుమాన మివ్వబడును. 30 మాత్రలుగల డబ్బీ 1 కి రు॥ 3 లు.

సంజీవనీసాలసా.

మాయామందు కాదు!! అనేకయోగ్యతాపత్రిక లందినది!!!

ఫిరంగీ జాడ్యములకు తోడు దుష్టవైద్యుల రస ప్రయోగముల వలన వికృతాకారములుగ మారు శరీరములను వజ్రశరీరములుగా జేయుటలో దీనికి మించిన యౌషధము వేరొకటి లేదని దృఢముగ జెప్పగలము. ఈయౌషధము శరీరమున ప్రవేశించిన వెంటనే చెడురక్తమును శుభ్రపరచి శరీరమునకు కాంతిని, బలమును, ఉత్సాహమును ఇచ్చుటయేకాక; వాతపట్లు, కుష్టు, గజ్జి, తామర మొదలగు చర్మవ్యాధులను మొదలంట నశింపజేయును.

వెల సీసా 1 కి రు 1—8—0 మాత్రమే.

వలయువారు:—అమృతబిందు ఔషధాలయము,

బరంపురం, (గంజాం) అని వ్రాయవలెను.

[illegible]

విచిత్ర [illegible] (శేక) [illegible] —
ప్రసిద్ధికెక్కిన [illegible] నాటకము.

వెల 0—12—0.

విజయవిజయము:— [illegible] ప్రసిద్ధికెక్కిన అయిదంకముల నాటకము. [illegible] వెల 0—10—0.

ఈరెండు నొకసారి కొనువారికి [illegible]

[illegible]

[illegible] (గంజాం).

ఇదివరకు ప్రచురింపబడిన గ్రంథములు.

		చందాదారులకు			ఇతరులకు	
1 ఉషఃకాలము	1	0	0	1	8	0
2 వాండ్రే వీడు	1	0	0	1	4	0
3 ప్రేమము	0	8	0	0	12	0
4 సుహ్మాల్లత	0	12	0	1	0	0
5 పద్మినీపరిణయము	(ప్రతులు లేవు)					
6 విలాసార్జునము	0	8	0	0	12	0
7 సగుణ (మొదటిభాగము)	1	4	0	1	8	0
8 ,, (రెండవభాగము)	0	10	0	0	12	0
9 ,, (మూడవభాగము)	0	10	0	0	12	0
10 క్రౌర్యవాఞ్ఛ	(ప్రతులు లేవు)					
11 వేంకటరావు	1	0	0	1	8	0
12 నేనే. (వాండ్రేవీడునకు 2 వ భా॥)	1	0	0	1	6	0
13 † కోటీనుతనయ (విరూపకనవల)	1	0	0	1	4	0
14 ‡ కాలూరాయి "నేనే" తరువాయి	1	4	0	1	8	0

† 1922 సం॥మున బహుమాన పరీక్షా పఠనీయ గ్రంథముగా నేర్పడి పరీక్ష నొసర్చి, నూటపదార్లు, అర్థనూటపదార్లు, పావు నూటపదార్లు బహుమానము లొసంగిన గ్రంథమిది.

‡ 1923 సం॥రమున బహుమాన పరీక్షా పఠనీయ గ్రంథముగా నేర్పడి నూర్లు, ఏబదులు, పదులు బహుమానము లొసంగుదుమని ప్రకటించినది.

VEGU-JUKKA OFFICE,
BERHAMPORE,
15 th April 1923.

D. V. KRISHNARAO,
Secretary.